
మీ అభిమాన తార కుమారి రాధిక





ేష్ఠమయిన
దమయిన
కట్టడాలకు
ఎ ది
ప్రియా సిమెంట్



సిమెంట్
రంగంలో
రారాజు



ప్రియా సిమెంట్

Priyadarshini Cement Ltd.

Rajbhavan Road, HYDERABAD - 500 482

MAADS/89/TEL

వీక్లీ పోస్ట్

బహుమతి పొందిన లేఖ

ప్రశంసనీయం

'వీక్లీ పోస్ట్ ద్వారా 6 లేక 7 మందిని టిట్ ఫర్ టాట్ ద్వారా సుమారు 15 మందిని యువతా కవితా' ద్వారా దాదాపు 6 మందిని పొటో వ్యాఖ్య ద్వారా 15 మందిని సాహితీ పజిల్' ద్వారా 4 లేక 5 మందిని నలబీమపాకం కార్తి సాహసం ద్వారా 2 కార్టూన్ల ద్వారా 5 లేక 6 మందిని ప్రశ్నావళి ద్వారా 12 మందిని కథలూ సీరియల్స్ ద్వారా 10 మందిని యింకా వ్యాసాల ద్వారా 5 మందిని యిలా రకరకాలుగా వారానికి 80 మందికి పైగా ఆంధ్రసచిత్ర వార పత్రిక ప్రోత్సహిస్తున్న తీరు నిజంగా ప్రశంసనీయం'

– కెయల్వీజి గురుప్రకాష్
నందికొట్కూర్

ద్రౌపది చాలా బాగుంది

5–11 మే'89 ఆంధ్రపత్రిక వీక్లీ ముఖచిత్రం (ద్రౌపది) మమ్మాకట్టుకొంది .కేవలం వ్యాపార దోరణితో కొనసాగుతున్న కొన్ని వార పత్రికలకు వ్యతిరేకంగా పాఠకుల శ్రేయస్సుకు విజ్ఞానానికి ఆంధ్రపత్రిక వీక్లీ పాటుపడుతుందని ఈ వీక్లీని మనసుతో చదివే ప్రతి పాఠకుడికీ తెలుసు విషవాయు ప్రమాదం ఎండలు – జాగ్రత్తలు వంటి వ్యాసాలు వీక్లీకే తలమానికం ద్రౌపది వంటి సీరియల్ నందించడానికి కృషిచేసి పాఠకుల విజ్ఞానానికి తోడ్పడే మీ అభిరుచి ప్రశంసనీయం 'టాపిక్ యిచ్చి మా నుంచి కథలను ఆహ్వానిస్తున్నందుకు థాంక్స్ చాప్లిన్ గురించిన 'అత నొక జీనియస్ తో మహానటుని కలుసుకునే అవకాశం కల్పించారు

– వై మల్లిక్ కావలి

సినిమా

శ్వేత' ముఖ చిత్రారవిందంతో వెలువడి ఈ శతాబ్దపు చిత్ర విచిత్ర పోకడలతో హైలైట్ అన్పించిన మన అభిమాన వార పత్రికలో సినిమా పేజీల్ల దాకా వెళ్ళాక చాలా యిబ్బందిపడాల్సి వచ్చింది దయచేసి వొళ్ళు విరుపులు మోతాదు తక్కువగా వున్న స్టిల్స్ మాత్రమే వేయ ప్రార్ధన ఇక అశోక్‌కుమార్‌కి దాదాసాహెబ్ పాల్కే అవార్డ్ యిప్పుడు రావడం ఆయనకి గౌరవం పెంపొందించ లేదు ఎందుచేతనంటే ఆయనకి ఈ అవార్డు 1980లోనే రావల్సింది దంతవ్యాదులు – చికిత్స చాలాచాలా ఉపయోగకరమైన అంశం డా కృష్ణప్రసాద్‌గారికి ప్రచురించిన మీకు దన్యవాదాలు

– సూర్యతేజ' హైదరాబాద్

సీరియల్

పంచశూలమ్ సీరియల్ ఎంతో బాగుంది గత నాలుగు వారాల నుండి ఒక్కొక్క వారం వేస్తున్న మేటరు చదువుతుంటే ఒక పూర్తి నవల చదివినంత తృప్తిగా వుంటున్నది సుబాష్ కారెక్టర్ సుపర్బ్ మదన్ కారెక్టర్ హైలైట్ ఇలాంటి టిపికల్ కారెక్టర్స్ సృష్టించడం విశ్వప్రసాద్‌గారికే చెల్లు ఇటువంటి వైవిధ్యం గల సీరియల్స్ ఎన్నుకోవడంలో ఆంధ్రపత్రిక వారిదేపైచేయి

–ఎస్ మంగతాయారు (పటమట)

"ఛార్లీ ఛాప్లీన్"

ఈ వారం ఆంధ్రపత్రిక (శ్వేత ముఖచిత్రం)లో 'దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత అశోక్ కుమార్ గురించి వ్యాసం చాలా బాగుంది ముఖ్యముగా చార్లీ చాప్లీన్ గారి వ్యాసం మరి చిన్నదిగా ఉంది శ్రీ విశ్వప్రసాద్ పంచశూలమ్ అందరిని చదివించే సీరియల్ గా ఉంది

– వి ఎం రవిచంద్రారెడ్డి ప్రొద్దుటూరు

యువతా కవితా

శ్వేత ముఖచిత్రంతో విడుదలైన సంచిక నవరసాను భరితంగా ఉంది గోదావరి శర్మగారి ఈ అబ్బాయికి పెళ్ళవుతుందా? సీరియల్ ఉత్కంఠ భరితంగా సాగుతుంది సీరియల్స్‌కు తోడుగా నిలుస్తున్న అనేక శీర్షికలు మా మనసుల్ని స్పందింప జేస్తున్నాయి యువతా కవితా శీర్షికలో ఈ వారం ప్రచురించిన కవితలు సూపర్బ్

– పామర్తి శివరామకృష్ణ కావలి ●

విడి ప్రతి వెలరు 3 50

ఈవారం ప్రత్యేకం:–


కథలు :–

సీరియల్ నవలలు:–

వ్యాసాలు, శీర్షికలు :



ముఖచిత్రం
'పెళ్లిళ్ల సీజన్ వచ్చేసిందండోయ్" అంటున్న
తార రాధ
(ఫొటో జి కె నరసింహం)
పైవారం
స్త్రీల వ్యాధులపై ప్రత్యేక వ్యాసం


ఆంధ్ర సచిత్ర వార పత్రిక
వ్యాఖ్య పోటీ 19
ఈ బొమ్మకి పక్కని వ్యాఖ్య రాసి పంపండి.
బహుమతి పొందండి!
ఎదురైన వారంలో గా కార్డు మీద రాయండి.

ఆంధ్రసచిత్రవారపత్రిక

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములకెల్లన్

సంపుటము 81 స్థాపితం 1908 బొంబాయి 1914 మద్రాసు సంచిక 39

19-5-1989
విజయవాడ

వ్యవస్థాపకులు దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావుపంతులుగారు
(1938-1972 సంపాదకులు) శివలెంక శంభుప్రసాద్

శ్రీ శుక్ల నామ సం
చైత్ర శు చతుర్దశి

పంజాబ్‌లో ఆరని చిచ్చు!

భారత పాకిస్తాన్‌ల మధ్య వాటి పుట్టుకతో నే ఏర్పడిపోయిన వైరం వున్నది ఇది కాశ్మీర్‌లో నిరంతరంగా ఏదో విధంగా తలఎత్తుతూనే వున్నది అటు తరువాత పంజాబ్ రాష్ట్రంలో టెర్రరిస్టు అగడాలకు అసలు ప్రేరణ యిందనం కూడా పాకిస్తాన్ నుంచే లభ్యమవుతున్నాయని కేంద్రప్రభుత్వం గాఢంగా నమ్ముతున్నది కాని ఆ దుశ్చర్యలను తొలగించడంలో మాత్రం పూర్తిగా విఫలమవుతూ వస్తున్నది కాశ్మీర్‌లో పాకిస్తాన్‌లో చేరిపోతాం అనే ఎద్రోహకాండ పెచ్చరిల్లుతూ వుంటే- పంజాబ్‌లో ఖలిస్తాన్ నినాదం నెత్తుటేరులను పారిస్తున్నది పంజాబ్‌లాంటి బంగారు రాష్ట్రం కాశ్మీర్‌లాంటి భూతలస్వర్గం లేవన్న మాటలు - యివాళ ఉత్ప్రేక్ష లుగా ఉత్తుత్తివిగా కనపడుతున్నాయి ఐదు నదుల అన్నపూర్ణ బియ్యం గోధుమలు కుప్పతెప్పలుగా పండించే వ్యవసాయ సుక్షేత్రం అయిన పంజాబ్ నాలుగు సంవత్సరాలుగా రక్తసిక్తమైపోతున్నది రాష్ట్రపతి పాలన కాలంలో కూడా అక్కడ టెర్రరిస్టు అగడాలకు రవంత విరామం కూడా రాలేదు కరుడు కట్టిన టెర్రరిస్టులను ఎదురు దాడి చేసి- చంపివేస్తున్నాం అని కేంద్రం రేడియో టెలివిషన్‌ల ద్వారా ఎన్ని లెక్కలు అందించినా- టెర్రరిస్టుల అగడాలతో బలి అయిపోతున్న అమాయకుల సంఖ్య కూడా యింకా ఎక్కువడానే వుంటున్నది టెర్రరిస్టులు వారికి ఆయుధాలు- వారి దాడులకు వ్యూహ రచనకు ప్రాణాలకు ఎక్కడ నుండి ధనం యిందనం ఆయుధాలు మద్దతు వస్తున్నాయో- అంతుచిక్కటంలేదు గ్రామ కుగ్రామాలలో నూటికి ఎనభైమంది రైతులు చిన్న చిన్న పరిశ్రమల కార్మికులు వుండే యీ రాష్ట్రంలో - ప్రశాంతత లేదు! పంజాబ్‌లో మామూలు పరిస్థితి కొనసాగినట్లయితే దేశంలో యితర రాష్ట్రాలలో తిండిగింజల కొరత తీరిపోయేటంతటి సస్య దినుసుల ఎగుమతులు చేయగల ధాన్యాగారం గా విలసిల్లుతూ వుండేది పంజాబ్ మన సరిహద్దులలో విదేశీ సైన్యాల గాలి కూడా చొరబడకుండా కాపాడగల వీర శౌర్యాదులున్న యీ జాతి యివాళ నిరంతర అస్థిర దుస్థితిలో కొట్టుమిట్టులాడుతున్నది ఈ నేపథ్యంలో లోతుగా ఆలోచిస్తే- కేంద్రం రాష్ట్రపతి పాలన విధించిన దరిమిలా అక్కడ పరిస్థితులను ఏమాత్రం చక్కదిద్దిందో మనం వూహించుకోవచ్చును పంజాబ్‌లో ఇవాళ సిక్కుల రాజకీయ వ్యవస్థ అకాలీల తో చీలికలు గ్రూపులు ఏర్పడిపోయిన కారణంగా గవర్నర్‌లు ఆ మాత్రమైనా పరిపాలించగలుగుతున్నారు కాని- అకాలీలు ఏకమై శిరోమణీ ప్రబంధక్ కమిటీ పలుకుబడి తిరిగి అందుకున్నట్లయితే ముఖాముఖి పోరాటాలు ముమ్మరమైపోతాయి ఈ మాటలకి ఆధారంగా మొన్న అక్కడ రాష్ట్రపతిపాలన ను పొడిగిస్తూ కేంద్ర హోం మంత్రి బూటాసింగ్ చేసిన ప్రకటనే చాలు! పంజాబ్‌లో ఎన్నికలు నిర్వహించటానికి పరిస్థితులు ఏమాత్రం సజావుగా లేవు గనుక మరో ఆరు మాసాలపాటు రాష్ట్రపతి పాలన కొనసాగిస్తున్నామని కేంద్రం ప్రకటించడం పంజాబ్ సమస్యను పరిష్కరించేటందుకు రాజీవ్‌గాంధీ ప్రభుత్వం యిప్పట్లో ఏమీ చేయలేక పోవచ్చునన్న మాటను మరోసారి ఉటంకిస్తున్నది!- అదే విధంగా అకాలీ గ్రూపులు కూడా కేంద్ర మంత్రివర్గ కమిటీ ని బాయ్‌కాట్ చేయడం ద్వారా- తాము కూడా తమ ప్రజల సుస్థిర సుఖమయ జీవనానికి ఆరాటం చెందటం లేదన్న మాట పాటమరిస్తున్నది! జాతీయ భద్రతా చట్టాల ఉక్కు ఎడికిలి బిగింపులో కొంత సడలింపు- జోద్‌పూర్ బందీల విడుదల- లేదా పంచాయితీ ఎన్నికలు జరిపిస్తామన్న హామీ కూడా సిక్కుల మీద సిక్కు నాయకుల మీదా ఏమీ ప్రభావాన్ని చూపిస్తున్నట్లు లేవు ఇవాళ పంజాబ్ సిక్కులకు ఏకోన్ముఖ నాయకత్వం లేదు అయినప్పటికీ కేంద్ర రాజకీయ విజ్ఞత అక్కడ ఎటువంటి వ్యూహ రచన చేయలేకపోతున్నది

సుదీర్ఘ కాలం ఒక వివాదం కార్చిచ్చు కి మల్లే కొనసాగుతున్నదీ అంటే- ఉభయ వర్గాల వాదనలోను లోపమున్నదన్న లోకోక్తిని కేంద్రప్రభుత్వం- అకాలీ గ్రూపులు,టెర్రరిస్టు అగడాలను ప్రేరేపించి నిరంతర మారణ హోమాన్ని కొనసాగింపజేస్తున్న సిక్కు వర్గాలవారూ గ్రహించాలి రాష్ట్ర శాసనసభకి ఎన్నికలు నిర్వహించ వీలులేని చోట గ్రామాలలో ఏ యంత్రాంగం- ఏ ప్రశాంత వాతావరణం వున్నాయనుకొని పంచాయితీ ఎన్నికలు నిర్వహిస్తామని కేంద్రం అంటున్నదో వూహించలేక పోతున్నాము- బహుశా పంచాయితీ రాజ్ నిర్వహణ కేంద్ర ప్రతినిధులయిన గవర్నర్‌ల ద్వారా జరిపించే ప్రయోగం పంజాబ్‌లో నే పైలట్ ప్రాజెక్టుగా అమలు చేద్దామని రాజీవ్‌గాంధీ గవర్నమెంట్ కలలు కంటున్నదేమో? ఏది ఏమైనా పంజాబ్‌లో వున్న టెర్రరిస్టు స్వామ్యం అంతమయ్యే దిశలో కేంద్రం ఒక రాజకీయ వ్యూహ రచన చేయనంత కాలం- పంజాబ్ కార్చిచ్చు ఆగదు! ప్రతిపక్షాలు కూడా పంజాబ్ సమస్య మీద ఉదాసీనంగా వుండటం క్షమార్హం కాదు - సముద్రంలో అలలు తగి నాక స్నానం చేస్తామంటూ కూర్చొనే దోరణికి అందరూ స్వస్తి చెప్పాలి ●

ముఖ్య సంపాదకుడు శివలెంక రాధాకృష్ణ సంపాదకుడు వీరాజీ

ముద్రాపకుడు, ప్రచురణకర్త శివలెంక నాగేశ్వరరావు

ఆంధ్రపత్రిక ప్రెస్, గాంధీనగరం, విజయవాడ 3, ఫోన్‌లు 75667, 61247, 61248, 75569

తెలుగువారి నిరంతర సేవలో మాకిది 81వ సంవత్సరం


మీరు నమ్మే ఫారెక్స్
ఇప్పుడు రుచిలో సర్వోత్తమం!
నాలుగు నెలలు నిండిన తర్వాత, మీ పాపాయికి
క్రొత్త రుచికరమైన ఫారెక్స్‌ను పరిచయం చేయండి.
ఒక చిన్న చెంచాడు ఫారెక్స్‌ను 3-4 చిన్న చెంచాల
వెచ్చటి నీటితో కలిపి ఇవ్వడం ప్రారంభించండి.
ఫారెక్స్ మరింత రుచికరమైనది.
మునుపటికంటే మరింత ఎక్కువ పుష్టికరమైనది.
Delicious
Farex®
CEREAL WITH MILK
9 months
Give Farex Cereal with Milk
with dal, kanji, suji or
puddings.
12 months onwards
● ఎక్కువ
రుచికరం
● ఎక్కువ
పుష్టికరం
ఫారెక్స్® -పెరుగుదల కోసం రుచికరమైన విధానం.



ప్రపంచ టేబుల్ టెన్నిస్ పోటీలు

ఇటీవల పశ్చిమ జర్మనీలోని డార్ట్‌మండ్‌లో ముగిసిన 40వ ప్రపంచ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్పుల్లో చైనా ఆధిక్యత దిగజారడం యూరప్ దేశాల ఆధిక్యత పెరగడం ఒక ముఖ్య విశేషం. గత ముప్పై ఏళ్ల నుండి పురుషుల విభాగంలో మంచి ఆధిక్యతను చూపుచున్న చైనా ఈ సారి ఒక బంగారు పతకం కూడ నెగ్గక పోవడం ప్రపంచాన్నంతటిని ఆశ్చర్యపరచింది.

ముందు దేశాల మధ్య జరిగిన టీము పోటీల్లో గత మూడుసార్లుగా ఫైనల్స్ కొచ్చిన చైనా, స్వీడన్ దేశాలు మళ్లీ నాల్గవసారి ఫైనల్స్‌లో తలబడ్డాయి.

గత మూడుసార్లు స్వీడన్ నోడించి స్వేథ్‌లింగ్ కప్‌ను నెగ్గిన చైనా ఈసారి కూడ నెగ్గొచ్చునని అందరనుకున్నారు.


కాని స్వీడన్ ఆటగాళ్లు యాన్‌ఒవ్ వాల్డ్నర్, మైకేల్ ఆపిల్‌గ్రెన్, యోర్గెన్ ప్రెస్సన్, బ్రహ్మాండంగా ఆడి తొమ్మిది మ్యాచీల ఫైనల్స్‌లో మొదటి అయిదు మ్యాచీలు నెగ్గి స్వేథ్‌లింగ్ కప్పును స్వీడన్‌కు నెగ్గిపెట్టారు. (అంతకు ముందు స్వీడన్ 1973లో ఈ ట్రాఫీని నెగ్గింది) టెన్నిస్ ఆటలో అత్యంత ఆధిక్యత సంపాదించిన స్వీడన్ టేబుల్‌టెన్నిస్‌లో కూడ ప్రపంచంలో మేటి దేశంగా ఘనత సంపాదించింది. ఈసారి స్వేథ్‌లింగ్ కప్ పోటీల్లో మరుపురాని మ్యాచి స్వీడన్, దక్షిణ కొరియాల మధ్య జరిగిన మ్యాచి– ఆరు గంటల సేపు హోరాహోరీగా జరిగిన ఈ పోటీలో స్వీడన్ అతి కష్టం మీద దక్షిణ కొరియాను 5-4 మ్యాచీల తేడాతో ఓడించింది. ఈ సారి టీము పోటీల్లో ఉత్తర కొరియా, రష్యా నుంచి ప్రదర్శనలిచ్చి సెమిఫైనల్స్‌కు రావడం ఒక విశేషం. రష్యన్ ఆటగాడు అంద్రి మజునోవ్, బెల్జియం యువ ఆటగాడు ఫిలిప్‌సేవ్ (ఇతను టీము పోటీల్లో జియాంగ్ జియ జియాంగ్ నోడించి సంచలనం కలిగించాడు) పశ్చిమ జర్మనీ ఆటగాడు పీటర్ ఫ్రాంజ్ మంచి ప్రదర్శనలిచ్చారు. ఇక మహిళలకు జరిగే కార్బిలన్ కప్‌లో గత ఎనిమిదిసార్లుగా నెగ్గుతున్న చైనా మహిళలు ఫైనల్స్‌లో ఉత్తర కొరియాను 3-0 మ్యాచీల తేడాతో ఓడించి తమ ఆధిక్యతను తిరిగి నిలబెట్టుకున్నారు– క్రిందటిసారి ఢిల్లీ పోటీల్లో చైనాకు విజయం సాధించి పెట్టిన ఛామ్‌లిలి, హెజిలి, హెజిలింగ్ ఈ సారి డార్ట్‌మండ్ పోటీల్లో ఆడలేదు. అయినా చైనా మళ్లీ కార్బిలన్ సునాయాసంగా నెగ్గిందంటే చైనా మహిళల ఆటస్థాయి ఎంత హెచ్చుగావుందో తెలుస్తుంది. ఈ సారి చెంగ్‌జి (ఒలింపిక్ విజేత) ఖియావో హంగ్, లీఫుంగ్ చాలా బాగా ఆడి చైనాకు విజయాన్ని సాధించిపెట్టారు.

టీము పోటీల్లో విఫలమయిన చైనా పురుషులు వ్యక్తిగత పోటీల్లో బాగా ఆడొచ్చునని అందరి అంచనా. 1985- 1987లో ప్రపంచ సింగిల్స్ పదవిని నెగ్గిన జియాన్ జియజియాంగ్ (మొదటి సీడ్) క్వార్టర్స్‌లో తోటి ఆటగాడు యుషెంగ్‌లింగ్ మీద నాలుగు గేముల్లో ఓడాడు. (ఈ అపజయంతో జియాంగ్ జియజియాంగ్ టేబుల్‌టెన్నిస్ ఆటనుండి నిష్క్రమిస్తున్నట్లు ప్రకటించాడు)

ఇతర ప్రముఖ చైనా ఆటగాళ్లు టెంగ్‌యి (మూడవ సీడ్) మరియు చెన్‌లాంగ్‌కన్ ముందు రౌండ్లలోనే ఓడారు. ఈ సారి సెమి ఫైనల్స్ కొచ్చిన నలుగురిలో ఒకే చైనీయుడున్నాడు. క్రిందటిసారి ఫైనల్స్ కొచ్చిన స్వీడిష్ ఆటగాడు యాన్ ఒవ్ వాల్డ్నర్ (రెండవసీడ్) మొదట నుండి బ్రహ్మాండంగా ఆడి క్వార్టర్ ఫైనల్స్‌లో టిబొర్ క్లంపార్ (హంగెరి)ను సెమి ఫైనల్స్‌లో అంద్రస్ గ్రబ్బ (పోలెండ్) నోడించి ఫైనల్స్‌కొచ్చాడు. అటువైపు మరొక స్వీడిష్ ఆటగాడు యొర్గెన్ పెర్సన్ క్రిందటి రెండుసార్లు ఛాంపియన్‌గా వున్న మొదటిసీడ్ జియాన్ జియాజియంగ్ నోడించిన యుఫెన్‌టాంగ్ నోడించి ఫైనల్స్‌కొచ్చాడు. ప్రపంచ టేబుల్‌టెన్నిస్ పోటీల చరిత్రలో ఇద్దరు స్వీడిష్ ఆటగాళ్లు ఫైనల్స్‌కు రావడం ఇదే మొదటిసారి. ఒక రసవత్తరమైన ఫైనల్స్‌లో వాల్డ్నర్ అయిదు గేముల్లో పెర్సనోడించి మొదటిసారి ప్రపంచ టి. టి. సింగిల్స్ పదవిని నెగ్గాడు. ఈ ప్రపంచ పదవిని నెగ్గిన రెండవ స్వీడిష్ ఆటగాడయ్యాడు వాల్డ్నర్. అంతకు ముందు 1971లో యస్. బెంగ్‌స్టన్ నెగ్గాడు.

మహిళల వ్యక్తిగత పోటీల్లో కూడ కొన్ని ఆశ్చర్యకరమైన ఫలితాలొచ్చాయి. సావ్ ఒలింపిక్స్ విజేత చైనా కార్బిలన్ కప్ నెగ్గడానికి తోడ్పడిన చెంగ్‌జి (మొదటిసీడ్) మహిళల సింగిల్స్ పదవిని నెగ్గదని అందరి అంచనా. కాని ఫైనల్స్‌లో ఉత్తర కొరియా క్రీడామణి లిబుంగ్ హయి వరుసగేముల్లో చెంగ్‌జినోడించి ఒక సంచలనం సృష్టించింది. అటువైపు ఇరవై ఏళ్ల చైనా వనిత ఖియావోహంగ్ దక్షిణ కొరియా క్రీడాకారిణి హ్యన్ జంగ్ హ్వను

యాన్ ఒవ్ వాల్డ్నర్
(పురుషుల ఛాంపియన్)



ఖియావో హంగ్
(స్త్రీల ఛాంపియన్)



సమీక్ష!

ఃడించి ఫైనల్స్ కొచ్చింది ఫైనల్స్‌లో ఖియావోహంగ్ మంచి సర్వీస్‌లతో జోరైన ఫోర్‌హాండ్‌లతో బాగా దాటిగా ఆడి లిబున్ హుయిని నాలుగు గేముల్లో సునాయాసంగా ఓడించి మహిళల సింగిల్స్ పదవిని నెగ్గింది ఆ తర్వాత ఖియావ్‌హంగ్ తోటి క్రీడాకారిణి డెంగ్ యాపింగ్‌తో కలిసి మహిళల డబుల్స్ పదవిని కూడా నెగ్గింది

40వ ప్రపంచ టి టి పోటీల్లో రెండు పదవులను నెగ్గిన ఏకైక ప్లేయర్ ఖియావోహంగ్ ఒక్కతే సొవ్ అసియాడ్‌లో ఆ తర్వాత సొవ్ ఒలింపిక్స్‌లో బంగారు పతకాన్ని నెగ్గిన దక్షిణ కొరియా ఆటగాడు యునాంక్యూ టీమ్ పోటీల్లో ఆ తర్వాత వ్యక్తిగత పోటీల్లో విఫలమయ్యాడు– కాని తోటి దేశస్థురాలు హ్యునిజున్‌హ్యాతో కలిసి మిక్స్‌డ్ డబుల్స్ పదవిని నెగ్గి దక్షిణ కొరియాకు ఒక బంగారు పతకాన్ని నెగ్గి పెట్టాడు పురుషుల డబుల్స్‌లో పశ్చిమ జర్మని ఆటగాళ్ళు జొర్గ్ రొసకాప్ఫ్ మరియు స్టెఫెన్ పెట్జనర్‌లునెగారు పద్దెనిమిదేళ్ళ తర్వాత ప్రపంచ టి టి పోటీల్లో ఒక పతకం అందులో బంగారు పతకం నెగ్గడం అతిథేయ దేశమైన పశ్చిమ జర్మనీకు ఎంతో తృప్తి అనందాన్నిచ్చింది– మొత్తం టోర్నమెంటులో క్రీడాకారుల ప్రతిభను గుర్తించి ఇచ్చె జాలాకప్‌ను పురుషుల్లో మోర్గెన్ పెర్సన్‌కు మహిళలలో ఎస్జియ బటోర్ఫి (హంగెరి) లకు లభించాయి ఇదేడార్ట్‌మండ్‌లో ముప్పై ఏళ్ళ క్రింద చైనా ఆటగాడు జాంగ్ కువో బువాన్ సింగిల్స్ పదవిన్ని నెగ్గి చైనా ఆదిక్యతకు నాంది పలికాడు కాని ఈ సారి డార్ట్‌మండ్‌లో చైనా పురుషులు ఒక పదవిని కూడ నెగ్గలేకపోయారు చైనా ఆటగాళ్ళు పెన్ హోల్డర్ గ్రిప్‌తో ఆడే ఆట తికమక పెట్టి స్పిన్ సర్వీస్‌లు స్పిన్ డ్రైవ్‌లను ఐరోపా ఆటగాళ్ళు మంచి సమర్థతతో ఎదుర్కొని వారి ఆటలను సాగనీయలేదు

ఈసారి భారతీయ టి టి ఆటగాళ్ళు ప్రదర్శన ఏమి బాగా లేదు మహిళల జట్టుకు 31వ స్థానం రాగా పురుషుల జట్టు అట్టడుగున పడింది పైగా పురుషుల జట్టు ఇజ్రాయెల్‌తో ఆడటానికి నిరాకరించినందుకు అంతర్జాతీయ టి టి సంఘం ఆగ్రహానికి గురి అయింది కమలేష్ మెహతా టీము పోటీల్లో బాగా ఆడాడు కాని మన్మత్‌సింగ్ (జాతీయ ఛాంపియన్) శ్రీరాం సుజయ్ ఘోర్పడేలు పూర్తిగా విఫలమయ్యారు ఏదైన ప్రభుత్వము భారతీయ టి టి సంఘం గట్టి చర్యలు తీసుకోకపోతే మన టేబుల్‌టెన్నిస్ స్థాయి, ప్రతిష్ఠ ఇంకా దిగజారిపోయే అవకాశాలున్నాయి

అలి అక్బర్

21 పాఠకులకో సవాల్! టిట్ ఫర్ టాట్

బ్లాక్‌మార్కెట్ ఉంటేనే కదా ఎలక్షన్‌లకి మద్దతు!

ఇది ఓ వాగ్బాణం అనుకోండి దీన్ని మరో వాగ్బాణంతో మీరు ఉపసంహరించాలి– ఆ రిపార్టీ గుచ్చుకోవాలేగాని బాధించకూడదు రసభరితంగా వుండాలేగాని అశ్లీలం కొట్టవచ్చినట్లుండరాదు కార్డు మీద మాత్రం రాయాలి ఈ వాక్యం పైన రాసి మీ ప్రతి వాక్యం దాని క్రింద రాయండి మీ పూర్తి చిరునామా ముఖ్యం ప్రచురించిన రెంటికి రు 25 రు 15 చొప్పున బహుమతి వుంటుంది!– ఈ విషయంలో సంపాదకునిదే తుది నిర్ణయం

29–5–89 లోగా అందేలాగా రిపార్టీలు పంపించాలి!

–సం

చాలా మంది వెంటనే రిపార్టీల వర్షం కురిపించారు కొన్ని మాత్రం ఎంపిక చేసి వేస్తున్నాం బహుమతులు పొందిన రెండూకాక– మరికొన్ని యిక్కడ వేశాము తతిమ్మా వారి వాగ్బాణాలు స్థలాభావం చేత వేయలేకపోయాం లాటరీ తీసి కొందరి పేర్లు మాత్రం వేస్తున్నాం! ఒకసారి బహుమతి రాలేదని నిరుత్సాహ పడక మళ్ళీ ప్రయత్నించండి!

సం

అయిదేళ్ళకోసారి యిస్తావు ఒక్క 'వోటు'
సతాయిస్తావ్ ఎందుకు ప్రతిరోజూ!

★ రు 25 బహుమతి పొందిన రిపార్టీ

"నేనెక్కడ వేశాను? నీకు నా వోటు? నేనొచ్చేసరికే మీవాడెవడో వేసేశాడు!"

– టి రాంప్రసాద్ (ప్రొద్దుటూరు)

★ రు 15 బహుమతి పొందిన రిపార్టీ

"ఏకై" వచ్చి "మేకై" బిగిసి కూర్చున్నందుకు!"

– కె వి లక్ష్మణరావు (మానేపల్లి)

మరికొన్ని వాగ్బాణాలు

నోటు యిచ్చి కొన్నావు వోటు
సీటు కెక్కి చూపావు బూటు


– వి రాధ (దోమకొండ)

నేను అలా చేయకపోతే నీకు నీ కిలో
రెండ్రూపాయల పథకానికి పేరు వచ్చేదా బ్రదర్!

– మాదురి కె (హైదరాబాద్)

లక్కీ పేర్లు

వై ప్రసాద్ (నెల్లూరు) కుమార్ (విజయనగరం) వి. రాజలింగశర్మ (నిజామాబాద్) ఎ రాంబాబు (మారుటేరు) ఎ రేణుక (అంబాజీపేట), బి రాజేష్ (వెల్లుల్ల) ఎం ఎస్ ఆర్ కృష్ణ (అనకాపల్లి) శ్రీకాంత్ (హైదరాబాద్) పి శ్రీనివాసులు (అనంతపురం) వి జి ఆర్ రెడ్డి (కర్నూలు) జి లక్ష్మిరాజ్యం (భట్టిప్రోలు) వి. కె. విశ్వనాథ్ (వరంగల్), యు. ప్రసాద్ (రామవరం), వై. ఎస్. ఆర్. శర్మ (శ్రీకాకుళం), గురుప్రకాష్ (నందికొట్కూర్) వి. ఎం ఆర్. రెడ్డి (ప్రొద్దుటూరు)



ద్రుపదుడి పట్టాభిషేకం

(గత సంచిక తరువాయి)

జరిగినకథ- 2 : పాంచాలరాజు పుత్రిక కృష్ణ స్వయంవరానికి వచ్చిన ఒక విప్ర కుమారుడు మత్స్యయంత్రాన్ని ఛేదించి ఆమె చెయ్యందుకోగలిగాడు. ద్రుపదునికి తను ద్రోణుడితో కలిసి బాల్యంలో భరద్వాజుని వద్ద విద్య నభ్యసించిన రోజులు స్మృతిపథంలో మెదిలాయి.

ఒకసారి పృషత మహారాజు గంగాతీరాన తపస్సు చేసుకుంటూండగా దగ్గర్లో పువ్వు లేరుకుంటూ అప్సర స్త్రీ మేనక కనిపించింది ఆమెను చూడగానే మదన రాగంతో రాజుకు శరీరం వశం తప్పింది రేతః స్కలన మైంది అట్లా నేలమీద పడిన శుక్రాన్ని ఆయన తన పాదంతో కప్పి పెట్టి వుంచాడు కాని అతి శక్తిమంతమైన ఆ వీర్యం నుంచి ఓ పసివాడు ప్రాణం పోసుకున్నాడు పుట్టటమే ఆ బిడ్డడు నల్లటి జుట్టుతో తెల్లటి మేని ఛాయతో పుట్టాడు ఆ పసివాణ్ని పృషతుడు తన మిత్రుడైన భరద్వాజుడి దగ్గర బుష్యాశ్రమంలో వదిలేసి తను పాంచాల రాజ్యానికి తిరిగి వెళ్ళాడు భరద్వాజుడే ఆ ఎల్లవాడికి ద్రుపదుడని పేరు పెట్టాడు అమిత గారంగా కన్న తండ్రి కంటే ఎక్కువగా పెంచాడు విద్యాబుద్ధులు కఠోర నియమాలు నేర్పాడు అందుకే తన పుత్రుడికి మునికుమారులకు వుండవల్సిన నిగ్రహంతో పాటు క్షత్రియులకు వుండవల్సిన ధీరత్వం కూడా వుంది! అనుకున్నాడు పృషతుడు ఆలోచిస్తూ కళ్ళు మూసుకున్నాడు వెంటనే నిద్ర పట్టింది

ద్రుపదుడికి మాత్రం ఎంత సేపటికీ కంటి మీదకు కునుకు రాలేదు పాడి నర్తించే పక్షులను చూస్తూ కుటీరం బయట రావి చెట్టు కింద తుంగ చాప పరుచుకుని పడుకునే అలవాటు

దానికి తోడు పక్కన ద్రోణుడు లేడు

ఆశ్రమంలో రాత్రిళ్ళు పడుకునే ముందు సామ అధర్వణ బుగ్ యజుర్వేదాల పదక్రమ యుక్త సంహితను తనూ ద్రోణుడూ పారాయణం చేసేవారు

అదేదీ లేదిక్కడ!

తను ఇన్నాళ్ళూ పెరిగిన దానికి భిన్నమైన వాతావరణం

హంసతూలికా తల్పాలు చామరాలు అతి వినయంగా వంగి వంగి నమస్కారాలు చేసే దాస దాసీ జనం వంది మాగధుల స్తోత్ర పాఠాలు ద్రుపదుడికి పారిపోవాలని పించింది

లేచి కటిక నేలమీద పడుకున్నాడు

బ్రాహ్మ ముహూర్తంలో నే మెలుకువ వచ్చింది

తలుపు తీసి బయటకు చూశాడు

ఇంకా కొద్దిగా మసక చీకటి వుంది

గబగబ కాలకృత్యాలు తీర్చుకుని స్నానం చేశాడు

ఆ తరువాత ఉద్యానవనంలోకి వెళ్ళి కృష్ణాజినం పరుచుకుని కూర్చున్నాడు

చీకటి పోయి మెల్లగా వెలుతురు వస్తోంది

ఆదిత్య సూక్తం ప్రారంభించాడు

శృతి చేసినట్టున్న అతని కంఠంలో సూర్యస్తుతి గంగ పొంగులా సాగింది క్షణంలో అక్కడి వాతావరణ మంతా అద్భుతంగా మారిపోయింది మహారాజుకు మెలుకువ వచ్చింది

కిటికీకున్న తెర తొలగించి బయటకు చూశాడు దూరంగా ఉద్యానవనంలో ద్రుపదుడు సూర్య నమస్కారాలు చేస్తున్నాడు పైకి ఎత్తికట్టిన శిఖ మెడలోని రుద్రాక్షలు తొలి వెలుగులో స్పష్టంగా కనిపిస్తున్నాయి

పృషతుడికి నవ్వొచ్చింది వాక్ శుద్ధి బుద్ధిబలం సాధన శక్తితో పాటు ద్రుపదుడు భుజ బలం కూడా చూప గలిగితే మహారాజుగా అతనికి తిరుగుండ దనుకున్నాడు పృషతుడు

అనుకున్నదే తడవు రాజపురోహితుడికి కబురంపాడు భటులు వెళ్ళి ఆయనను వెంట పెట్టుకు వచ్చారు పురోహితుల వారు యువరాజ పట్టాభిషేకానికి ముహూర్తం నిర్ణయించారు

ఊరంతా సందడి యినుమడించింది

కాంపిల్య నగరంలో పట్టాభిషేక మహోత్సవానికి ఏర్పాట్లు మొదలయ్యాయి ఇరుగు పొరుగు రాజ్యాధినేతలకు సామంతులకు శ్రీమంతులకు ఆహ్వానాలు వెళ్ళాయి

యువరాజ పట్టాభిషేకం రోజున ఉదయమే సభా భవనం జనంతో క్రిక్కిరిసి పోయింది వేదికను తూర్పు ముఖంగా అమర్చారు వేదికకు కుడివైపు ఎడమవైపు రాజులూ చక్రవర్తులూ కూర్చునేందుకు ఏర్పాట్లు చేశారు ముందుభాగం పండితులు గాయకులు నటులు విప్రులు ఇతర ప్రముఖులు కూర్చునేందుకు ప్రత్యేకించారు వెనక భాగం ప్రజల కోసం ఏర్పాటు చేశారు

మణిమయ కిరీటాన్ని బాహువులకు బంగారు కేయూరాల్ని ధరించి సర్వాలంకృతుడై పృషత మహారాజు రాకుమారుణ్ని వెంట పెట్టుకుని సభా భవనంలోకి ప్రవేశించాడు రాకుమారుడు పట్టు పీతాంబరాలలో మెరిసి పోతున్నాడు వంకీలు తిరిగిన జుత్తు భుజాల మీద పడుతోంది అతని నుదుట కస్తూరీ తిలకం దిద్దారు జపతపాలకు ప్రతీకలుగా నిన్నటి వరకు మెడలో ధరించిన రుద్రాక్షల స్థానే తళతళ మెరిసిపోయే వజ్ర వైఢూర్యాల ఆభరణాలు వచ్చి చేరాయి పాదాలకు బంగారు పాదుకలు ఒంటికంతా జవాది లేపనం

సుగంధాలు గాలిలో తేలివచ్చినట్టు ద్రుపదుడు వచ్చాడు

అతని వెనక రాజపురోహితుడు రాజ బంధువులు మంత్రి సేనాపతి సేవకులు వున్నారు మహారాజునీ రాకుమారుణ్నీ చూడగానే సభలోని వారు జయజయ నినాదాలు చేశారు పృషతుడు సభకు నమస్కరించి ద్రుపదుణ్ని పాంచాల రాజ్యానికి యువరాజుగా పట్టం కడుతున్నాను అని ప్రకటించాడు

మరుక్షణమే రాజపురోహితుడు పట్టాభిషేకానికి కావల్సిన సామాగ్రులన్నీ వేదిక మీదకు తెప్పించాడు రత్న ఖచిత కిరీటం ఆభరణాలు మంగళద్రవ్యాలు ముత్యాల హారాలు బంగారు అక్షతలు, పాదుకలు పట్టు వస్త్రాలు వెండి పళ్ళెలు అభిషేక జలం మొదలైన వన్నీ వచ్చాయి

భేరీనాదాలు తూర్యరవాలు! ఆ వెనక సన్నాయి డోలు వంటి మంగళ వాయిద్యాలు మ్రోగుతున్నప్పుడు పురోహితులు వేద మంత్రోచ్ఛటన చేస్తుండగా పాంచాల రాజ్యానికి యువరాజుగా ద్రుపదుణ్ని అభిషిక్తుణ్ని చేశారు

పృషతుడు సింహాసనం మీద కుమారుణ్ని కూర్చో బెట్టాడు

ద్రుపదుడు పితృ భక్తితో ఆయనకు నమస్క

పెం చాడు.

పట్టాభిషేక మహోత్సవానికి విచ్చేసిన ప్రముఖు



లందరూ యువరాజుకు శుభాకాంక్షలు తెలియ చేశారు.

ఆ తరువాత పృషత మహారాజు ఆహూతులకు విందు భోజనాలు, భృత్యులకు బహుమానాలు అంద చేశారు.

రాజుల్నీ, శ్రీమంతుల్నీ విశేషంగా గౌరవించాడు.

"యువరాజు ద్రుపదుడికి జయం కలగాలి" అన్న జన నినాదం జగమంతా వ్యాపించింది.

ద్రోణుడి అస్త్ర విద్యాభ్యాసం

ద్రుపదుడు వెళ్ళి పోయాక ద్రోణుడు ఒంటరి వాడయ్యాడు.

ఏ పనీ చేయాలని పించేది కాదు.

దేనిమీదా ఏకాగ్రత కుదిరేది కాదు.

నదీ తీరంలో బండరాయి మీద కూర్చుని నింగినీ,

నీళ్ళనూ చూస్తూ పొద్దు గడిపేవాడు అన్య మనస్కంగా కూర్చున్న ద్రోణుణ్ణి చూస్తూ ఒక రోజు భరద్వాజుడు ఏమిటి ద్రోణా ఆలోచన? హోమానికి కావల్సిన సమిధలు తెస్తానని ఇక్కడ కూర్చున్నావు అని అడిగాడు

ద్రోణుడు ఉలిక్కిపడి లేచాడు

ఏమీలేదు ఇన్నేళ్ళుగా ఈ ఆశ్రమంలో నేనూ ద్రుపదుడూ కలిసి వున్నాం ఇప్పుడు అతనిని వదిలి ఒక్కడినే వుండటం దుర్భరంగా వుంది అన్నాడు

నా కర్థమైంది నీ బాధ కొంత కాలం నువ్వీ వాతావరణానికి దూరంగా వుండాలి నిన్ను అగ్నివేశ మహర్షి దగ్గరకు అస్త్ర విద్యాభ్యాసం కోసం పంపాలని నిర్ణయించాను ఈ సాయంత్రమే నీ ప్రయాణం అన్నాడు భరద్వాజుడు

ద్రోణుడు మాట్లాడ లేదు

ఇద్దరూ గంగానదిలో స్నానం చేసి ఆశ్రమం వైపు సాగారు

మహర్షి నేరుగా అగ్నిశాలలోకి వెళ్ళి అగ్నిహోత్రం ప్రారంభించాడు

ద్రోణుడు కూడా వెళ్ళి తండ్రికి దగ్గరగా నిలబడ్డాడు

తండ్రి మంత్ర గానం చేస్తుంటే తనూ గొంతు కలిపాడు

మధ్యాహ్నం భోజనాలు చేశాక తండ్రీ కొడుకు లిద్దరూ అగ్నివేశ మహర్షి ఆశ్రమానికి ప్రయాణ మయ్యారు

భరద్వాజుడుముందు ద్రోణుడు వెనుక ఆ రోజు బాగా చీకటి పడేవరకూ నడిచారు రాత్రికి ఓ చెట్టు కింద విశ్రమించారు ద్రోణుడికి ఆకలయింది

పక్కనే పారుతున్న వాగు దగ్గరికి వెళ్ళి దోసిలి నిండా నీరు తాగాడు

ఆ తరువాత తండ్రి ఇచ్చిన పళ్ళు తిని అలసట తీర్చుకున్నాడు

మరునాడు ఇంకా కనుచీకటి వుండగానే మళ్ళీ నడక ప్రారంభించారు

రెండు మూడు గంటలు నడిచేసరికి ఒక ఋష్యాశ్రమం కనిపించింది విల్లూ బాణాలూ చేతబూని పిల్లలు కొందరు ఆ ఆశ్రమం ఆవరణలో ధనుర్విద్య అభ్యసిస్తున్నారు

వాళ్ళని చూశాక అది తప్పకుండా అగ్నివేశుడి ఆశ్రమం అయి వుండాలని భరద్వాజుడు నిర్ణయాని కొచ్చాడు

చక చక ఆశ్రమం వైపు నడిచాడు

ఎత్తయిన ఆసనం మీద అగ్నివేశుడు కూర్చుని వున్నాడు

లక్ష్యాన్ని సాధించాలనే పట్టుదల ధ్యేయం మీదనే దృష్టి- అస్త్రాభ్యాసానికి ముఖ్యం అన్నిటికీ మించి ఏకాగ్రత ప్రధానం మనస్సునీ ఆలోచననీ అదుపు చెయ్యగల ధీరుడు మాత్రమే అస్త్ర విద్యకు అర్హుడు అని తాపస బోధిస్తున్నాడు శిష్యులకు

విన్నావా? అన్నాడు భరద్వాజుడు, కుమారుడి వైపు చుస్తూ

భరద్వాజ మహర్షినీ ముని కుమారుణ్ణీ చూడగానే అగ్నివేశ మహర్షి ఆయన శిష్యులు ఎదురు వెళ్ళారు అగ్నివేశుడు భరద్వాజుణ్ణి కౌగలించు కున్నాడు

ద్రోణుడు గురువుగారి పాదాలకు నమస్కరించాడు

దీర్ఘాయుష్మాన్ భవ అని అగ్నివేశుడు దీవించాడు

మహర్షు లిద్దరూ కాసేపు ఇష్టాగోష్ఠిగా ముచ్చట్లు చెప్పుకున్నాక భరద్వాజుడు తను వచ్చిన పని చెప్పాడు

ఇందాక శిష్యులతో మీరన్నట్లు నిశ్చలమైన మనస్సు కుశాగ్రమైన బుద్ధి ఏకాగ్రత మా వాడికి కూడా అలవడాలని మీ దగ్గరకు తీసుకు వచ్చాను ద్రోణుడ్ని అనుగ్రహించండి అస్త్ర విద్యా విశారదుణ్ణి చెయ్యండి అని అర్థించాడు

అగ్నివేశుడు సంతోషంగా అంగీకరించాడు

ఫోటో వ్యాఖ్య – 17 పోటీ ఫలితాలు

బహుమతి పొందిన వ్యాఖ్య

**"తెల్లవారిని పారద్రోలాను!
దేశానికి స్వాతంత్ర్యం తెచ్చాను!
ఔరా ఎంత తప్పు చేశాను?"**

– జి వి రాఘవేంద్రరావు మచిలీపట్నం



చూడలేను ఈ దారుణ మారణహేల!
మళ్ళీ జన్మిస్తే ఔతా త్రేతాగ్ని జ్వాల!!

– ఆర్ పరమేశ్వరరావు (కొత్తరెడ్డిపాలెం)

ఇదా నేను కలలు గన్న బారతం!
సదా మానబంగ మారణాల దుర్చరితం!!

– పి వెంకటేశ్వరరావు (గుంటూరు)

జాతి వివక్షత తప్పు
అది దేశ ప్రగతికి ముప్పు!

– అవినాష్ (ద్రాక్షారామం)

లక్కీ పేర్లు

బిహెచ్ నాగరాజు– హైదరాబాద్ కె అన్నపూర్ణ– మానేపల్లి ఎం రవికృష్ణ– రాజంపేట ఎన్ మనోహర్‌రెడ్డి– చిల్లకూరు ఎ వి ఆర్ జగన్నాధరావు– ద్రోణాచలం కె శృతి– కంబంపాడు ఎల్మెల్సిన్– సంహాచలం ఎన్ లక్ష్మీప్రసాద్– మద్రాసు బి కృష్ణప్రసాద్– నర్సరావుపేట ప్రసాద్– అనంతపల్లి

ద్రోణుడు అగ్నివేశుడి పాదాలకు ప్రణమిల్లాడు

అప్పటి నుంచి అకుంఠిత దీక్షతో అబ్యాస బలంతో ద్రోణుడు దనుర్విద్యలో ఆరితేరాడు అగ్నివేశుడు శిష్యుడితెలివి తేటలకు మెచ్చి ఆగ్నేయాస్త్రాన్ని ఇంకా అనేక దివ్య బాణాలను ఎలా ప్రయోగించాల్సిందీ వివరంగా బోధించాడు ద్రోణుడు ఆ మెళకువలన్నీ ఇట్టే గ్రహించాడు

వత్సా! నీ విద్యాబ్యాసం పూర్తయింది విలు విద్యలో మేటి వయ్యావు ఇంక నువ్వు నీ తండ్రిగారి దగ్గరకు వెళ్ళవచ్చు!

అగ్నివేశ మహర్షి తనకు విలు విద్య అనుగ్రహించాడు తను ఆయన ఋణం ఎలా తీర్చుకుంటాడు? ద్రోణుడి కళ్ళు చెమర్చాయి శిరస్సు వంచి ఆయన పాదాలకు నమస్కరించాడు

స్వామీ! గురుదక్షిణగా ఏమీ యివ్వలేని నిరుపేదను భక్తి ప్రపత్తులతో మీకు మనసా వాచా కృతజ్ఞతలు చెబుతున్నాను అన్నాడు ద్రోణుడు వినయంగా

నాయనా! తపస్సు వల్ల ఇష్టార్థసిద్ధి కలుగుతుంది! అస్త్ర విద్య నేర్పడం వల్ల బుద్ధి పదునెక్కుతుంది మనస్సుకు చురుకుదనం స్థిరత్వం లభిస్తాయి నీ విద్యను నీతోనే అంతం కానివ్వకు నీ వంటి ధనుర్విద్యా నిపుణుల్ని మరి కొందర్ని తీర్చి దిద్ది జనకళ్యాణానికి వినియోగించు అదే నాకు నువ్వు చెల్లించగల గురుదక్షిణ అన్నాడు ముని చిరునవ్వు నవ్వుతూ

అలాగేనని గురువు గారికి వాగ్దానం చేసి ద్రోణుడు తిరుగు ప్రయాణ మయ్యాడు

అశ్వత్థామ జననం

సకల విద్యాపారంగతుడైన కుమారుడ్ని చూసి తండ్రి సంతోషించాడు యుక్త వయస్సులో వున్న పుత్రుడికి శరద్వంత మహర్షి కూతురు కృపతో పెళ్ళి జరిపించాడు కొన్నాళ్ళకి వాళ్ళకో మగబిడ్డ కలిగాడు ఆ పిల్లవాడు పుట్టినప్పుడే ఉచ్చైశ్రవంలా సకిలిస్తే భూమి అదిరి పోయింది అందుకే అతనికి ఆకాశవాణి అశ్వత్థామ అని పేరు పెట్టింది అతను పెరిగి పెద్దవాడై తండ్రివద్ద శస్త్రాస్త్ర విద్యలన్నీ అభ్యసించాడు పితృభక్తికి శ్రీరాముని వంటివాడు అశ్వత్థామ

అశ్వత్థామ చిన్న పిల్లవాడుగా వున్నప్పుడు ఒకసారి తాగేందుకు అవు పాలు కావాలని తల్లి దగ్గర ఏడ్చాడు

అమ్మా! సావాస గాళ్ళందరూ పొద్దున్నే ఆవుపాలు తాగుతారట నాకూ ఆ పాలు కావాలి అమృతం మినహా ఆవుపాలతో సాటివచ్చేది మరొకటి లేదంటున్నారు నాకూ కావాలి అని మంకుపట్టు పట్టాడు

కృప కళ్ళనిండా నీళ్ళు నిండాయి

కొడుకుని గుండెలకు హత్తుకుని బావురుమంది పిల్లవాడి ధ్యాసను ఆవుపాల మీద నుంచి మరల్చేందుకు శత విధాల ప్రయత్నించింది ఎత్తుకుంది ఆడించింది కథలు చెప్పింది కబుర్లు చెప్పింది ఎన్ని చెప్పినా విన్నాడు కాదు ద్రోణుడికి యీ సంగతి తెలిసి పిల్లవాడ్ని లాలించ బోయాడు పసివాడి ఏడుపు ఎక్కువైంది

కన్నబిడ్డ కోరిక అతి చిన్న ముచ్చటను కూడా తీర్చలేని తన దౌర్భాగ్యానికి తానే బాధపడ్డాడు ద్రోణుడు ఎలాగైనా దరిద్రాన్ని కడతేర్చే మార్గం చూడాలనుకున్నాడు పరిపరి విధాల ఆలోచించాడు ఆలోచనల మధ్య వేగుచుక్కలా మెరిసాడు పరశురాముడు భూమినంతటినీ కశ్యపుడికి ధారపోసి దక్షిణ సముద్ర తీరానికి తరలి వెడుతున్న పరశురాముడు తనను తప్పక ఆదుకుంటాడను కున్నాడు

(ఇంకాఉంది)



ఆగకుండా 21 కిలోమీటర్లు తీసి గెల్చిన పాపాయి

జనవరి 15, 1989లో జరిగిన ఈ పూనా మారథాన్‌లో ఒక నాలుగేళ్ల పాప ఈ 21 కి మీ (విజయవాడ నుంచి గుంటూరు దాకా వున్నంత దూరం అన్నమాట) కేవలం 2 గంటల 44 నిమిషాల 52 సెకండ్లలో పూర్తిచేసి సంచలనం సృష్టించింది ఆ పాప పేరు పాయల్ దామోదర్ లద్ధా

ఈ పాప పాయల్‌కి ఇదే మొట్టమొదటి పోటీ చిన్నారి పాయల్ 1985 సం జనవరి 4వ తేదీన మహారాష్ట్ర లోని "ధార్వా" గ్రామంలో పుట్టింది తండ్రి దామోదర్ లద్ధా హోమియోపతి డాక్టర్ చిన్నప్పుడు కాలేజీ లో స్పోర్ట్స్ ఛాంపియన్‌ట !

పరుగుల పులిపిల్ల

పాయల్ తన తండ్రితో ప్రొద్దునే బయలుదేరుతానని పేచీ పెట్టేది మొదట తండ్రి ఒప్పుకోకపోయినా, తన పెదనాన్నతో సిఫార్సు చేయించుకొని బయలుదేరేది సరదా కోసమని తీసుకొనివెడితే ఒకేసారి ఒక కి మీ పరిగెత్తేసింది వారం తిరిగేసరికి 5 కి మీ పరిగెత్తడం మొదలుపెట్టింది తరువాత దూరాన్ని పెంచుతూ ఉదయం 10 కి మీ, సాయంత్రం 10 కి మీ పరిగెత్తడం మొదలుపెట్టింది ఆదివారాల్లో ఏకంగా 21 కి మీ పరిగెత్తింది ప్రస్తుతం రోజూ 21 కి మీ ఏమాత్రం అలసట లేకుండా పరిగెత్తగలదు

రాజీవ్‌గాంధీ ముద్దు

ఈ నాలుగేళ్ల పాయల్ ఈ సంవత్సరం మార్చి 4వ తేదీన ఢిల్లీలో జరిగిన "జవహర్‌లాల్ నెహ్రూ శతాబ్ది పరుగు"లో హాఫ్ మారథాన్‌లో కూడా పాల్గొని 2 గం 50 ని లలో 16వ స్థానంలో వచ్చింది "నన్ను రాజీవ్‌గాంధీ ఎత్తుకొని నువ్వు గెలవాలి అని అన్నారు" అని పాయల్ ముద్దు ముద్దుగా చెప్తుంది

అసలు మారథాన్ పోటీల్లో పిల్లల్ని 5 కి మీ దూరాన్ని పరిగెత్తనీయడానికే ఒప్పుకోరు కానీ ఈ పాప ఉత్సాహాన్ని చూసి పూర్వపు కాంగ్రెస్ (ఎస్), ప్రస్తుతం కాంగ్రెస్ రాజ్యసభ సభ్యుడు (పూనా మారథాన్) ఈ పోటీ కన్వీనర్ శ్రీ సురేష్ కల్మాడీ' పాయల్ వెనుక ఒక అంబులెన్స్ కూడా ఏర్పాటుచేసి పాల్గొనిచ్చారు ఆ అవసరం లేకుండానే ఈ దూరాన్ని సునాయాసంగా పూర్తిచేసి 'అంతర్జాతీయ రికార్డు' సాధించింది ఒక ప్రత్యేక ట్రోఫీ, ప్రశంసాపత్రం కూడా అందుకుంది

ఢిల్లీ వెళ్లినప్పుడు వసంత సాథే, మాధవరావు సింధియా మొదలగు మంత్రులు, మహారాష్ట్ర ముఖ్యమంత్రి 'శరద్‌పవార్' పిలిపించుకొని మెచ్చుకొన్నారు యువజన, క్రీడా శాఖల మంత్రిణి శ్రీమతి మార్గరెట్ ఆల్వా పిలిచి మెడికల్ చెకప్ కూడా చేయించారు ఆమె ఆరోగ్యంలో ఏమాత్రం లోపం లేదు

క్రమశిక్షణ

ప్రొద్దున్నే 5 గం కి లేవటం 8 గం దాకా పరిగెత్తటం, పది నుండి అయిదు దాకా స్కూలు, సాయంత్రం కొద్దిసేపు ఆట, 8 గం కి నిద్ర ఇదీ పాయల్ లద్ధా దినచర్య ప్రస్తుత పాయల్ 98 సెం మీ ఎత్తులో 15 కిలోల బరువు తూగుతోంది ఏవో కొన్ని డ్రైఫ్రూట్స్ (ఎండు ద్రాక్షలాంటివి) తప్ప ప్రత్యేకమైన ఆహారం ఏమీ తీసుకోదు రోజూ కాళ్లని మాత్రం నూనెతో మర్దనా చేస్తారు

ఇంతమంది మంత్రులు పిలిచి మెచ్చుకొని హామీలిచ్చేరు కాని ఇప్పటిదాకా ఎవరూ సహాయం అందించలేదని, అయినా తను ఆశని కోల్పోలేదని, రాష్ట్ర ప్రభుత్వం కానీ, కేంద్ర ప్రభుత్వం కానీ సహాయం చేస్తుందని పాయల్ తండ్రి దామోదర్ లద్ధా ఆశతో ఎదురుచూస్తున్నారు





"నేను ఒలింపిక్స్‌లో పరిగెత్తాలంటే ఎంత పెద్దదాన్నవ్వాలి" అని అమాయకంగా ప్రశ్నిస్తున్న ఈ పాప పాయల్ పి టి ఉష అంత గొప్ప అవుతానంటోంది

పరుగుల పాయల్

ప్రస్తుతం "ఉత్తమ్‌చంద్ రాకూర్" పర్యవేక్షణలో ప్రాక్టీస్ చేస్తోంది అయితే ఇది పాయల్ చదువుకి ఏమాత్రం అడ్డం కాదని, ప్రస్తుతం ఎల్ కె జి లో బాగా చదువుతుందని వాళ్ల నాన్నగారు అంటున్నారు


పాయల్‌కి నాగపూర్‌లో కోచింగ్ ఇప్పిద్దామని తల్లిదండ్రులు అనుకొంటున్నారు కానీ ఆర్థికంగా సాధ్యం కావటం లేదట

ప్రభుత్వం ఏ విధంగాను ఉపయోగపడని కోచింగ్ క్యాంపులకు ఉపయోగించే డబ్బులో 10వ వంతు ఖర్చుపెట్టయినా పాయల్‌కి కోచింగ్ ఇప్పిస్తే తప్పకుండా మారథాన్ ప్రపంచపటంలో భారతదేశానికి స్థానం కల్పిస్తుంది

ప్రభుత్వం గనుక నిజంగా ఇప్పటి నుండి శ్రద్ధ చూపిస్తే తప్పకుండా భారత్ నుండి "ఇంగ్రిడ్ క్రిష్టియన్‌సేన్", "గ్రెటే వెయిట్జ్" తయారవుతుందని అనుకోవచ్చును

- జై కిరణ్

మారథాన్ అంటే?



మారథాన్ పోటీల గురించి మనం సాధారణంగా పేపర్లలో చదవటమో,
టి వి లో చూడటమో జరుగుతుంటుంది ఈ మారథాన్ పోటీలు
ఒలింపిక్స్‌లోనే గాకుండా మిగిలిన దేశాల్లో జరుగుతుంటాయి
అమెరికాలో ఎంపైర్ స్టేట్ బిల్డింగ్ నుండి కిందికి పరుగెత్తేదిఒక రక-
మైతే చైనా గోడమీద జరిగేది
సాధారణంగా మారథాన్ పోటీల్లో పరిమితి లేకుండా ఎన్ని వేలమంది-
నైనా అనుమతించేవి వుంటాయి
మొత్తం మారథాన్ దూరం 42.195 కి మీ దీనిని పూర్తిగా పరుగెత్త-
గలగటం కూడా ఒకరకంగా గొప్పే లో విరమించుకొంటే "హిట్టింగ్ ది
వాల్" అంటారు
అంటే దీనికి ఎంత శక్తి కావాలో ఊహించుకోవచ్చు మొట్టమొదటిసారిగా
ఈ దూరాన్ని (మారథన్ అనే ప్రదేశంనుండి ఏథెన్స్ వరకు) పరుగెత్తి విజ-
యవార్తను తీసుకువెళ్లిన గ్రీకు సైనికుడు వెంటనే మరణించాడు అప్పటినుండి
ఈ దూరాన్ని 'మారథాన్ దూరం'గా వ్యవహరిస్తున్నారు మనదేశంలో కూడా
ఈ పోటీలు జరుగుతుంటాయి మారథాన్ చాలా ప్రసిద్ధి
స్త్రీలకు హాఫ్ మారథాన్ (సగం దూరం) నిర్వహిస్తారు (21 కి మీ)



స్వయంకృతం!

వాసిపల్లె వెంకట సుబ్బారెడ్డి

రాత్రి పదకొండుగంటల సమయం అందరూ గాఢ నిద్రలో ఉన్నారు మాదురి స్వప్నజగత్తులో విహరిస్తున్నది ముద్దులొలికే ఒక చిన్నబాలుడు – దరహాస వదనంతో తన వైపే చూస్తూ తప్పటడుగులు వేస్తూ ముందుకు వస్తున్నాడు వాడిచేతిలో ఒక గులాబీల పూలగుత్తి ఉన్నది మాదురి చేతులను ముందుకు చాచింది ఆ చిన్నారిబాలుడు తన చేతిలోని పూలగుత్తిని ఆమె ఒడిలోకి విసిరేశు!

ఎక్కడో భయంకరమైన శబ్దం! మాదురి గుండె ఎదిరినై అంతే – ఆమె కల చెదిరిపోయింది నిజానికది హాచ్ మన్న తుమ్ము శబ్దం మాత్రమే!

మాదురి నెమ్మదిగా ఈ లోకంలోకివచ్చింది అదిరే గుండెలపైన చేతిని గట్టిగా అదుముకుంటూ తాను కన్న తియ్యటి కలను మెల్లమెల్లగా స్ఫురణకు తెచ్చుకుంటున్నది ఇంతలో ప్రక్క గదిలో ఏదో అలికిడికి లేచి కూర్చున్నది అటువైపు చూస్తే భర్త పడక ఖాళీగాఉన్నది ప్రక్క గదిలో నుండి సంభాషణలు అస్పష్టంగా వినివస్తున్నాయి మాధురి ఆశ్చర్యచకితురాలై చివాలున లేచి కిటికీ దగ్గరకు వెళ్ళింది కొద్దిగా కిటికీని తెరచి అందులోంచి ప్రక్కగదిలోకి దృష్టిని సారించింది ఆ దృశ్యం మాదురికి కలవరపాటును కలిగించింది

ఆమె అత్త మామలు సోపాలో చెరియొక వైపున కూర్చుని యున్నారు వారి కెదురుగా కుర్చీలో తన భర్త కూర్చుని ఉన్నాడు దేనినిగురించో వారిలో వారు దీర్ఘంగా తర్కించుకుంటున్నారు వారి మాటలు వినీవినపడనట్లున్నాయి

తాను నిద్రించే సమయంలో – వారు అంత రహస్యంగా చర్చించుకోవలసిన విషయాలు ఏమున్నాయో! మాదురికి అంతుబట్టలేదు ఇంటిలో ఉండేది తాను భర్త అత్తమామలు వారి సంభాషణను శ్రద్ధగా ఆలకించసాగింది

అయితే రేపుదయం వెళ్ళక తప్పదంటావా? మాదురి భర్త ప్రకాశరావు దీనంగా అడుగు తున్నాడు

ఆహా! తప్పక వెళ్ళాలి! పైగా దానికి మూడో నెల దాటి నాలుగువచ్చింది! మొన్న కామేశం ప్లీడరుగా రమ్మాయిని నాలుగో నెల వచ్చిరావడంతో తీసుకెళ్ళి పరీక్ష చేయించి ఆడపిల్ల అని నిర్ధారణ అయినవెంటనే అబార్షను చేయించేశారు! అంతా గుట్టుచప్పుగా జరిగిపోయింది! మనమూ అంతే! అత్తయ్య ఆజ్ఞను జారీచేస్తున్నది

రహస్యం బట్టబయలైంది మాదురి గుండెలు ఝల్లుమన్నాయి! హారి దుర్మార్గుల్లారా! అనుకున్నది

ఇంతకూ ఆ పిల్ల ఒప్పుకోవద్దటనే! మామగారు వణికే కంఠంతో అంటున్నారు అత్తగారు ఆయన్ను చూచి గుద్దురమగానే వెంటనే చిటికెడు నశ్యాన్ని గట్టిగా పీల్చి హాచ్ మని తుమ్మాడు

ఆ పిల్ల ఒప్పుకొనేదేమిటి? అసలు దాని ఇష్టమేమిటి? ఇది మన కుటుంబ విషయం! మన యిష్టం! నీవు నోర్మూసుకుని పడుండు! నేనూ అబ్బాయి రేప్రొద్దున్నే ఆ పిల్లను తీసుకెళ్ళి పరీక్ష చేయించి తీసుకొస్తాము అంతే! ఇక నీవు వెళ్ళిపడుకోపో పోరా అబ్బాయ్! అత్తయ్య ఆజ్ఞాపించడంతో సణుక్కుంటూ మామగారు తల వేళ్ళాడేసుకుని భర్తగారు కదిలేరు

మాదురి గిరుక్కున తిరిగి తన పడక మీదకు చేరి గాఢ నిద్రను నటించడం ప్రారంభించింది

* * *

మాదురీ! నీ బట్టలు సర్దుకో మనం సిటీకి బయలుదేరాలి! ప్రకాశరావు మాదురిని తొందరచేయసాగేడు

దేనికండి యిప్పుడు సిటీకి అనవసరంగా? మాదురి కంఠంలో విసుగుధ్వనిస్తున్నది

అవసరమే మాదురీ! లేకుంటే నే నెందు కివాళ సెలవుపంపించాను? ప్రకాశరావు ప్రాధేయపడుతున్నాడు

ఏమిటా అవసరం? మాదురి సూటిప్రశ్న

అమ్మ చెప్తున్నది డాక్టరువద్ద నీవు పరీక్ష చేయించుకోవాలట! తడబడుతూ మాట్లాడుతున్నాడు ప్రకాశరావు

అంతమాత్రానికి సిటీ కెందుకండీ! ఇక్కడ లేడీ డాక్టరు ఉందికదా? మొన్ననేకదా చూపించుకున్నాను! ఇంకా అవసరమైనపుడల్లా ఆమె దగ్గర చూపించుకుంటుంటాను! విషయం తెలిసిగూడా మాదురి అమాయకత్వం నటిస్తున్నది

అదికాదు మాదురీ! సిటీలో మంచిడాక్టర్లుంటారుగదా? చూపించుకోవాలని అమ్మ గట్టిగా చెబుతున్నది! అమ్మా! ఇలారావే! మాదురికి వివరంగా విషయం చెప్పరాదూ! తల్లిని పిలిచేడు ప్రకాశరావు తాను స్వయంగా చెప్పలేక!

ఆమె వంటింట్లో నుండి దూసుకొని వచ్చింది

విషయ మేందిరా చెప్పేది? డాక్టరు దగ్గర పరీక్షచేయించుకోవాలని చెప్పలేవూ? కసురుకున్నది

అబ్బా చెప్పానే! ఇక్కడ మొన్న లేడీ డాక్టరుకు చూపించుకున్నాను గదా అంటున్నది!

అదేమిటో వివరంగా చెప్పరాదటే కోడలికి? మామగారు గొణిగారు

నీవు నోర్మూసుకో! అది కాదమ్మాయ్! సిటీలో మంచి డాక్టరువద్ద పరీక్ష చేయిస్తామనిగదా వెళ్ళడం?

ఇప్పుడేమీ అక్కరలేదత్తయ్యా! బాగా ఆరోగ్యంగానే ఉన్నానుకదా!

అమ్మ కొడుకులు ఒకరి ముఖం ఒకరు చూచుకుంటున్నారు

ఇంకెందుకు చెప్పరాదటే అమ్మా అసలు విషయం? నెమ్మదిగా కంఠస్వరాన్ని తగ్గించి తల్లినివేడుకున్నాడు

అత్తగారు వికటంగా నవ్వి –

ఓహో హో! ఎంతైనా చదువుకొన్న అమ్మాయికదా! పూర్తిగా తెలుసుకోనిదే మనవెంబడి రాదన్నమాట! ఈసడింపుగా అని చెప్పరా – నీవే చెప్పు! కొడుక్కు అనుమతిని ప్రసాదించింది ప్రకాశరావు గొంతుసవరించుకున్నాడు

అదికాదు మాధురీ! అక్కడ సిటీలో అమ్నియోసెంటిసస్ క్లినిక్కుకు వెళ్ళి నిన్ను పరీక్ష చేయించాలట! మెల్లగా అసలు రహస్యం బట్టబయలుచేశాడు

చేయిస్తే ఏమవుతుంది? మాధురి దానిని గురించి ఏమీ తెలియనిదానిలా ప్రశ్నించింది

పుట్టబోయే బిడ్డ ఆడో మగో తెలుస్తుందట! ఎటో చూస్తూ అన్నాడు ప్రకాశరావు

ఇంక ఆరు నెలలకు ఎలాగూ తెలుస్తుందిగా! దానికింత రభస ఎందుకండీ? వాళ్ళ అసలు ఉద్దేశ్యాన్ని వాళ్ళ నోటిగుండానే చెప్పించాలని మాదురి పట్టుదల

ఇక లాభంలేదని అత్తగారు ప్రారంభించారు –

రభసగాదు అమ్మాయ్! ఉన్నమాట చెబుతాను విను అర్ధంచేసుకో! ఇది మా కుటుంబ సమస్య మాకు మగపిల్లవాడే కావాలని నిర్ణయించుకున్నాం! అందుకని నిన్ను పరీక్షచేయించి మా కోరికను సఫలంచేసుకోవా లనుకుంటున్నాం! ఒకవేళ ఖర్మచాలక ఆడపిల్ల అని తెలిస్తేమాత్రం అబార్షను చేయించేస్తాం! కుండబ్రద్దలుచేసింది

ఆ మాటతో మాధురిలో కోపం పెల్లుబికింది




తనను తాను అదుపులో వుంచుకుంటూ –

"అదా సంగతి! మరి నాకు అమ్మాయే కావాలి!" తన కోరికనూ బయటపెట్టింది.

అత్తగారు ఉగ్రురాలైనారు. చేతులు అటూ యిటూ వేగంగా త్రిప్పుతూ. కేకలువెయ్యడం ప్రారంభించారు. ప్రకాశరావు ఖిన్నవదనుడై నుంచున్నాడు.

"ఇక్కడ నీ ఇష్టానిష్టాలతో మా కేమీ పనిలేదు! ఇది-మా ఇల్లు! వాడు నా కొడుకు! అంతా మా యిష్టం! మా కుటుంబ సమస్యలు అనేకం! నీవు ఒప్పుకొని తీరాలి!"

"ఒప్పుకొనకపోతే......?"

"ఫలితం దారుణంగా వుంటుంది! నీకు ఇక్కడ అసలు స్థానమేవుండదు!" అత్తగారి మాటలు కత్తివేటుల్లాగా వున్నాయి.

"ఏమండీ, వింటున్నారా? ఆమె చెప్పినట్లు వినకపోతే నా కిచ్చట స్థానముండదట! ఇంత అన్యాయానికి ఒడిగట్టుతున్నారేమిటండీ!పలుకరేమిటండీ?" కంపిత స్వరంతో భర్తను ప్రశ్నించింది మాధురి.

"అమ్మ నిర్ణయం మనకు శిరోధార్యం మాధురీ!ఆమె బాగా ఆలోచించందే ఒక నిర్ణయానికి రాదు. పైగా ఆమె చెప్పేదంతా మన మేలుకేగదా!"

తల్లిమాటలకు తాళంవేస్తున్న తన భర్తను చూచి మాధురి విస్తుపోయింది. ఆయన తన తల్లి మాటను జవదాటని వాడనీ, తనపై కురిపిస్తున్న ప్రేమంతా నటన మాత్రమేననీ ఆమెకు స్పష్టమై పోయింది. అందుకని తానే స్వయంగా ఎదుర్కొనడానికి సంసిద్ధమైంది.

"ఏమిటండీ మీ నిర్ణయం? పుట్టబోయేది ఆడపిల్లని డాక్టరు నిర్ధారిస్తే, నిర్దయగా దాన్ని ఆదిలోనే అంత మొందించేయ్యడమా?ఎందుకండీ మీరు ఇంత దారుణానికి ఒడిగడుతున్నారు?" అని నిలదీసింది మాధురి. మాధురి గట్టిగా మాట్లాడడం అత్తగారికి అవమానంగా తోచింది.

"ఎందు కలా గొంతుచించుకుంటావ్? మా కుటుంబ పరిస్థితులు నీకేం తెలుసు? మేము మా ముగ్గురమ్మాయిలకు పెండ్లిండ్లు చేసేటప్పటికి మాకున్న ఆస్తులన్నీ హారతి కర్పూరంలాగా హరించుకు పోయినై! ఇప్పుడు వీడు ఈ ఒక్క నలుసుకు ఈ ఇల్లు మాత్రం మిగిలిఉంది. ఇక వీడికి మళ్ళీ ఆడపిల్లలు పుట్టుకువస్తే వీడు ఎక్కడినుండి వాళ్ళకు కట్నాలు తెస్తాడు?పెండ్లిండ్లు చేస్తాడు? ఈ రోజుల్లో కట్నాలు లేందే పెండ్లిండ్లు కావనే సంగతి నీకు తెలీదు? నీవు ఆడపిల్లవు గాదూ? వాడి జీతమంతా మీ ఇంటి ఖర్చులకే సరిపోతున్నదిగదా? ఇక మిగులు ఎక్కడిది? అందుచేత – ఇకమీదట మన ఇంట 'ఆడపిల్లలు' పుట్టడానికే వీల్లేదు!" ఖండితంగా చెప్పేసింది.

మాధురి కొంగును బొడ్లో దోపుకుని అత్తగారి ముందుకు చెంగున దూకి –

"అందరూ మీలాగే సంకుచితమైన బుద్ధులతో ఆలోచిస్తే అసలు స్త్రీ జాతే నశించి పోతుంది! నీ కొడుక్కు సంతానం మగబిడ్డే కావాలి! వాడికి మాత్రం పెళ్ళాం ఆడపిల్ల కావాలి! కాని అప్పటికి ఆడపిల్లలు ఎవరూ మిగిలిఉండరు! పిండె దశలోనే వారిని త్రుంచివేస్తుంటే యింకా ఎక్కడ దొరుకుతారు! అసలు దుష్టపూరితమైన ఈ భావనే మానవజాతికి కళంకం! మానవ సమాజాన్నే కూలద్రోయబూనే ఈ దుర్మార్గాన్ని అరికట్టడానికి సమాజోద్ధారకులంతా తమ దృష్టిని తప్పకుండా ఈవైపు కేంద్రీకరిస్తారు! ఈ దురంతాన్ని యిప్పటికే మహిళాలోకం గుర్తించింది! కొన్ని ప్రాంతాలలో ఇటీవలనే ఈ పరీక్షలను నిషేధించారు. దేశమంతటా ఈ చట్టం అమలుకావడానికి స్త్రీ జాతంతా

స్వయంకృతం!

నడుముకట్టి ఏకత్రాటిపై నిలువబడి అందోళనజరిపి విజయాన్ని సాధించేదాకా నిద్రపోరు! ప్రకృతి అనుగ్రహించే సంతానాన్ని దుర్బుద్ధితో కాలరాయబూనే ఈ పైశాచిక పరీక్షలను నిషేధించే కఠినమైన చట్టాన్ని తెచ్చేదాకా విశ్రమించరుగాక విశ్రమించరు! ఆయాసంతో మాధురి గుండెలెగిరిపడుతున్నాయి! ఆవేశంతో ఊగిపోతున్నది!

ఇది చూచిన అత్తయ్యకు కోపం కట్టలు తెంచుకున్నది కొడుకును చూపుడువ్రేలితో గుచ్చుతూ –

ఒరేయ్! చూచావటరా దీని పొగరు! మన మేదో గుట్టుచప్పుడుగా జరిపించుకొందామనుకున్న విషయాన్ని ఎంత రాద్ధాంతం చేస్తున్నదో! లోకంలో వుండే ఆడంగు లంత చేరి చట్టం చేయిస్తారట చట్టం! అందుకనే నేను పెద్దచదువులు చదివిన ఎల్లను చేసుకోవద్దంటే వద్దన్నాను!కావాలనిచేసుకున్నావు అనుబవించరా మూర్ఖుడా! అత్తగారి కళ్ళనుండి అగ్నికణాలు రాలుతున్నాయి!

మాధురీ! అమ్మమాట నీవు తప్పక వినితీరాలంటే! పాపం ప్రకాశరావుకు గట్టిగా ఆ మాట అనకతప్పలేదు మాధురి క్రోధావేశాలను అణచుకోలేకపోతున్నది

ఏమండీ మీ జ్ఞాన మేమైందండీ! విజ్ఞానవంతులైన మీరూ ఆమెకు వంత పాడతారా? ఇది చాలా అన్యాయము అమానుషము అపవిత్ర కార్యమండి! ఏమండీ! ఈ ఒక్క విషయంలో మీరు నాకు అనుమతిని ప్రసాదించండి! మీరు నన్ను ఉద్యోగం చెయ్యవద్దు అన్నారు వచ్చిన అవకాశాన్ని జారవిడిచానా! చెప్పండీ! భర్తను ప్రాధేయపడింది

మా పరిస్థితులను గూడా అర్థంచేసుకో మాధురీ! ప్రకాశరావుది అదేపాట

అర్ధంచేసుకునే మిమ్ముల అర్థిస్తున్నానండీ! నా కోరికను మన్నించి మీ నిర్ణయాన్ని మార్చుకోండి!

లాభంలేదు మాధురీ! తల అడ్డంగా ఊపేడు ప్రకాశరావు

అంతేనన్నమాట! సరే నా నిర్ణయమూ మారదు! ఆ పైశాచిక పరీక్షలకు నేను పూర్తిగా వ్యతిరేకిని! కాబట్టి మీ కోరికలు నెరవేరడం అసంభవం! గట్టిగా అంది మాధురి

వాడి అలుసు చూచి నీవు రెచ్చిపోతున్నావు అమ్మాయ్!! ఇది నీకు క్షేమంకాదు! ఇప్పటికైనా మించిపోయిందిలేదు! నామాట విని ప్రయాణంకా అత్తయ్యగారు సామదాన బేద దండోపాయాలతో ఆరి తేరినవారు!


అది ఎప్పటికీ జరగనిపని! తల అడ్డంగా ఊపింది మాధురి

అంతేనంటావా? సరే అనుబవిస్తావు! పదరాపద వెళ్ళిపో నీవు ఆఫీసుకు చరచరా లోపలికి నడిచేరు అత్తగారు ప్రకాశరావు మాధురివైపు కన్నెత్తి కూడా చూడకుండా పౌరుషంగా వెళ్ళిపోయాడు. ఆఫీసుకు మామగారు తాపీగా ఒక్కపట్టు నశ్యాన్ని పీల్చి హాచ్ మని తుమ్మాడు ఆ దెబ్బకు చేతిలో పేపరు ఎగిరిపోయింది

ఆనాటినుండీ మాదురికి కష్టాలు ఎక్కువైనాయి సుఖ శాంతులు పూర్తిగా తొలగినై పనిమనిషిని మానిపించేశారు ఇంట్లో చాకిరంతా మాదురి ఒక్కతే చేసుకోవాల్సివస్తున్నది అత్తగారు పలుకరు మామగారిని పలుకనివ్వరు ప్రకాశరావుకు ఏమి మూరిపోయిందో ఏమో మాదురివైపు కన్నెత్తి చూడడానికే భయపడుతున్నాడు! ఆమెకు దినమొక యుగంలాగా గడుస్తున్నది అనురాగ ఆప్యాయతల్లేని ఈ కొంపలో బ్రతకడం దుర్లభం అని తెలుసుకున్నది

ఈ బాదలు పడలేక తనకు ఐదవ నెల వస్తూనే పుట్టింటికి ఉత్తరం వ్రాసింది వాళ్ళ నాన్నగారు ఆమెను తీసుకొని వెళ్ళడానికి వచ్చారు ఇంట్లో ఎవ్వరూ ఆయనను పలుకరించలేదు! విషయం ముందే తెలుసుగాబట్టి ఆయన గూడా వాళ్ళింట్లో వచ్చి మంచినీళ్ళను సైతం ముట్టలేదు! టీ బంకులో టీ త్రాగి వచ్చాడు అమ్మాయిని ప్రయాణం చేయించాడు వారు బయలుదేరే సమయంలో మాదురి బర్త అత్తమామలు వరండాలోకి వచ్చి నుంచున్నారు

అమ్మాయ్! నీవు మా మాటను తిరస్కరించి నీ యిష్టానుసారం ప్రవర్తించి ఇప్పుడు మీ నాన్నతోటి పుట్టింటికెళుతున్నావు కాని చెపుతున్నాను విను మాది ఒక్కటే మాట ఒక్కటే నిర్ణయం! నీవు ఆడపిల్లను చంకనబెట్టుకుని ఈ గుమ్మం తొక్కడానికి వీల్లేదు గురు ంచుకో! ఆమె కంఠస్వరం తీవ్రస్థాయిలో వుంది



మాధురి కళ్ళనిండా నీరునింపుకొని బర్తవైపు చూచింది అమ్మ మాట మీరడానికి నాతరమా అన్నట్టు తలను దించేసుకున్నాడు మామగారి ముఖంలో మాత్రం విచారభావం స్పష్టమౌతున్నది

ఎవరు ఎలాగున్నా కట్టుకున్న భర్త పెడముఖం ఎట్టడంచూచి అతి సున్నితమైన మాధురి హృదయం తీవ్రంగా గాయపడింది అయినప్పటికీ ఏమాత్రం చలించక గుండెను దిటవుపరుచుకొని తన తండ్రితోటి ముందుకు సాగిపోయింది

పుట్టింట్లో మాధురి సుఖంగా ప్రసవించింది కాని ఆమె కోరుకున్నట్టు ఆడపిల్లగాక మగపిల్లవాడు పుట్టేడు అయినప్పటికీ మాధురి తన నిర్ణయాన్ని సడలించదలచుకోలేదు తిరిగి తాను ఆ పైశాచిక ప్రవృత్తులు గల అత్తవారింట అడుగుపెట్టదలచుకోలేదు అందుకనే తాను పట్టుదలతో ఉద్యోగ ప్రయత్నం చేసింది కొద్దిరోజులలోనే ఆమె కోరిక సిద్ధించింది అచ్చట స్థానిక జూనియర్ కాలేజీలో తెలుగు లెక్చరరు ఉద్యోగం లబించింది తల్లితండ్రులు అన్నగారు గూడా ఆమెకు తగిన సహాయ సహకారా లందజేస్తున్నారు

మాధురికి మగబిడ్డ కలిగేడన్న సమాచారం చెవిన బడటంతోటే ప్రకాశరావు పరుగుపరుగున అత్తవారింటికి పరుగెత్తుకొని వచ్చాడు అక్కడ అతడిని ఎవ్వరూ పలుకరించలేదు ఆ సమయంలో మాదురి కాలేజీకి వెళ్ళేహడావుడిలో వుంది ప్రకాశరావును గమనించనట్లే తన పనులను తాను చేసుకుంటోంది గత్యంతరములేని ప్రకాశరావు తానే పలకరించాడు మాదురీ! అని

ఏమిటన్నట్టు చూచింది ప్రకాశరావు సంకోచిస్తూనే –

అబ్బాయిని చూడాలంటున్నది అమ్మ ఒక్కసారి అక్కడికివచ్చి వెళ్ళగూడదూ! అన్నాడు

అబ్బాయని ఎవరు చెప్పారు? నాకు జన్మించింది అమ్మాయే! ఆడపిల్లను చంకన బెట్టుకుని మీ గుమ్మం తొక్కవద్దన్నారు కదా? అంచేత – ఇంకెలాగూ మీరు ఇంటికి రానివ్వరుగదా అని – నేను నా కాళ్ళమీద నిలువబడే మార్గాన్ని వెదుక్కుని ఎలాగో కాలాన్ని వెళ్ళదీస్తున్నానులెండి – నాకు టైం అయింది – వెదుతున్నాను ఇక దయచేయండి అన్నట్టు చురుకుగా చూచి విసురుగా వెళ్ళిపోయింది కాలేజీకి మాదురి

ప్రకాశరావు లోపలికి తొంగిచూడబోయే సరికి అత్తగారు రప్‌మని తలుపు మూసుకున్నారు ఇక లాబంలేదనుకుని ప్రకాశరావు నిరుత్సాహంగా నిరాశతో వెనుదిరిగాడు అయినా తన బిడ్డ ఆడా మగా అనే అనుమానం మాత్రం పీడిస్తూనే వున్నది

అంతా స్వయంకృతాపరాదం మరి!

కొత్త రచయితల
"వర్క్ షాప్"
ముగింపు తేది 31-5-'89

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

కొత్త రకం కథల పోటీ!

కథకో రూ. 100 కథకో రూ 100 అట్లా వారం వారం లెక్కలేనన్ని "వంద" రూపాయిల బహుమతులు!

★ మీరు కొత్తగా రచయితలవ్వాలనుకుంటే యిదో "వర్క్ షాప్"

★ 'టాపిక్' మేమేయిస్తాం! దాని మీద రెండున్నర అర తావులు మించకుండా విడి విడి పంక్తులలో చిన్న కథలు అల్లి పంపాలి.

★ ఎంపికైన కథలు వీక్లీలో పడతాయి. పడ్డ కథకి 100 రూపాయిలు బహుమతి అందుతుంది!

అనగా అనగా ఓ అమ్మాయి
ఆమెకి ముప్ఫయి ఏళ్ళు!

ఇదండీ టాపిక్! దీని మీద కథ అల్లి యీ దిగువ కూపన్ పూర్తి చేసి పంపాలి! పేరు చిరునామా హామీవగైరా నింపాలి. జత చేసి కథతో పాటు పంపాలి! రచనలు త్రిప్పి పంపబడవు.

★ కూపన్ నింపడం వల్ల మీకు గల ప్రయోజనం? ప్రతి 50 కూపన్లను లక్కీ డిప్ తీసి కథ పడ్డా పడకపోయినా 6 మాసాల చందా బహుమతిగా వారికి 6 మాసాలపాటు వారపత్రిక పంపిస్తాము

★ సంపాదకునిదే తుది నిర్ణయం

సం

ఆంధ్రసచిత్ర వారపత్రిక "వర్క్ షాప్' కూపన్

టాపిక్ 'అనగా అనగా ఒక రాజు ఆ రాజుకి ఏడుగురు కూతుళ్ళు

హామీ రచన నా సొంతం కాపీ కొట్టలేదు

పేరు

చిరునామా

ముగింపు తేదీ 315'89

సీరియల్

పంచశూలమ్

విశ్వప్రసాద్

32

(గత సంచిక తరువాయి)

షడన్ బ్రేక్ వేశాడు కాటేజ్ నెంబర్ ఫైవ్ ముందు బుల్లెట్ ఆపాడు టైమ్ చూసుకున్నాడు స్టేషన్ నుండి బయలుదేరి 4 నిముషాల 30 సెకండ్లయింది కాటేజి ముందు గుమ్మం దగ్గర కెళ్ళి కాలింగ్‌బెల్ నొక్కాడు షా

కమిన్ గదిలోంచి దీప కంఠం వినిపించింది

తలుపు తోసుకుని లోపల కెళ్ళాడు

ఏవో కాగితాలు పరిశీలిస్తూ సోఫాలో కూర్చుంది దీప షాను చూసి ఉలిక్కిపడింది చటుక్కున లేచి

పెట్టుకుంది బంగారు గాజులు గొలుసు ధరించింది మ్యాచింగ్ లిప్‌స్టిక్ గోళ్ళ రంగు కాళ్ళకున్న జోళ్ళు కూడా బంగారం రంగుతో – అచ్చం బంగారు బొమ్మలా వుంది పదహారేళ్ళ పడుచుఎల్లలా మిలమిల మెరిసిపోతోంది

ప్లీజ్ సిడౌన్ కుర్చీ చూపించింది దీప

సాలోచనగా కూర్చున్నాడు అతని మెదడులో రకరకాల ఆలోచనలు తిరగనారంబించాయి

కాలింగ్‌బెల్ నొక్కిందిదీప

జరిగిన కథ– 6 జోషీ కేసును దర్యాప్తు చేస్తున్న సి ఐ డి ఇన్‌స్పెక్టర్ ఆలీషాని పంచశూలమ్ ఢిల్లీకి పంపిన యువకుడు హత్య చేసి అతని స్థానంలో షా గా తిరుగుతుంటాడు జయరాజ్ కొడుకు మోహన్‌తో పెళ్ళి కావల్సిన గుర్ఖాజీ కూతురు మీనాక్షిని సుబాష్ కిడ్నాప్ చేసి అందురాల్ని చేస్తాడు పంచశూలమ్ మోహన్‌ని కిడ్నాప్ చేస్తాడు కళ్యాణ ఘడియ సమీపించే సమయానికి పోలీసు కానిస్టేబుల్ మీనాక్షిని తీసుకు వస్తాడు అందురాలైన కూతుర్ని చూసి హతాశులవుతారు తల్లిదండ్రులు మోహన్ కోసం ఆతృత పడుతున్న సమయంలో జయరాజ్ యింటికి వెళ్ళిన పంచశూలమ్ అతనికి గతాన్ని గుర్తు చేసి బయపెడ్తాడు

నిలుచుంది మైగాడ్! మీరేనా? అంది ఆశ్చర్యంగా

చిరునవ్వు నవ్వాడు షా

మీ బుల్లెట్‌కి రాకెట్ యింజన్ తగిలించారా?

మళ్ళీ చిరునవ్వే చిలికించాడు షా

టైమ్ చూసింది దీప ఐదు నిముషాలు కావడానికి యింకా ఐదు సెకండ్లున్నాయి బాప్‌రే మీరే ఓ సూపర్ రాకెట్‌లా వున్నారు అంది నవ్వుతూ

దానికంటే స్పీడు ఆమెను పరీక్షగా చూస్తూ అన్నాడు

గోల్డ్ కలర్ చీర కట్టుకుంది దీప అదే రంగు బ్లౌజ్ వేసుకుంది బంగారం రంగు చెంకీ బొట్టు

బోయ్ రాగానే విస్కీ ఆర్డర్ చేసింది

విస్కీ తాగను అన్నాడు షా

బ్రాందీ?

అలవాటులేదు

బీర్?

డ్యూటీలో వున్నాను

కాఫీకి ఆర్డరు చేసింది బోయ్ వెళ్ళిపోయాడు

మీరు తరచుగా హోటల్లోనే వుంటారా? ప్రశ్నించాడు షా

లేదు సంజీవ నగర్‌లో – సరోవర్ అపార్టుమెంట్స్‌లో నాకొక ఫ్లాటుంది

మరి యిక్కడున్నారేం?

ఇవ్వాళ ఓ మంత్రిగారితో అతి ముఖ్యమైన విషయం మాట్లాడాలి నా ఫ్లాటుకు పిలిపించడం బాగుండదు నేను ఆయన యింటి కెళ్ళడం మంచిది కాదు ఆఫీసులో అరక్షణం కూడా తీరిక వుండదు ఆయనకు అందుకే పన్నెండు గంటలకు ఈ హోటల్లో కలవాలని ప్రోగ్రాం నిశ్చయించుకున్నాము క్షేమము చర్చించబోయే సమస్య పరిష్కారమయ్యేసరికి రాత్రి బాగా పొద్దుపోతుంది డ్రింక్సు డిన్నర్ – అన్నీ యిక్కడే జరిగిపోతాయి నిస్సంకోచంగానూ నిర్భయంగానూ అంది దీప

కుడిబుగ్గమీది పులిపిరికాయను సవరించుకున్నాడు షా

మంత్రిగారితో తనకు బాగా పరిచయ ముందని తెలియజేయడానికే ఆమె అన్ని వివరాలు చెప్పిందని వూహించాడు ఆమె ప్రవర్తన మీద రకరకాల అనుమానాలు ఆలోచనలు కలుగుతోన్నాయి అయినా అన్నిటినీ అణచుకుని మేడమ్! నన్ను పిలిపించిన కారణం చెప్పండి అన్నాడు

మిష్టర్ షా! మీ లాగే ఓ సంవత్సరంలో పెళ్ళి చేసుకోవాలను కున్నాను నేను ఒకటి – రెండు నెలల్లో మినిస్టర్ అవుతాను ఆ పదవిని స్వీకరం చేసుకోగానే పెళ్ళి ప్రయత్నాలు ప్రారంబిస్తాను కాని మిష్టర్ షా ! మద్యలో ఆగిపోయింది దీప

చెప్పండి

ప్రస్తుతం నే నొక బయంకరమైన ప్రమాదంలో వున్నాను

ఏమన్నారు? ఉలిక్కిపడి ప్రశ్నించాడు

దిన – దిన గండంలా గడుస్తోంది నా జీవితం ఏ క్షణంలో హత్య గావింపబడతానో ఎలా చచ్చిపోతానో నాకే అర్థంకాదు

ఆమె మాటలు విని నిశ్చేష్టుడైపోయాడు కొంతసేపటికి తమాయించుకున్నాడు

మేడమ్! అసలు విషయం చెప్పండి నాకు సాధ్యమైనంత సహాయం చేస్తాను అన్నాడు షా

మీ మీద ఆ నమ్మకం ఆశ వుండబట్టే మీ సహాయాన్ని కోరాను వయసులో వున్నాను హోదాలో వున్నాను కొద్దో గొప్పో ఆస్తిపాస్తులున్నాయి కాని ఒంటరిదాన్ని మద్యలో ఆగి షా ముఖంలోకి ప్రశ్నార్థకంగా చూసింది దీప

తల వూపాడు షా

ఈ బలహీనతను ఆధారంగా జేసుకుని ఎవరో నామీద బ్లాక్‌మెయిల్ సాగిస్తున్నారు

మిమ్మల్ని కోరుతున్నారా?

లేదు ఆవ తలి వ్యక్తి నా శరీరాన్ని ఆశించడంలేదు

డబ్బు అడుగుతున్నాడా?

అదీ లేదు నేను ఎక్కడి కెళ్ళినా నీడలా

వెంబడిస్తున్నాడు గంట గంటకు ఫోన్ చేస్తున్నాడు

ఏమంటాడు?

చంపుతాను పొడుస్తాను రక్తం తాగుతాను - అని బెదిరిస్తున్నాడు

అతన్ని చూశారా మీరు?

లేదు ఫోన్ చెయ్యడం తప్ప అత నెప్పుడూ నా కంట పడలేదు

పేరు?

యమపాశమ్

ఇంకా ఏదో చెప్పబోయింది దీప ఇంతలో ఫోన్ మోగింది రిసీవరు అందుకుంది హలో! అంది

నే నెవరో తెలుసా? అవతలి కంఠం ఖంగున వినిపించింది

ఎవరు?

ఇంతవరకు నువ్వు కలవరిస్తున్న యమపాశాన్నే

నేను చేసిన తప్పేమిటి? గంట - గంటకీ నన్నెందుకు కిలా బెదిరిస్తున్నావ్?

క్షమించరాని తప్పు చేశావ్ దానికి ఫలితంగా నీ గుండెలు బరువెక్కి బద్దలు కావాలి సమస్యలతో నీ తల పగిలిపోవాలి నువ్వు కుళ్ళి కుళ్ళి చావాలి ఆ వినోదాన్ని కళ్ళతో చూడాలి నేను

ఇలా బెదిరిస్తూ హింసించడం మంచిదికాదు నా నుండి నీకు ఏం కావాలో చెప్పండి

మళ్ళీ మళ్ళీ నా నోటితో ఎందుకు చెప్పించుకుంటావ్? నా కేం కావాలో నీకు బాగా తెలుసు

నా తలేనా?

ఔను

వెంటనే వచ్చి తీసుకెళ్ళు

ఓ పోలీసు కుర్రాణ్ణి పక్కన కూర్చోబెట్టుకోగానే నీ ఒళ్ళు పొగరెక్కిపోయింది నీ కళ్ళు నెత్తిమీద కొచ్చాయి వస్తాను నీ తల తీసు కెళ్ళడానికే వస్తాను చాలా తొందరలోనే వస్తాను అప్పటివరకు నీ తల జాగ్రత్తగా వుంచు

అవతలివైపు రిసీవరు పెట్టేసినట్టు శబ్దం వినిపించింది

హుఁ! బుసలు కొడుతూ రిసీవరు ఫోన్‌మీద పెట్టింది దీప

ఎవరు? యమపాశమేనా? షా ప్రశ్నించాడు

ఔను మళ్ళీ పాత పాటే పాడుతున్నాడు తల కావాలట అతని బెదిరింపులు భరించలేకుండా వున్నాను ఇంతవరకు తెలిసిగాని తెలియకగాని ఎవరికీ ఏ అపకారం చెయ్యలేదు నేను అత నెవరో ఎందుకు న న్నీ విదంగా హింసిస్తున్నాడో అర్థం కాదు అంది విచారంగా దీప

కోపంతో బూటు కాలు నేలమీద కొట్టాడు తనలో




తానే పళ్ళు పట పట కొరికాడు అంతలోనే తమాయించుకున్నాడు షా మేడమ్! ప్రపంచంలో 99 శాతం నేరాలు స్త్రీ డబ్బు కక్ష – వీటి వలనే జరుగుతాయి వీటిలో కక్ష, స్త్రీల విషయంలో జరిగే అపరాధాల కంటే డబ్బు గురించి జరిగే నేరాలే ఎక్కువ ఔనా? అన్నాడు

అఫ్ కోర్స్

కాని యమపాశమ్ మీ నుండి డబ్బు కోరడంలేదు మీ శరీరాన్ని ఆశించడంలేదు ఇహ పోతే అతను ఎప్పుడో మీవల్ల మోసపోయి యిప్పుడు కక్ష కట్టాడేమోనని అనుమానంగా వుంది

మిస్టర్ షా! ఇంత రాజకీయ జీవితంలో కూడా నేనెప్పుడూ ఎవర్నీ మోసగించలేదు అపరాధం చెయ్యడం నా వృత్తి కాదు అంది చిరు కోపంతో దీప

ఒప్పుకుంటాను అయితే కొన్నికొన్ని నిజాలు అపరాధాలు కాలగర్భంలో కలిసిపోతాయి కాని వాటికి సంబంధించిన చట్టాలు ప్రతీకార జ్వాలలు నిదరపోవు చల్లారవు – క్షణ క్షణానికి దినదినానికి అవి అపరాధిని వేటాడుతూనే వుంటాయి

అంటే నేను అపరాధి ననా మీ ఉద్దేశ్యం?

మీరు అపరాధం చెయ్యకపోవచ్చు మీకు తెలియకుండా మీ వల్ల మరో వ్యక్తికి హాని జరిగి వుండొచ్చు మేడమ్! ఒక్కోసారి మరీ చిన్న విషయం కూడా తీవ్రమైన కక్షకు దారితీస్తుంది

షా యింకా ఏదో అనబోతుండగా హొటల్‌బోయ్ లోపలకు వచ్చాడు రెండు పేపర్ నేప్‌కిన్‌లు యిద్దరికీ యిచ్చి కాఫీ అందించాడు

కాఫీ తాగుతూ నేప్‌కిన్ మీదకు దృష్టిని సారించాడు షా

దానిమీద –

డియర్ షా! 25 సంవత్సరాల క్రితం శ్రీమతి దీపాదేవి ఏం చేస్తుండేదో ఎన్నెన్ని పెళ్ళిళ్ళు చేసుకుందో తెలుసుకోండి

ఇట్లు – పంచశూలమ్ అని వుంది

కుడి బుగ్గమీది పులిపిరికాయను చేత్తో తడుముకున్నాడు ఆ నేప్‌కిన్‌తో చేతులు తుడుచుకున్నాడు పెదవులు ఒత్తుకున్నాడు

నాకు తెలియకుండా నా వల్ల ఎవరికైనా అపకారం జరిగిందంటారా? ప్రశ్నించింది దీప

25 సంవత్సరాల క్రితం అలాంటి సంఘటన ఏదైనా సంభవించిందేమో గుర్తుచేసుకోండి అన్నాడు తాపీగా షా

ఏమిటి మీ రంటున్నది? పాతి కేళ్ళ క్రితం నేను అపకారం చెయ్యడం ఏమిటి? అసలు నా వయసెంతని మీ వుద్దేశ్యం? కోపంతో గబగబా ప్రశ్నించింది దీప

కుర్చీలోంచి లేచాడు షా ఆడవాళ్ళ వయసు చెప్పడం కష్టం అందులోనూ మీ వయసు నిర్ణయించడం మరీ కష్టం ఇరవై ఐదు సంవత్సరాల క్రితం మీ రేదైనా పొరపాటు చేసవుంటే – అది మీకు జ్ఞాపకం వస్తే – మీరు చెప్పదలచుకుంటే ఫోన్‌లో చెప్పండి శ్రీమతి ఎక్స్ వై జెడ్ గారూ! అన్నాడు

తృళ్ళిపడింది దీప ఎవరిని ఉద్దేశించి మీరు శ్రీమతి ఎక్స్ వై జెడ్ అని సంబోధించారు? నేను తప్ప మరో స్త్రీ లేదే యిక్కడ? అంది

ఆమె వైపు చూపుడు వేలు పెట్టాడు నిటారుగా నిలుచున్నాడు సూటిగా ఆమె ముఖంలోకి చూశాడు మిమ్మల్నే మిసెస్ దీపాదేవీ ఎక్స్ వై జెడ్ గారూ! అన్నాడు దృఢ కంఠంతో షా

శ్రీమతిని కాను – కుమారిని ఓ సంవత్సరంలో పెళ్ళి చేసుకుని శ్రీమతిని కాబోతున్నాను

చేసుకోబోయేది ఎన్నో పెళ్ళి?

అతని ప్రశ్న విని రెండు క్షణాలపాటు నిశ్చేష్టురాలైపోయింది అంతలోనే సర్దుకుని ఏదో చెప్పబోయింది ఆమె

అదే సమయంలో మంత్రిగారి పెర్సనల్ సెక్రటరీ ఆ గదిలోకి వచ్చాడు దీపకు నమస్కారం చేశాడు మినిష్టర్‌గారు వస్తున్నారు అన్నాడు హెచ్చరిస్తున్నట్టు

రెడీగా వున్నాను అంటూ కుర్చీలోంచి లేచింది దీప

సెక్రటరీ బైట కెళ్ళిపోయాడు

మిష్టర్ షా! మంత్రిగారిని పరిచయం చేస్తాను రెండు నిముషాలు వుండండి అంది

చిన్న ఉద్యోగిని నేను మంత్రిగారిని పరిచయం చేసుకునేంత గొప్ప పనులేమీ చెయ్యలేదు వస్తా మళ్ళీ కలుద్దాం

మీతో యింకా చాలా విషయాలు మాట్లాడాలి రేపు రాత్రి తొమ్మిది గంటలకు నా ప్లాట్‌కు డిన్నర్‌కు రండి

వస్తాను డిన్నర్‌కి కాదు – మీరు చెప్పబోయేది వినడానికి వస్తాను

నా ప్లాటు తెలుసా?

తెలుసు సంజీవనగర్‌లో – సరోవర్ అపార్టుమెంట్స్‌లో వుంది రేపు రాత్రి సరిగ్గా తొమ్మిది గంటలకు మీ ప్లాట్‌లో వుంటాను అని ఆమె సమాధానానికి ఎదురు చూడకుండా ఆ గదిలోంచి బయలుదేరాడు షా

మంత్రిగారి సొంత ప్రభుత్వం తాలూకు సొంత నౌకర్లు – పెళ్ళివారి సారె వూరేగింపులా బీరుకేసులు విస్కీ బాటిల్సు నల్కు చీరలు పూల మాలలు పళ్ళ బుట్టలు పులావ్ పాకెట్లు పట్టుకుని ఎదురు వచ్చారు – షాకు!!!

వారితో పాటు ఓ యువతి వచ్చింది

ఆమె ఊర్వశి!!!

33

ఫోన్ మీద నుండి రిసీవరు అందుకున్నాడు మోహన్ తన తండ్రి పర్సనల్ నెంబర్‌కి డయిల్‌చేశాడు హలో! అన్నాడు

హలో! జయరాజ్ స్పీకింగ్ అవతలి నుండి తండ్రి కంఠం నీరసంగా వినిపించింది

హలో డాడీ! మోహన్ని మాట్లాడుతున్నాను

మోహన్!

ఎ స్ డాడీ – నేనే

ఎలా వున్నావ్?

బాగున్నాను డాడీ!


ఎక్కడి నుండి మాట్లాడుతున్నావ్?

డార్జిలింగ్ నుండి

అంత దూరం ఎందు కెళ్ళావ్ మోహన్?

మీకు తెలియంది ఏముంది? ఒక్కో సంఘటన మనిషిని దూరంగా విసిరేస్తుంది అన్నాడు మోహన్ రుద్ధ కంఠంతో

నాకు తెలుసు నీ బాధ నాకు తెలుసు మోహన్!





ముఖారవిందంమీద మచ్చ!

బ్రిటిష్ గవర్నమెంటు పునాదులు కదిలేలాంటి ప్రాచుర్యం సంపాదించిన "కాల్ గాల్" "పామెల్లా" పబ్లిసిటీ స్టంట్‌లో భాగంగా 'బాలి' ద్వీపంలో దాక్కొంది. అక్కడ మోటారు బైక్ వెనుక సీటుమీదనుంచి పడిపోయింది. అందమైన మొహంమీద యిలా గాయాలై పోయాయి. ప్లాస్టిక్ సర్జరీ చేయించుకుంటున్నది. డైలీ మెయిల్ (లండన్)లో యిప్పుడామె "కథ"లు చెబుతూంది!

కాని డార్జిలింగ్ ఎందు కెళ్ళావ్?"

"నిజం చెప్పనా డాడీ?"

"నువ్వెప్పుడూ అబద్ధం చెప్పలేదు మోహన్! ఇప్పుడు కూడా నిజమే చెప్పు."

"డాడీ! మన బంగ్లా నుండి టొయోటాలో బయలుదేరాను. కల్యాణ మంటపానికి రెండు వీధులు ముందు ఆగాను. కాలి నడకతో పెళ్ళిపందిరి సమీపానికి చేరుకున్నాను.... అదే సమయంలో ఓ కానిస్టేబుల్ మారుతీకారులో మీనాక్షిని తీసుకువచ్చాడు. దూరం నుండే ఆమెను చూశాను. మీ మాటలన్నీ విన్నాను..... మీనాక్షి గుడ్డిదైపోయింది. ఆమె హృదయానికి ఏదో పెద్ద షాక్ తగిలింది. మాట్లాడే శక్తిని కూడా కోల్పోయింది. మర బొమ్మలా నిలుచుంది. పరిస్థితిని అర్థంచేసుకున్నాను. డాడీ! నా తల బద్దలైపోయింది. గుండె పగిలిపోయింది. పరుగెత్తుకుంటూ వచ్చి, మీనాక్షిని కౌగలించుకుని, భోరున ఏడవా లనిపించింది..... కాని..... కాని అప్పటికే మీ రంతా దుఃఖంలో మునిగివున్నారు. నా బాధ, క్షోభ చూస్తే, మీ అందరి గుండెలు ఆగిపోతాయి. నా ఆక్రందన వింటే మీనాక్షి ప్రాణాల్ని విడిచి పెడుతుంది. అందుకే మీ దగ్గరకు రాలేదు. నన్ను నేను సముదాయపరచుకున్నాను. గుండె నిబ్బరం చేసుకున్నాను. మొండి ధైర్యంతో వెనక్కి తిరిగాను. టొయోటాని ఓ చెరువులోకి తోసేశాను. కాశ్మీర్ వెళ్ళాను. అక్కడి నుండి డార్జిలింగ్ చేరుకున్నాను. మనసును స్థిమితపరచుకున్నాను."

"నాకు తెలుసు మోహన్! నువ్వు ఎక్కడో సురక్షితంగా వుంటావని నాకు తెలుసు. నా కంటే తెలివైనవాడివి నువ్వు. జరిగిన దుర్ఘటనలు మరచిపో. ఇప్పుడు ఏం చెయ్యాలనుకుంటున్నావో చెప్పు."

"మీనాక్షికి రెండు కళ్ళూ పోయాయి కదూ?

"ఔను. ఎవరో ఆమె గుడ్లు పీకేశారు."

"ఆమె గుడ్డిదైపోయింది. అంతే కదూ?"

"సో సారీ మోహన్."

"డోంట్ వర్రీ డాడీ. మీనాక్షిని నేను పెళ్ళిచేసుకుంటాను."

"ఏమన్నావ్?" నమ్మలేనట్టు – అవతలి నుండి ప్రశ్నించాడు జయరాజ్.

"నే నంటే ప్రాణం మీనాక్షికి. ఆమె అంటే నా కిష్టం. ఇద్దరం ప్రేమించుకున్నాము. పెళ్ళి చేసుకుంటాము. వెంటనే మరో ముహూర్తం పెట్టించండి."

"గుడ్డి పిల్లను పెళ్ళిచేసుకుంటావా?" రెట్టించాడు జయరాజ్!

"మీకు అభ్యంతరమా?"

"లేదు. నీ నిశ్చయాన్ని విని ఎంతో ఆనందిస్తున్నాను. గురూజీది, నాది ఒకే గుండె, ఒకే ప్రాణం. నా గుండె ఆగిపోతే అతనూ చనిపోతాడు. అతని ప్రాణం పోతే నేనూ మరణిస్తాను. జరిగిన దుర్ఘటనవల్ల యిప్పటికే మానసికంగా యిద్దరం చచ్చిపోయాం. మీనాక్షిని నువ్వు పెళ్ళి చేసుకుంటే మా యిద్దరికీ పునర్జన్మను యిచ్చినవాడి వవుతావు."

"మీ యిద్దరి స్నేహ బంధాలు, తదితర వ్యాపార సంబంధాలు ఎక్కువగా తెలియవు నాకు. కాని డాడీ! గుడ్డిదైనా, మూగదైనా మీనాక్షిని పెళ్ళిచేసుకోవాలని దృఢంగా నిశ్చయించుకున్నాను. నా నిర్ణయంలో మార్పులేదు. ఉండబోదు."

"నీ నిశ్చయాన్ని అభినందిస్తున్నాను మోహన్! నువ్వు నా కొడుకువని చెప్పుకోడానికి గర్వపడుతున్నాను."

"మమ్మీనొకసారి పిలవండి."

"మీ అమ్మ నీ కోసం బెంగపెట్టుకుంది."

"నాకు తెలుసు. రిసీవరు మమ్మీ కివ్వండి. ఒక్క మాటతో బెంగ పోగొడతాను" అన్నాడు దృఢ కంఠస్వరంతో మోహన్.

"ఒన్ సెకండ్" అన్నాడు అవతల నుండి జయరాజ్.

రిసీవరు పట్టుకుని ఎదురు చూపులు చూస్తూ నిలుచున్నాడు మోహన్. కాని అవతలి నుండి రెండు నిముషాల వరకు శబ్దం రాలేదు. క్షణ క్షణానికి కంగారు పడుతున్నాడు. చెమటలు పడుతోన్నాయి. నెమ్మదిగా కాళ్ళూ, చేతులు ఒణకసాగాయి.

మూడో నిముషం గడిచింది. మృత్యువు తరుము కొస్తున్నట్టు అటూ యిటూ చూశాడు మోహన్.

ఇంతలో "మోహన్! ఎక్కడున్నావ్ నాయనా? వెంటనే రా బాబూ! నిన్ను చూడకుండా ఒక్క క్షణం కూడా బ్రతకలేను" అన్న పరిమళ మాటలు అస్పష్టంగా వినిపించాయి.

"మమ్మీ! కంగారుపడవద్దు. క్షేమంగా వున్నాను

నేను అతి త్వరలో వచ్చేస్తాను కాని ఓ అనుమానం పీడిస్తోంది నన్ను

ఏమిటది?

నీ కొడుకునేనా నేను?

ఔను

నువ్వు నన్ను కన్న తల్లివేనా?

ఔను ఔను నువ్వు నా కొడుకివి కాదని ఎవరన్నా అన్నారా?

చిన్నగా నవ్వాడు మోహన్ ఎవరి కుంటుంది మమ్మీ – నేను నీ కొడుకుని కాదనే ధైర్యం? నువ్వు నన్ను కన్నతల్లివి డాడీ నా తండ్రి అన్నాడు

ఎస్ అంది పరిమళ

కాని మమ్మీ! డాడీకీ నాకు వున్న ధైర్యంలో నీకు లక్షో వంతు కూడా లేదు రెండు రోజులు కనిపించకపోయేసరికి నా కోసం బెంగపెట్టుకుని కలవరిస్తున్నావట! నిజమేనా?

ఎవరు చెప్పారు?

చాలామంది చప్పారు కాని వాళ్ళ మాటలు నమ్మలేదు నేను నువ్వు చెప్పు ఆరోగ్యంగా ఆనందంగా వున్నావా? సూటిగా ప్రశ్నించాడు మోహన్

ఆరోగ్యంగానే వున్నాను కాని నీ పెళ్ళి మధ్యలో ఆగిపోయింది ఆనందంగా ఎలా వుండగలను? బాధతో ఆవేదనతో అవతల నుండి ఎదురు ప్రశ్న వేసింది పరిమళ

నువ్వు ఆశీర్వదిస్తే నా పెళ్ళి జరిగిపోతుంది మమ్మీ!

ఎవరితో?

మీనాతోనే!

ఆ గుడ్డిపిల్లను పెళ్ళి చేసుకుంటావా?

నీకు యిష్టమయితేనే

నాకేకాదు మీ డాడీకి కూడా యిష్టమే మోహన్!

కొన్ని క్షణాలపాటు మౌనంగా వుండిపోయాడు మోహన్ అటూ యిటూ చూశాడు ఈ మాట మనస్ఫూర్తిగానే చెబుతున్నావా? అని అడిగాడు

ఔను మీనాక్షి గుడ్డిదే కాదు – కుంటి దయినా నువ్వు ఆ అమ్మాయిని వివాహం చేసుకోవడం మాకు చాలా సంతోషం

మీ సంతోషమే నా సంతోషం వెంటనే మరో ముహూర్తం పెట్టించండి మొదటిసారి కంటే గ్రాండ్‌గా ఏర్పాట్లు చెయ్యండి మీనాక్షిని పెళ్ళిచేసుకుంటాను దేశ-విదేశాల్లో వున్న ఐ స్పెషలిస్టులకు చూపిస్తాను ఆమెకు కళ్ళు పెట్టిస్తాను చూపు వచ్చేటట్లు చేస్తాను ఆ తర్వాత తిరిగివచ్చి మీ అందరి ఆశీర్వాదాలు పొందుతాను ఆవేశంగా అన్నాడు మోహన్

అతను ఆనందంగానే చెబుతున్నాడనుకుంది పరిమళ ఎంత చల్లటి మాట చెప్పావ్ బాబూ! ప్రాణం లేచివచ్చినట్లుంది నాకు ఇహ ఏ చీకూ – చింతా లేకుండా నిశ్చింతగా వుంటాను అంది

ఆల్‌రైట్ మమ్మీ! పెళ్ళి ముహూర్తం నిశ్చయించండి మళ్ళీ రెండు మూడు రోజుల్లో ఫోన్ చేస్తాను బై బై అని రిసీవరు ఫోన్‌మీద పెట్టేశాడు మోహన్

మరుక్షణంలోనే –

పక్కగదిలోంచి అక్కడికి వచ్చాడు పంచశూలమ్ గుప్‌గుప్‌మని పైప్ పీలుస్తూ మోహన్ భుజం తట్టాడు గుడ్ బాయ్! అన్నాడు హుందాగా


గాలిలో పెట్టిన దీపంలా కంపించిపోయాడు మోహన్

మీ అమ్మ తెలివైనది ఆ తెలివితేటలు నీలో కూడా వున్నాయి తు చ తప్పకుండా నేను చెప్పినట్లు మాట్లాడావు అభినందిస్తున్నాను

కొద్దిగా తలెత్తి పంచశూలమ్ ముఖంలోకి చూశాడు మోహన్ బ్రహ్మరాక్షసుని చూసినట్లు భయపడ్డాడు ఆపాదమస్తకం కంపిస్తూ పక్కగదిలోకి పరుగెత్తాడు!

ఎర్రపైప్ పీలుస్తూ పకపకా నవ్వాడు – విజయగర్వంతో పంచశూలమ్!!!

(ఇంకా వుంది)



సెంటిమెంట్... నీ విలువెంత?

మంద్రవాడ శ్రీలలిత

నిద్రలో ఒక్కసారి ఉలిక్కిపడి లేచింది మాధవి వళ్ళంతా చెమటల్లో, ఊపిరాడనట్టుంది

దాహంగా ఉంది లేచి కూజాలోంచి నీళ్ళు గ్లాసులోకి వంపుతోంది అప్పుడే మెలుకువ వచ్చింది శ్రీదర్‌కి మాధవి వైపు చూసి నిట్టూర్చాడు ఇదే వరస వారం పది రోజుల్నించి మనసులో ఏదో మదనపడుతోంది పట్టి మనిషి అయినా తను ఇంత బాధపడేవాడు కాదేమో! ఈ మధ్య మరీ సన్నబడిపోయి ఉట్టి కడుపే కనిపిస్తోంది

ఎనిమిదో నెల వచ్చేసింది త్వరగా రోజులు గడిచిపోతే బావుండు ఏదో ఆలోచన మొదటిసారి చాలా కష్టపడింది అయితేనేం పండంటి మొగబిడ్డ ఆ కష్టాన్ని మరిపించాడు

ప్రక్కనే రజాయి క్రింద పడుకున్న చిన్ని' జుట్టు నిమురుతూ ఆలో చిస్తున్నాడు శ్రీధర్

"మధూ !' మళ్ళీ ఉలిక్కిపడుతుందేమోనని మెల్లగా పిలిచాడు కళ్ళు మెల్లగా విప్పింది సన్నటి నీటి పొరతో, భారంగా ఉన్నాయి ఒక్కసారి గుండెల్లోంచి దుఃఖం ఉబికింది శ్రీధర్‌కి ఆమె తలని మెల్లగా, ప్రేమగా రెండు చేతుల్లో పట్టుకుని వళ్ళో పెట్టుకున్నాడు కళ్ళెత్తి చూసింది అతని కళ్ళలోకి హృదయాంతరాళాల్లో ఏదో బాధ కదులుతోంది కానీ పెదవులు మౌనంగా ఉన్నాయి

"మాధవి మన పెళ్ళయి ఇప్పటికి ఆరేళ్ళవుతోంది ఏనాడన్నా నిన్ను బాధపెట్టానా? నువ్వు నన్నిలా బాధపెట్టడం సబబేనా?' ఆప్యాయతకి మారు పేరులా ఉంది అతని గొంతు కదిలిపోయింది మాధవి 'నా మౌనం మీకు బాధ కల్గిస్తే, నా మాటలు ఇంకెలాంటి ఉద్వేగాన్ని కల్గిస్తాయో మీలో !' లోపలనుకుంది బాధగా మెల్లగా అతని చెయ్యి పట్టుకుని, పొట్ట మీద ఆనించుకుంది ఈ లోకంతో అసలు సంబంధం లేకుండా అశుభం శుభం తెలియని ఈ చిన్నారి రాగద్వేషాలు కక్షలు కార్పణ్యాల మధ్య కొట్టుమిట్టాడే ఒక మనిషి చావుకి ఎలా బాధ్యత వహిస్తుందండీ ?!'' క్షణం సేపు భయం వేసింది

శ్రీధర్‌కి ఉన్మాద స్థితి లేదు కదా అని? ఏంటి ఆ ప్రశ్న?'

'మధూ నువ్వు స్పష్టంగా చెప్పాలి" అన్నాడు లాలనగా ఆమె చెంప నిమురుతూ మళ్ళీ ఆ ప్రశ్ననే తిప్పి తిప్పి అడిగింది రెండుసార్లు ఆశ్చర్యపోతున్నాడు శ్రీధర్ స్వతహాగా మితభాషి ఆమె కానీ ఇలా అర్ధంలేని మాటలు ఎప్పుడూ మాట్లాడలేదు

"నువ్వు ఇలాంటి ప్రశ్న అడిగావంటే ఎవరో ఏదో విష బీజాన్ని నీలో నాటారని అనుమానమొస్తోంది మాధవి పెకిలేసెయ్యి అలాంటిదేదైనా ఉంటే లేకపోతే అదే నిన్ను మింగేసేంతగా ఎదిగిపోతుంది నీ ఈ స్థితికి కారణం ఏమిటి? కారకులు ఎవరు? ' ఆవేశం ఆవేదన పోటీగా ధ్వనిస్తున్నాయి అతని గొంతులో

"ఏమండీ" బేలగా అతనికి అతుక్కుపోయింది ఆనకట్ట తెగిపోయింది మాటల ప్రవాహం వేగంగా అతని గుండెల్ని తాకుతోంది

* * *

ఆ రోజు వరలక్ష్మీవ్రతం ఎర్రని పట్టు చీర, ఎర్రటి గాజులు, చేతికి పచ్చటి తోరం, తలనిండా పూలు 'పూర్ణ గర్భిణికి పుట్టెడు అందం' అని మరీ ఎంత కాంతి కనిపిస్తోంది మాధవిలో పసుపు రాసిన పచ్చని పాదాలకు, ఆ వెండి మట్టెలు, సన్నని అందెలు ఎంత అందాన్నిచ్చాయో భారంగా ఆమె వేస్తున్న ప్రతి అడుగు ఆమెకు అలాంటి అందాన్నిస్తోంది ముత్తైదువులందరికీ చిరునవ్వుతో పసుపు, కుంకుమ, పూలు అందిస్తోంది

' ఎంతైనా మాధవిలో ఉన్నది అణుకువైన అందం రెండూ కలిసి ఉండటం కష్టం కదూ ?' ఎవరో అన్నారు గాలి వాటంగా వినిపిస్తున్నాయి మాటలు

నెలలు ముదిరాయట కదూ! !'

అవునట!"

"మొదటిసారి వాళ్ళ నాన్నగారు పోయారు, ఈసారి వంతు ఎవరిదో ! కినుక్కున నవ్వు "కడుపులో పెరుగుతోంది చిన్న నోరైనా పెద్దవాళ్ళనే మింగేస్తుంది ఒకోసారి అలాంటివాళ్ళు పుట్టి పెరిగాక ఇంక ఎలాంటి పన్లు చేస్తారో !

ఇంక మాటలు వినిపించటం లేదు మాధవికి, తన గుండె ఆర్తనాదం తప్ప అడుగు వేస్తే ప్రాణం పోతుందేమో అన్నంత అలసట స్తంభించిపోయింది అలానే ఆమె విన్న మాటలు పదునుగా గుండెల్లోకి దిగిపోయాయి

"తల్లి అందించనిదే గాలిని కూడా పీల్చలేని చిన్నారి ప్రాణం మీద అంతటి అపవాదా?! లేకపోతే ప్రాణం అందించిన తన మీదేనా?" చేతిలో ఉన్న పన్నీరు బుడ్డి ప్రక్కనే ఉన్న బల్ల మీద పెట్టింది చేతి వణుకు స్పష్టంగా కనిపిస్తోంది ఇంక నిలబడటం సాధ్యం కాలేదు పరుగులాంటి నడకతో తన గదిలోకి వెళ్ళిపోయింది

చుట్టూ బొమ్మల్ని పేర్చుకుని తన ఆటల్లో మునిగి వున్నాడు చిన్న!

" వాళ్ళు పుట్టి పెరిగాక ఇంకెలాంటి పన్లు చేస్తారో !" వాడి బాణాల్లాంటి మాటలు

అలా గదిలోకి దూసుకొచ్చిన అమ్మని అమాయకంగా, ప్రశ్నార్ధకంగా కళ్ళు టపటపలాడిస్తూ చూస్తున్నాడు ఒక్క ఉదుటున వెళ్ళి వాణ్ణి గుండెలకదుముకుంది

'ఇన్నాళ్ళూ మా నాన్నలాంటి ఉన్నతమైన మనిషికి మనవడిగా పుట్టావని సంతోషించానురా చిన్నా, ఈనాడు నీ గొప్పతనం మరీ పెంచేసారీ మనుషులు ఆయన్నీ లోకం నించి నీ రాకే బయటకు పంపించేసిందట అదే నిజమైతే నేనూ, మీ నాన్నేరా బాధ్యులం నీకు ఎలాంటి మలినం లేదురా ", మాట్లాడుతూనే గబగబా సొరుగులోని ఆల్బం తీసింది "ఇదిగోరా మీ తాతగారు మమ్మల్నందరినీ క్షమించండి అని అడగరా మీ రక్తం పంచుకుని పుట్టాను కానీ మీ ఆయుషు తెంపేసి మాత్రం కాదని చెప్పరా !" వెక్కి వెక్కి ఏడుస్తోంది ఏమీ అర్ధం కాని ఆ మూడేళ్ళ చిన్నారి అమ్మ చేతులు తప్పించుకుని నాన్న దగ్గరకు పరిగెత్తాడు

శ్రీధర్ గదిలోకి వచ్చేసరికి, ఫోటో ఆల్బం మొహం మీద కప్పుకుని కుర్చీలో కూర్చుని ఉంది మాధవి ఆల్బం తీసేసాడు ఆత్రుతగా కళ్ళ నిండా తీర్చిదిద్దిన కాటుక కన్నీళ్ళతో బయటకు కారిపోయింది పెదవులు అదురుతున్నాయి

మధూ ఏంటి కణ్ణా ఇది?!" ఆమెను ముద్దుగా కణ్ణా అని పిలవటం అలవాటు

ఏమీ సమాధానం లేదు ఆ మౌనం అలాగే ఉండిపోయింది ఆ పెదవుల మీద ఇన్నాళ్ళూ-


* * * * * * *

మెల్లగా ఆమె తల నిమురుతూ 'ఎంత అమాయకురాలివి మధూ! మానవత్వం లోపించిన వాళ్ళు మాట్లాడిన మాటల్లో నిజం ఎంతుంటుందో, అది అసలు మనకు వర్తిస్తుందో లేదో కూడా అర్ధం చేసుకోలేక పోతున్నావు నీకు నీ బేలతనమే శత్రువైపోయింది వెర్రి మొర్రి ఆలోచన్లు పెట్టుకుని ఆరోగ్యం ఇంకా పాడు చేసుకోకు చిన్నాతో అస్సలు అలా మాట్లాడకు తెల్లని కాగితంలాంటి వాడి మెదడు మీద నల్లని మరకల్లా అంటుకు పోతాయి ఆ మాటలు తరువాత పశ్చాత్తాపానికి అవకాశం ఉండదు!" సుతి మెత్తగా కోప్పడుతూ ఆమెను దగ్గరకు లాక్కున్నాడు లాలనగా

'మన పిల్లల్నిద్దరినీ మంచి డాక్టర్లు చేద్దాం మనుషుల్ని మృత్యుముఖం నుండి బయటపడే శక్తి డాక్టర్లకుంటుంది' మానసికంగా ఆమెలో జరుగుతున్న సంక్షోభానికి ఉపశమనం అందించే లాంటి మాటలు

కానీ ఆ మాటలు మాధవి మీద ఏమీ ప్రబావం చూపలేదని చెప్పాయి బారంగా గడిచిన నెల రోజులు చాలా నిర్లిప్తంగా గడుపుతోంది ప్రతి క్షణం పాలిపోయిన ఆమె ముఖం చూస్తుంటే చాలా దిగులుగా ఉండేది శ్రీదర్‌కి డాక్టర్ సరళ చాలా అనునయంగా చెప్పింది మాధవికి– "తల్లి మానసిక స్థితి పైన బిడ్డ పెరుగుదల ఆధారపడి వుంటుంది. ఆహ్లాదకరమైన, ఆనందకరమైన విషయాల గురించి ఆలోచించమని " ఊహు అదేమి చేస్తున్నట్లే లేదు మాధవి మధనపడిపోతోంది శ్రీధర్‌కి అసహనం పెరిగిపోతోంది ఏమీ చెయ్యలేని నిస్సహాయతతో

డాక్టర్ సరళ మాధవికి స్కాన్ చేసి, బిడ్డ పెరుగుదల అంతా సరిగా ఉందని, ఆడపిల్లగా రూపుదిద్దుకుందని చెప్పిన రోజున శ్రీధర్ ఆనందానికి అవధులు లేవు మాధవిని కబుర్లతో తీపి ముద్దులతో ముంచెత్తాడు. "సుచరిత" అని చిన్నగా మాధవి పొట్ట మీద వేలితో రాశాడు





శతృఘన్‌సిన్హా నీతులు

మత్తు పదార్థాల సేవనం నేడు సర్వసాధారణమై పోయిన విషయం తెలిసిందే కాని పిల్లలు వీటికి లోనుకావడం తల్లిదండ్రుల నిర్లక్ష్యం వల్లే నంటాడు శతృఘన్‌సిన్హా పొగ త్రాగే అలవాటున్న తాను దాన్ని వదిలించుకోవాలనుకున్నాడట అంతే పొగ త్రాగడం మానేసాడు అది వదిలేసిన తర్వాతే యిన్నాళ్ళూ తాను చేసిన తప్పేమిటో తెలిసి వచ్చిందట అప్పుడప్పుడు 'మందు' పుచ్చుకొనే అలవాటున్న తాను దీనివల్ల ఏమాత్రం యిబ్బంది పడటం లేదట కాని ఈ అలవాటు మటుకు మానటం కష్టమంటున్నాడు సిగరెట్లు మానేసిన వాడు యిదెందుకు మానలేడు? అందులోనే వుంది ఆనందం మరి! ఈ అలవాటుకు కారణం తల్లిదండ్రులు పిల్లల పట్ల చూపే నిర్లక్ష్యమే కారణం అంటాడు శతృఘన్‌సిన్హా మరి నిజంగా మత్తు పదార్థాలకి అలవాటు పడిన వారి పట్ల జాలిత అన్నాడో లేక యాక్టింగో తెలీదంటున్నారు అనేక మంది నీతులు చెప్పే ముందు ఆచరించి చూపమన్నాడట గాంధీగారు! మరి 'అది' పుచ్చుకొని తాను చేసిన తప్పులు ఎదుటి వారి మీదకు నెట్టడం ఎంతవరకు సమంజసం?!

"త్వరగా బయటకు రా ఇట్లు మీ డాడీ!" ఆ చక్కిలి గింతలలో మనసులోని ఆనందపు జల్లులలో కిలకిల్లాడిపోతోంది మాధవి "థాంక్ గాడ్!" మనసులోనే దణ్ణం పెట్టుకుంటున్నాడు శ్రీధర్

అప్పుడు మ్రోగింది టెలిఫోన్ హాల్లో మాధవి గుండె దడదడలాడింది శ్రీధర్ లేచి వెళ్ళాడు మాధవి చెవులు రిక్కించి వింటోంది రాత్రివేళ ఫోన్ వస్తేనే భయం మాటలు సరిగా వినిపించటం లేదు ట్రంకాల్ అని గ్రహించగలిగింది మెల్లగా లేచి వెళ్ళి గుమ్మం దగ్గర నించుంది

"అమ్మా నువ్వేమి భయపడకు నేనక్కడికి వస్తున్నాను నాన్నగారికి ఏమీ అవదు ఓదార్పుగా ఇంకా ఏదో చెప్తున్నాడు ఆ మాటలు విన్న మాధవికి చలి జ్వరంలా వచ్చేసింది

"ఈసారి ఎవరి వంతో ' ఆ కంఠం గదిలో ప్రతిధ్వనిస్తోంది చెమటలు పోసేస్తున్నాయి నడుంలో సన్నటి నొప్పి కడుపులో బిడ్డ ఎంతో బలంగా, వేగంగా తిరిగిపోతున్నట్టుంది ఫోన్ పెట్టేసిన శ్రీదర్ తనని దోషిలాగ చూస్తున్నట్టు అనిపించింది తల వంచేసుకుంది బారంగా

మెల్లగా దగ్గరకు వచ్చి భుజం మీద చెయ్యి వేసాడు శ్రీధర్ ఏం భయంలేదు మాధవి కొంచెం గుండె నెప్పి వస్తే హాస్పిటల్‌కి తీసుకెళ్ళారట " ఇంకా ఏదో చెప్తూనే ఉన్నాడు, మాధవి అలానే అతని భుజం మీదగా క్రిందకి వాలిపోయింది ఆమె భుజాలు పట్టుకు నిలబెడదామనుకున్నాడు నిస్సత్తువగా వేలాడిపోతోంది మంచు ముక్కలా ఉంది శరీరం "కణ్ణా ఇలా మంచం మీద పడుకో డాక్టర్‌కి ఫోన్ చేస్తాను" ఆదుర్దాగా, ఆర్తిగా ఆమెను పొదవి పట్టుకున్నాడు అసలే అనుమానాల మధ్య అలిసిన హృదయానికి ట్రంకాల్ అందించిన వార్త ఎంత బలమైన ఘాతమో!

"ఏమంది మావయ్యగారు?" ఇంక మాట్లాడలేక కళ్ళతో దీనంగా అర్థిస్తోంది. హాస్పిటల్‌లో చేర్చటమేనా మరెలాంటి వార్త లేదు కదా అని

"స్టాప్ యువర్ ఫూలిష్‌నెస్ మాధవి నాన్నగారికి ఏమీ జరగలేదు నీ మెదడు కళ్ళెం లేని గుర్రంలా పరిగెడుతోంది నువ్వనుకుంటున్నట్టు నీ వల్లగానీ, నీ బిడ్డల వల్లగానీ ఎవరికీ ఏమీ రాదు అలా వాళ్ళ జన్మలకు నేరం ఆపాదించటమే అసలు నేరం తల్లిగా, అలా మాట్లాడిన వాళ్ళని ఒక చెంప దెబ్బ కొట్టక అదే నువ్వు పట్టుకుంటావా ?'

ఏదో చెపుతున్నాడు కానీ కన్విన్స్ చేస్తూ మాత్రం కాదు ఆ వెర్రి చూపు, ధోరణి అసలు పోలేదు మాధవికి

'వచ్చేస్తోందండీ బేబీ నెత్తిన కళంకాన్ని మోయటానికి, అబ్బా

బాధతో కంఠం వణుకుతోంది మాధవికి

గబగబా డాక్టర్‌కి ఫోన్ చేసాడు శ్రీధర్

డాక్టర్ సరళ, ప్లీజ్ త్వరగా రండి మాధవి చాలా బాధపడుతోంది హాస్పిటల్‌లో ఎడ్మిట్ చెయ్యాల్సిన అవసరం ఉందనుకుంటే ఆమెను కదుపుతాను డాక్టర్ లేకపోతే ఒక సెడెటివ్ ఇచ్చి ముందు తనని కామ్‌డౌన్ చెయ్యాలి డాక్టర్ ప్లీజ్, దయచేసి ఇంటికి రండి " ఇంక మాటలు పొడిగించకుండా ఫోన్ పెట్టేసి మాధవి దగ్గరకు వెళ్ళాడు శ్రీధర్

శిలలా అలానే కూర్చునుంది మాధవి ఎంతో భయంగా ఉంది శ్రీధర్‌కి భ్రమో ఏమో ఎడమ కన్ను అదురుతున్నట్టుంది చేత్తో ఆ కన్ను మూసుకుంటూ!

'భగవంతుడా! మా ఇద్దరి అన్యోన్యత మీద ఎవరి దృష్టి పడిందో? మధుకి ఏమీ జరగకుండా కాపాడు నా జీవిత భాగస్వామి అయిన ఆమెను నా ఆయుష్షులోనూ భాగస్వామిని చెయ్యి ! అలా ప్రార్థనలో బలం కూడదీసుకుంటున్నాడు శ్రీధర్, డాక్టర్ సరళ కాలింగ్‌బెల్ కొట్టింది

లోపలికొస్తూనే బ్రిస్క్‌గా పనిలోకి దిగిపోయింది ఆమె పల్స్ చూసి, అనుమానంగా శ్రీధర్ వైపు చూసింది

"పల్స్ చాలా రాపిడ్‌గా ఉంది ఏ విషయం మీద అంత ఎక్సైట్ అయ్యారో మీ మిసెస్‌కుమీకు తెలిసే ఉంటుంది" శ్రీధర్‌కు, ఆమెకి ఏదో ఘర్షణ జరిగుంటుందని అనుమానంతో

"నన్ను రమ్మన్నది మాత్రం చాలా ప్రాప్ప్‌గా చేసారు లేబర్ స్టార్ట్ అయింది నర్సింగ్‌హోమ్‌కి షిఫ్ట్ చేద్దాం జాగ్రత్తగా ఇమ్మీడియట్ ఎటెంషన్ కావాలి ఆమెకి"

ఆ ఆఖరు వాక్యం అతని నవనాడులు కృంగదీసింది మరమనిషిలాగా, షెడ్డులోంచి కారు బయటకు తీసాడు గబగబా ఇంటిలోకి వచ్చి మాధవిని జాగ్రత్తగా పొదవి పట్టుకుని, కారులో కూర్చోపెట్టాడు

"ప్లీజ్ డాక్టర్ " ఆమెకి తలుపు తెరిచి పట్టుకున్నాడు డాక్టర్ సరళ కూర్చున్నాక తలుపు వేసి, డ్రైవింగ్ సీటులో కూర్చుని స్టార్ట్ చెయ్యబోయాడు గదిలో ఒకడే పడుకున్న చిన్న గుర్తొచ్చాడు "వన్ మినిట్ డాక్టర్ " అంటూ లోపలికి పరుగెత్తాడు హాల్లో పడుకున్న ఆయా దగ్గరకెళ్ళి 'ఆయా' 'ఆయా మెల్లిగా తట్టి లేపాడు

'ఏం బాబు!" అంది

"అమ్మగార్ని హాస్పిటల్‌కి తీసుకెళుతున్నాను చిన్న ఒక్కడే పడుకున్నాడు లేచాడంటే భయపడ్తాడు నువ్వు ఆ గదిలోనే పడుకో లోపల తలుపులేసుకో "

గబగబా చెప్పేసి బయటికొచ్చి కార్ స్టార్ట్ చేసాడు ఎదురు చూడని పరిణామాల్ని మనిషి తట్టుకోవటం చాలా కష్టం అతని గుండె వెయ్యి రెట్లు వేగంగా కొట్టుకుంటున్నట్టనిపించింది మాదవి కోసం అతని మనసు విలవిల్లాడిపోతోంది.

"అక్కడ అమ్మ ఒకత్తే నాన్నగారి కోసం ఇలానే బాధపడుతోందేమో?! అసలెందుకీ బంధాలు " బాధలో వైరాగ్యం వచ్చేసినట్టుంది ఆలోచన్ని పక్కకి జరిపేసాడు నర్సింగ్‌హోమ్ దగ్గర

పడుతోంటే

అవసరమైతే సిజేరియన్ సెక్షన్‌లో డెలివరీ చేస్తాను మిస్టర్ శ్రీధర్ చెప్పింది డాక్టర్ సరళ

అశనిపాతం వచ్చినట్టుంది లేబర్ వార్డ్ బయట కారిడార్‌లో ఉన్న బల్ల మీద కూర్చున్నాడు

ఇంత అస్తవ్యస్తంగా తోసుకు రావటం ఏమిటి ఒక పసికందు పుట్టబోయే తీయటి క్షణం? కళ్ళు మూసుక్కూర్చున్నాడు

అలా ఎంతసేపు కూర్చున్నాడో అతనికే తెలియదు నర్సొచ్చి డాక్టర్ పిలుస్తున్నారు మిమ్మల్ని అంది రూమ్ వైపు చూపిస్తూ

గబగబా లేచి వెళ్ళాడు రూమ్‌లోకి రండి శ్రీధర్ !

ఎలా ఉంది డాక్టర్ మాధవి? గుండెలోని ఆదుర్దా దాచలేకపోయాడు

నార్మల్ డెలివరీ అయిపోతుంది కానీ ఆమె కొంచెం కూడా కో-ఆపరేట్ చెయ్యటంలేదు అంత డిప్రెసివ్‌గా ఉంటే చాలా కష్టం పల్స్ చాలా తగ్గిపోయింది ఇప్పుడు బి పి కూడా చాలా ఫ్లక్చుయేట్ అవుతోంది మీరు ఆవిడ్ని కొంచెం కన్విన్స్ చెయ్యాలి డెలివరీ అయినా ఏమీ భయంలేదు కానీ ఆవిడ ... నే మీరు కొంచెం హెల్ప్ చెయ్యాలి ... !

నేనేం చెయ్యగలను డాక్టర్ నిస్సహాయంగా అనేశాడు శ్రీధర్

ఆమె మనసులో ఏదో బాధపడుతోంది ఏ విషయం మీద అన్నది మీకన్నా ఇంకెవరికీ తెలియదు ఇంకా ఏదో చెప్తానే ఉంది డాక్టర్ సరళ

తక్కున తోచింది ఆలోచన శ్రీధర్‌కి ఎస్ డాక్టర్ ఐ విల్ హెల్ప్ హర్ బై ప్లేయింగ్ ఆన్ హర్ సెంటిమెంట్స్

* * *

మాధవి ప్రక్కనే కూర్చున్నాడు వెళ్ళి శ్రీధర్

నేను చచ్చిపోతానండీ అంటోంది ఏదో నిర్ధారణకొచ్చినట్టు

ఓ కే అసహనంగా లేచాడు శ్రీధర్ ఒక్క ఉదుటున నీ ఇష్టం వచ్చినట్లే ఇన్నాళ్ళూ ప్రవర్తించావు ఈ రోజున అంతే నిన్ను ప్రాణసమంగా చూసుకున్నందుకు నాకు మంచి బహుమానం ఇస్తున్నావు కానీ ఒకటి మాత్రం గుర్తుంచుకో మధూ ఆపేసాడు

ఏమిటది?

ఏ మనుషుల మాటలు నిన్ను ఇలా కృంగదీసాయో, ఏ విచక్షణ లేని మాటలు నిన్ను ఇలా బలహీనురాల్ని చేసాయో అలాంటి పరిస్థితులు మాటలు నీకు పుట్టబోయే బిడ్డకి కూడా నువ్విచ్చే బహుమతి అన్నమాట!

అర్థం అవ్వనట్టు చూస్తోంది

పుట్టటంతోటే తల్లిని మింగింది మిగతా వాళ్ళనన్నా మిగలనిస్తుందో లేదో సుచరిత అని పేరు పెట్టగానే సరా ? నీ కూతురు మొదట వినే మాటలు ఇవి

ఏవండీ బేలగా అంటోంది మాదవి

మధూ నీకు పుట్టిన బిడ్డకి నీలాంటి సుతిమెత్తని మనసే ఉంటుంది దాన్ని గాయపరచే పరిస్థితులు , ఈ మనుషులకు నువ్వే అందించి పోతావా పోన్లే నీ ఇష్టం నష్టజాతకురాలు నష్టజాతకురాలు అని అందరూ నీ బిడ్డని ముద్దుగా పిలుస్తారు

ఏవండీ చాలు ప్లీజ్ స్టాప్ ఇట్ శ్రీ అబ్బా అంది నెప్పులెక్కువైన సూచన

ఆమె నుదుటి మీద చెమటని ప్రేమగా కర్చీఫ్‌తో అద్ది శ్రీధర్ బయటకు వెళ్ళాడు

షీ ఈజ్ రెడీ ఫర్ యూ డాక్టర్ సరళ అన్నాడు

* * *


ప్రక్కనే గులాబీ రేకులా మెత్తగా తెల్లగా ఉన్న ఆ పసికందుని చూస్తోంది మాధవి ఆ తియ్యని అనుభూతి అలా సాగుతూండగా ఇంకొక తీయని వార్త అందించాడు శ్రీధర్ ఆమె చెవిలో

నాన్నగారు కులాసాగా ఉన్నారుట హార్ట్ ఎటాక్ కాదు కడుపులో ఎసిడిటీకి అంత బాధ కలిగిందట ఈ బేల కోడలికి పుట్టిన కూతురు ఎంత గోల చేస్తుందో చూడాలని చాలా ఆత్రుతగా ఉందిట చెవిలో అతని మాటల హాయి గుండెల్లో స్పందిస్తోంది మాదవికి

నా స్వీట్ మదూ ఎంత మనోవ్యధ చిత్రవధ అనుభవించావు? మనిషి గుడ్డి నమ్మకాలకి అంతగా బానిస కాకూడదు మాధవి జీవితంలో ఏ మంచిని సాధించనివాళ్ళు వాళ్ళలోని వెలితిని ఇంకొకళ్ళ జీవితాల్లో సృష్టిస్తారు అలాంటి వాళ్ళ మాటలకు విలువనిచ్చి ఇంతవరకు తీసుకొచ్చావు నీకేమైనా జరిగుంటే నేను మిగిలి ఉండేవాణ్ణి కాదు మధూ ! ఆర్తిగా ఆమెని పొదివి పట్టుకున్నాడు

ఆనందబాష్పాలు జలజలా కారుస్తూ అతనిలో ఒదిగిపోయింది మాధవి డామ్ దీజ్ సెంటిమెంట్స్! మనసులో అనుకుంటున్నాడు శ్రీధర్

●



టీ.వీ. ఎక్కువగా చూస్తే...

టీ వీ ఎక్కువగా చూసిన పిల్లల తెలివితేటలు మందగిస్తాయని ఈ మధ్యనే అమెరికాలో జరిగిన సర్వే వెల్లడించింది న్యూజెర్సీ ప్రాంతంలో జరిగిన ఈ సర్వే వలన ఎక్కువసేపు టి వి చూసే పిల్లలకు పరీక్షల్లో మార్కులు తక్కువ వస్తున్నట్లు తెలిసింది టి వి కార్యక్రమాలు 13 సంవత్సరాలు లోపు పిల్లలపై ఎక్కువ ప్రబావం చూపెడుతున్నట్లుగా ఈ సర్వే ద్వారా గ్రహించారు టి వి కార్యక్రమాలు ఎక్కువగా చూసే పిల్లలు లెక్కల్లో బండసున్నాలు తెచ్చుకుంటున్నారట ఇది ఇలా ఉండగా దక్షిణ కొరియాలో ఇదే మాదిరి సర్వే ఒకటి స్కూలు విద్యార్థుల మీద చేయగా అక్కడ 13 సంవత్సరాల పిల్లలకు లెక్కల్లో ఎక్కువ మార్కులు వస్తున్నట్లు వెల్లడి అయింది దీనికి కారణము ఏమిటయ్యా అంటే అక్కడ పిల్లలు టి వి కార్యక్రమాలు చాలా చాలా తక్కువ చూస్తారట మన దేశములో కూడా ఇటువంటి సర్వే ఒకటి చేస్తే బాగుండదూ? ●

నవ్వు నాలుగందాల ఆరోగ్యం



ఏప్రిల్ ఫూల్

"మా అమ్మాయిని పెళ్ళికూతుర్ని చేస్తాం పది గంటలయ్యేసరికల్లా తప్పకుండా రావాల అని డాక్టర్‌గారి భార్య రమాదేవి తెల్లవారేసరికల్లా ఆ వీదివాళ్ళందర్నీ పేరంటానికి ఎలిచింది పదిగంటలయ్యేసరికల్లా అందరూ టెంకాయలు పళ్ళు పసుపు కుంకుమ రవికల గుడ్డ పట్టుకుని పేరంటానికి వెళ్లారు హాల్లో పరచిన తివాసీల మీద కూర్చుని కబుర్లు చెప్పుకుంటున్నారు

ఇంతట్లో రమాదేవి వచ్చి వదినగార్లంతా ఊరికే కూర్చున్నారు తలో పాట పాడండి! పాడకపోతే మిమ్మల్ని వెళ్ళనియ్యనుగా' అంది నవ్వుతూ

అందరూ పాటలు పాడుతున్నారు ఇంతట్లో ఒక ఎద్దావిడ పదకొండు గంటలైంది పెళ్ళికూతుర్ని తీసుకు వచ్చి కుర్చీ మీద కూర్చోపెట్టి హారతివ్వండి పాటలు తర్వాత పాడుకోవచ్చు అంది

పాపను ముస్తాబు చేసి తీసుకు వస్తానని చెప్పి రమాదేవి ఇంట్లోకి వెళ్ళిపోయింది

కొంతసేపయ్యాక పాపతో సహా వచ్చి పకా పకా నవ్వడం ప్రారంభించింది ఆమె ఎందుకు నవ్వుతోందో ఎవరికీ తెలీదు ఆమెతో పాటు అందరూ కూడా నవ్వడం మొదలు పెట్టారు నవ్వులతో హాలు దద్దరిల్లిపోతోంది కొంతసేపటికి ఒకామె ధైర్యం చేసి రమాదేవిగారూ మీ నవ్వుకి కారణం ఏమిటో చెప్తారా పన్నెండు గంటలైపోయింది మేము ఇళ్ళకి పోవాలిగా' అంది

రమాదేవిగారు నవ్వుని కాస్త కంట్రోలు చేసుకొని అందరి వైపు తిరిగి ఏప్రిల్ ఫూల్! అంది బిగ్గరగా నవ్వుతూ

ఏప్రిల్ ఫస్టు మాట మరిచిపోయి ఆమె ఎల్చిన వెంటనే వచ్చినందుకు అందరూ సిగ్గుపడ్డారు ఎవరు తెచ్చిన బేగ్లు వారికిచ్చేసి సారీ చెప్పింది రమాదేవి

— కె శకుంతల

నీకు సగం— నాకు సగం

ఆ రోజు నా రూమ్‌మేట్స్ అందరూ సెకెండ్ షో సినిమాకు వెళ్ళటంతో రూమ్‌లో నేను ఒక్కడినే మిగిలిపోయాను మా రూమ్ హోటల్ మయూరి పై భాగాన ఉంది సహజంగా నేను భయస్థుడిని కావటంతో కొద్ది అలికిడి అయినా భయం భయంగా చుట్టూ చూస్తూ చదువుకోసాగాను ఇంతలో హఠాత్తుగా కరెంటు పోయింది చుట్టూ గాఢాంధకారం ఆ చీకటి నాలో భయాన్ని మరింత పెంచింది ఉన్నట్టుండి నీకు సగం నాకు సగం అనే మాటలు వినిపించాయి ఆ మాటలు వినగానే నాలో వణుకు ప్రారంభమయింది మొదటి గొంతు మొత్తం నాకే అంటూ ఉంది రెండవ గొంతు మాత్రం నీకు సగం నాకు సగం అంటూ వుంది అవి దయ్యాలు అని నాకు అర్థమయిపోయింది నన్ను పంచుకోవటానికి అవి పోట్లాడుకొంటున్నాయని తెలిసి భయంతో కేకలు వేస్తూ క్రిందికి దిగి పరుగెత్తాను

ఒళ్ళంతా చెమటతో తడిసిపోయి వణుకుతూ క్రిందకు వచ్చిన నేను అక్కడి దృశ్యాన్ని చూసి అవాక్కయిపోయాను అక్కడ హోటల్ మూసే వేళ అవడంతో చివరగా మిగిలిపోయిన ఒక చపాతీ కోసం హోటల్లో పనిచేసే ఇద్దరు కుర్రాళ్ళు పోట్లాడుకుంటూ నీకు సగం నాకు సగం అంటూ ఉన్నారు అది చూడగానే నాలో భయం స్థానే నవ్వు చోటు చేసుకొంది బిగ్గరగా నవ్వసాగాను నా నవ్వుకు కారణం తెలియని వాళ్ళు బిక్క మొగం వేసి నా వైపు చూస్తుండిపోయారు

— షేక్ ఫక్రుద్దీన్

★ ★ ★



ఎవరి జుట్టు కాలేది?

ఆవి నేను బళ్లారి జిల్లా హాస్పెట లో ఉద్యోగం చేస్తున్న రోజులు భారతంలో అమ్మాయి సినిమా చూడాలని నేనూ మిత్రులు రత్నం స్వామి ద్వారకానాద్ లోకనాదన్‌లతో బళ్లారి వెదుతున్నాం వెళ్లేది ప్యాసింజర్ ట్రెయిన్ కాబట్టి బండి చాలా రష్‌గా వుంది క్రింద బెర్త్‌ల మీద సీట్లు లేకపోవడం వల్ల పై బెర్త్‌ల మీద వున్న లగేజి ప్రక్కకు జరిపి మేమంతా పై బెర్త్‌ల మీదకు సర్దుకున్నాం

అది తెల్లవారు జామున వెళ్లే బండి కావడం వల్ల చాలామంది నిద్ర మత్తులో తూగిపోతూ వున్నారు క్రింద బెర్త్ మీద బాబా జుట్టుతో బీముడులా వున్న ఓ వ్యక్తి పైనా దృష్టి పడింది

సరిగ్గా అతని జుట్టు వంక తదేకంగా చూస్తున్న సమయంలోనే నా మిత్రుడు రత్నం కాలుస్తున్న సిగరెట్ యొక్క నిప్పు బొట్టు పూర్తిగా రాలి అతని జుట్టుపై పడింది నా గుండె గుబేలుమంది ఒక్కసారిగా మిత్రులందరికీ సైగ చేసి చూపించాను అంతే! అంతా గప్‌చిప్ అయిపోయి తలలు వెనక్కి వాల్చేసారు

ఇంతలో ఆ జుట్టు బాబా ఏయ్! జుట్టు కాలుతున్న వాసన వస్తోంది చూసుకొని చావండయ్యా! అని అరిచాడు ప్రయాణీకు లందరూ ఉలిక్కిపడ్డారు

కొన్ని క్షణాలకు ఎవరో నీ జుట్టేనయ్యా బాబూ! అని అరిచారు దానికి ఆ బాబా బిత్తరపోయి తల తడుముకున్నాడు వెంటనే అతని చేతికి గుప్పెడు వెంట్రుకలు వూడి వచ్చాయి దానితో వాడు తిట్ల దండకం మొదలుపెట్టాడు యింతలో బళ్లారి స్టేషన్ రానే వచ్చింది మేమంతా కిటికీల్లోంచి బయట కురికేశాం!

— బచ్చు వీర్రాజు

శీరియల్

ఈ అబ్బాయికి పెళ్ళవుతుందా?



శ్రీగోదావరి శర్మ

(గత సంచిక తరువాయి)

వంటింట్లో పీటలు వేసి వడ్డించారు ముగ్గురికీ శ్రీనివాస్ కూడా ఆ పూటకి అక్కడే ఉండిపోయాడు

వడ్డనలో తల్లికి సాయం చేసింది శైలజ కృష్ణకి వడ్డిస్తున్నప్పుడు తన ప్రేమనంతా వడ్డించింది చాలు చాలంటూంటే నాలుగు చెమ్చాలు నెయ్యి వేసింది వద్దు వద్దంటూంటే పెరుగు చేతిమీద నుంచీ ఒంపేసింది

తలెత్తి చూశాడు కృష్ణ ఒంగుని వడ్డిస్తూ తన మొహంలోకే చూస్తూంది శైలజ ఆ కళ్ళు సాధారణమైనవే కాని వాటిలో అతడు చూసిన అభిమానం- ఒక్కసారి చలించిపోయాడు అతడి గుండెలో ఏదో కదిలింది తలవంచుకున్నాడు కమ్మని భావమేదో కన్నీరై మనసుని తడిపింది తియ్యపెరుగు నోట్లో పెట్టుకోగానే ఒళ్ళు జలదరించింది

భోజనాలయ్యాక ఓ పావుగంట కూర్చుని వస్తామని లేచారు మిత్రులిద్దరూ

ఆయన రాత్రి పదయితేగాని రారు అంది కామాక్షమ్మగారు వాళ్ళని ఉండమని మాత్రం బలవంతం చెయ్యలేదు-

నిజమే ఆయనా ఉంటే బాగుండేది అన్నాడు కృష్ణ

మా ఫ్రెండ్‌తో కాసేపు గడిపి సాయంకాలం బండికి వెళ్ళిపోవాలి అన్నాడు ప్రసాద్

అంతా లేచారు

వెళ్ళి ఉత్తరం రాయమని కామాక్షమ్మగారూ అనలేదు రాస్తానని కృష్ణా అనలేదు ఆవిడదగ్గర శలవు తీసుకుని శైలజకేసి తిరిగి వస్తాను అన్నాడు

శైలజ తల ఊపింది చిరునవ్వుతో ఆమె ముఖం ప్రసన్నంగా ఉంది

12

లాడ్జికి వెళ్ళి రూమ్ ఖాళీ చేశారు కృష్ణ ప్రసాద్ కాఫీ తాగి స్టేషన్‌కి చేరుకున్నారు ఇద్దరూ మౌనంగా ఆలోచనల్లోనే ఉన్నారు

ట్రెయినుకి ఇంకా టైమ్ కాలేదు టికెట్స్ తీసుకుని ఫస్ట్‌క్లాస్ వెయిటింగ్ రూమ్‌లో కూర్చున్నారు

ఊఁ ఇప్పుడు చెప్పు అన్నాడు కృష్ణ

సుఖం లేదు నిశ్చయంగా అన్నాడు

కృష్ణ మాట్లాడలేదు తిరిగే సీలింగ్ ఫ్యాన్ వంక చూస్తూ ఊరుకున్నాడు ప్రసాద్‌నుంచి ఆ సమాధానమే వస్తుందని తెలిసిన వాడిలాగా

ఏం మాట్లాడేవు గదిలో?

నేను ఆ అమ్మాయికి నచ్చినట్టే కనిపిస్తూంది తలతిప్పి అన్నాడు కృష్ణ

నీ సంగతి?

అదే ఆలోచిస్తున్నాను

నా సలహా కావాలా?

చెప్పు

విని ఊరుకోవడం కాదు సీరియస్‌గా నీ మేలుకోరి బాగా ఆలోచించి చెప్తున్నాను నేను చెప్పినట్టు చెయ్యి

చెప్పు ముందు

ఈ విషయం అంతా మరిచిపోయి నిశ్చింతగా నీ చదువు నువ్వు చూసుకో!

ఏం?

ప్రసాద్ వెంటనే జవాబివ్వలేదు కొంచెం సేపుండి ఆలోచించు బాగా నచ్చిందా నీకు? అన్నాడు

శూన్యంగా చూశాడు కృష్ణ అదే తేల్చుకోలేక పోతున్నాను

నేను చెప్పనా నీ మనస్థితి ఏమిటో? నీ అంతట నీకు గొప్ప సదభిప్రాయమూ ఆకర్షణా కలగలేదు కాని ఆ అమ్మాయి నీ మీద ఆశలు పెట్టుకుందేమో కాదంటే బాధపడుతుందేమో అని ఆలోచిస్తున్నావు అంతేనా?

దాదాపు అంతేనేమో అనిపించింది కృష్ణకి అయినా ఏమీ మాట్లాడలేదు

నువ్వు మొహమాట పడి ఒప్పుకున్నావనుకో రేపటినుండి పెళ్ళి ప్రయత్నాలు జరుగుతాయి వీళ్ళు మీ పేరెంట్స్ దగ్గరకి వెళ్తారు వాళ్ళకి ఈ వ్యవహారమంతా తెలియదు అందుచేత ఎలా రియాక్ట్ అవుతారో చెప్పలేం అసలు నువ్వు పెళ్ళికి రెడీగా లేవు అగాడు ప్రసాద్

అంతా కలగాపులగంగా గజిబిజిగా తయారవుతూందేమో ననిపించింది కృష్ణకి

గంటకొట్టారు లేచి మౌనంగా ప్లాట్‌ఫారం మీదకి వచ్చారు ఇద్దరూ

ఎండ చల్లబడింది సూర్యుడు బాగా తో మిన రాగి పళ్ళెలా మెరుస్తున్నాడు నిర్జనంగా ఉన్న ప్లాట్‌ఫారం చివరకి నడిచారు మిత్రులిద్దరూ

కాని కాదనడానికి కారణం ఏమిటి? అదీ కాక ఆశలు రేకెత్తించి అకారణంగా తిరస్కరించడం అన్యాయం విచారంగా అన్నాడు కృష్ణ

అదిగో ఆ సెంటిమెంట్ల బురదలో కాలుజారకుండానే చూసుకోవాలి నువ్వు నెలల తరబడి సినిమాలకీ షికార్లకీ తిరిగినవాళ్ళు కడుపులూ వీపులూ వచ్చినవాళ్ళే విడిపోతున్నారు- మా బామ్మకి ఇష్టం లేదనో మానాన్నకి కట్నం చాలదనో సాకు చెప్పి అన్నాడు ప్రసాద్

అయితే వాళ్ళు మనకి ఆదర్శమా?

అదికాదు ఏమీ లేనిదే నువ్వు ఇలా దోషిలా గిల్టీగా ఫీలవవలసిన అవసరం లేదంటాను అప్పటికీ- పెళ్ళి విషయం గ్యారంటీ ఇవ్వలేమని మొదటినుంచీ చెపుతూనే ఉన్నాం కద! ఏవో ఫాల్స్ హోప్స్ చూపించి తరవాత మోసం చేసి జారుకుంటే ఏమో! ఎంత నాన్ కమిటల్‌గా ఉంటున్నాం మొదటి నుంచీ! ఆవేశంగా అన్నాడు ప్రసాద్ కృష్ణ ఇలా మెత్తబడిపోవడం అతనికి నచ్చలేదు

దానికేంలే! మాట వరసకి ముందు జాగ్రత్తకి రాశాం ఇలాంటి వ్యవహారాల్లో ఎంత వద్దనుకున్నా కొంత ఎమోషనల్ టచ్ తప్పదు ఆ అమ్మాయి తప్పకుండా చాలా బాధపడుతుంది అన్నాడు కృష్ణ సానుభూతి గా వంగి పెరుగు వడ్డిస్తున్న శైలజ చూసిన చూపు గుర్తొచ్చింది అతనికి

ప్రసాద్ కొంచెం కోపంగా చూశాడు ఎంత సేపూ ఆ అమ్మాయి బాధపడుతుందనేగాని నీ సంగతి చూసుకోవేం? ఇంతకంటె మంచి సంబంధం నీకు దొరకదా? ఎందుకు తొందరపడతావ్? అన్నాడు

ఇప్పుడీ సంబంధానికి ఏం తక్కువ? ఈ అమ్మాయికి వచ్చిన లోపం ఏమిటి?

జరిగిన కథ- 9 విశాఖలో వున్న కృష్ణ తన స్నేహితుడు ప్రసాద్ సహాయంతో ఖమ్మంలోని శైలజకు ప్రేమలేఖ వ్రాస్తాడు శైలజ అన్నయ్య రమణారావు కృష్ణ దగ్గరికి వచ్చి అన్ని విషయాలు కనుక్కువెళ్తాడు తండ్రి ఆరోగ్యం సరిగా లేదని తెలిసి వాళ్ళ వూరు వెళ్ళి తిరిగివచ్చిన అనంతరం స్నేహితులిద్దరూ కలిసి ఖమ్మం వెళ్తారు అక్కడ శైలజ బంధువు శ్రీనివాస్ ద్వారా వాళ్ళ యింటికి వెళ్ళి శైలజ అభిప్రాయాన్ని తెలుసుకుంటాడు కృష్ణ

ఏ లోపమూ లేనివాళ్ళు లక్షమంది ఉంటారు ఈ అమ్మాయినే ఎందుకు చేసుకోవాలి? మొండిగా అడిగాడు ప్రసాద్

ఈ అమ్మాయి నేనంటే ఇష్టపడుతూంది కనక ఈ అమ్మాయిని చేసుకుంటే నేను సుఖపడతానని అనిపిస్తూంది కనక వాదిస్తున్నాడు గాని కృష్ణ గొంతు దృఢంగా లేదు

ఏమో నాకలా అనిపించడంలేదు స్నేహితుడిగా నీ మనసు నీ అభిరుచులు నాకు తెలుసుకదా! ఇన్నాళ్ళూ చూస్తున్నాను నీకా అమ్మాయి సూట్ అవుతుందని నా కనిపించడం లేదు అసలు వాళ్ళింటి వాతావరణం ఆ గాలిలోనే ఏదో ఉంది మనకి తగనిది నువ్వే చెప్పు– వాళ్ళింట్లో ఉన్నంత సేపూ నువ్వు ఈజీగా ఉన్నావా ఇబ్బందిగా ముళ్ళమీద కూర్చున్నట్టు ఉన్నావా? సూటిగా అడిగాడు ప్రసాద్

సరే దానికేంలే ఎలాంటి వాతావరణమైనా ఆ పరిస్థితిలో ఈజీగా ఉండడం కష్టం కొంత ఇబ్బందిగా ఉండడం తప్పదు అన్నాడు కృష్ణ

ట్రెయిను వస్తూంది మాటలు ఆపేశారు

★ ★ ★ ★ ★ ★

ట్రెయిను రష్‌గా ఉండడం వల్ల కూర్చోడానికి సీటు దొరకలేదు పై బల్లమీద బేగ్ పెట్టి ఇద్దరూ గేటు దగ్గరే నిలబడ్డారు

బండి కదిలింది పోతూ పోతూ సూర్యుడు పొలాలకి బంగారం పంచి పోతున్నాడు కొన్ని పొలాల్లో కోతలు పూర్తి అయ్యాక మళ్ళీ ఏమీ నాటలేదు అందుచేత తలల్ని త్యాగం చేసిన మొండి మొదళ్ళే ఉన్నాయి అది సంధ్యా సమయంలో సువర్ణ కీర్తి కాంతుల్ని సంతరించుకుంటున్నాయి కీట్సు రాసిన ఓడ్ టు ఆటమ్ గుర్తొచ్చింది కృష్ణకి

కాని ఎందుకో మనసు దిగులుగా ఉంది ఇంత అందమైన ప్రకృతి ప్రసరిస్తున్న ఆనందంలో పాలు పంచుకోలేకపోతున్నాడు మంచి మూడ్‌లో ఉన్నప్పుడు ఎంతో ఎంజాయ్ చెయ్యవచ్చు ఇంత అందాన్ని!

రైలు సోమ్నాంబులిస్ట్ లాగా జోగుతు నడుస్తూంది ఏదో మత్తుగుర్రం మీద స్వారీ చేస్తున్నట్టుగా ఉంది రైలు పట్టాలకి సమాంతరంగా రోడ్డుమీద ఎడ్లబళ్ళు ఆ ఎడ్ల మెడల్లో మువ్వలు చప్పుడవుతున్నాయో లేదో రైలు రొదలో వినిపించడం లేదు అయినా ఊహించవచ్చు ఆ మువ్వల సవ్వడిని ఆ బళ్ళు తప్ప అటు స్థలం అంతా నిర్జనంగా ఉంది ఆ ప్రశాంతతలో ఏదో పవిత్రత ఉంది

సూర్యుడు అస్తమించాడు

దూరంగా వివిధ ఆకారాల్లో పెద్ద పెద్ద రాతి బండలు వాటి వెనక గొప్ప నేపథ్యాన్ని సెట్ చేస్తూ నలుపురంగుకి తిరుగుతున్న సంధ్యాకాశం

హఠాత్తుగా ఓ చెరువులో ఎర్ర కలవలు కనబడ్డాయి కొన్ని మొగ్గలు మూతి ముడుచుకున్నాయి చంద్రుడు వస్తేగాని వాటి ముఖాలు విప్పారవు ఈ సీనరీ ఈ గ్రీనరీ– వీటిలో ఎన్ని జావి కావ్యాలు దాగున్నాయో! ఈ నిశ్శబ్ద చైతన్యం ఏ కవిగుండెలో స్పందిస్తుందో! చిరుగాలికి తల ఊపే ప్రతి గడ్డిపరకా ఒక నిత్య నిశ్శబ్ద సంగీత విపంచి తెరచి ఉన్న గుండెల్లోకి సౌందర్యపు తుపానుల్ని వినిపిస్తుంది అయితే గుండెలు తరచి ఉండాలి మూసుకు పోయిన మనస్సులోకి ప్రపంచం ప్రవహించదు వసంతం హసించదు

ఎప్పుడొచ్చాడో దొంగలా చంద్రుడు– చప్పుడు చెయ్యకుండా వెన్నెలని నైలాన్ వలలాగా భూమిమీదకి వదులుతున్నాడు రాత్రి రాజ్యం ఏలడానికి నక్షత్రాలన్నీ ముస్తాబై కొలువు తీర్చి కూర్చున్నాయి

విజయవాడలో రైలు దిగి బేగ్ క్లోక్ రూమ్‌లో ఉంచి ఇద్దరూ బయటికి వెళ్ళేరు ఊరంతా ఊరికే తిరిగేశారు, కాళ్ళు నొప్పులు పుట్టేదాకా పన్నెండు దాటాక గానీ రాదు గోదావరి ఎక్స్‌ప్రెస్ అంతవరకు ఖాళీయే గాబట్టి బెజవాడ బజార్లన్నీ తిరిగేరు అప్పుడు ఏదో హోటల్లో భోజనం చేసేరు

మధ్యాహ్నం మేం ఆ గదిలో ఉన్నప్పుడు ఆవిడ ఏం మాట్లాడింది? నిన్ను ఏమైనా అడిగిందా నా గురించి? అన్నం కలుపుతు అన్నాడు కృష్ణ



ఆవిడ పద్ధతి నాకేమంత నచ్చలేదు ఆ అమ్మాయి పర్వాలేదనుకో- ఇంటరెస్ట్ చూపిస్తూంది కాని ఆవిడే దానిక్కారణం ఉందిలే మాటలో గ్రహించాను మన శ్రీనివాస్ ఆవిడవైపు చుట్టమే వాళ్ళకి అమ్మాయిని శ్రీనివాస్ కివ్వాలని ఆవిడ మనసులో ఏ మూలో ఉంది అది జరగని పని శైలజ ఒప్పుకోదు ఆ ఉక్రోషం కొంత ఉందేమో! అన్నాడు ప్రసాద్

ఓహో! శ్రీనివాస్‌కి అలాంటి ఐడియా ఏమీ లేదా?

ఉంటే మాత్రం? అయినా లేదులే పట్టి అఘాయకుడు ఆ అమ్మాయంటే బయంలా ఉంది అతనికసలు

ఔను అలాగే కనిపిస్తూంది అన్నాడు కృష్ణ

భోజనం ముగించి స్టేషను కొచ్చేశారు బేగ్ తీసుకుని ప్లాట్‌ఫారం మీద ఆరుబయట చల్లగాలిలో సిమెంటు బెంచిమీద కూర్చున్నారు బాగా బడలికగా ఒళ్ళు నొప్పులుగా ఉండి నిద్రకూడా వచ్చేస్తూంది

మీ ఊళ్ళో మీ నాన్నగారు చెప్పిన సంబంధం- అది దీనికంటే ఏం తక్కువ? అనడిగేడు ప్రసాద్

ఏమో! అసలు నేనా అమ్మాయిని చూడలేదుగా వెనక్కి వాలికళ్ళు మూసుకుంటూ అన్నాడు కృష్ణ

అహ! మీ వాళ్ళు చెప్పినదాన్నిబట్టి

'మా వాళ్ళు చెప్పడం బాగానే ఉంటుందని బియ్యే పాసయిందట ఈ సంవత్సరం

చేసుకోకూడదూ చూసి నచ్చితే? మాట విన్నందుకు మీ పెద్ద వాళ్ళూ సంతోషిస్తారు అనునయంగా అన్నాడు ప్రసాద్

కళ్ళు విప్పి తీక్షణంగా చూశాడు కృష్ణ ప్రసాద్ వైపు మరి ఈ అమ్మాయికి ఉత్తరాలెందుకు రాసినట్టు? అన్నాడు

బావుంది ఇలా గుంటుందని కలగన్నామా? ఒక ఎక్స్‌పెరిమెంటు చేశాం రెండు ఉత్తరాలు రాసిన నేరానికి మనకిష్టం లేకపోయినా మొహమాటపడి పెళ్ళి చేసుకోవాలా?

అది కాదు అన్నీ కుదిరితే చేసుకుంటామని అన్నాం కదా! ఇప్పుడు చేసుకోం అనడానికి కారణం ఏం చెప్తాం? ఎలా నచ్చజెప్తాం?

అదేముంది? కొన్ని విషయాలు మనకి తెలుస్తాయి మాటల్లో చెప్పలేం ఆ అమ్మాయి మనకి నచ్చలేదు అంతే నీకు సూట్ అవదేమోననిపించింది ఎందుకంటే ఏం చెప్తాం? అన్నిటికీ కారణాలు వివరించలేం

కృష్ణ మాట్లాడలేదు ఇబ్బందిగా చూశాడు ఇంతలో గోదావరి వచ్చింది

సీట్లు చూసుకుని సర్దుకున్నాక బండి బయలుదేరింది బయటి చీకటికేసి చూస్తూ కూచుంటే కళ్ళు మూతలు పడ్డాయి

13

మర్నాడంతా డల్‌గా డిప్రెస్డ్‌గానే ఉన్నాడు కృష్ణ క్లాసులో కూర్చోవాలనిపించలేదు

తండ్రికి ఉత్తరం రాయాలి అది తక్షణ సమస్య సాయంత్రం ప్రసాద్ ఆఫీసు నుంచి వచ్చాక ఇద్దరూ కలిసి ఆలోచించి రాత్రి రాయాలి రేపు ఉదయం పోస్టులో వెళుతుంది

మధ్యాహ్నం రూమ్‌కొచ్చి నిద్రపోయాడు కృష్ణ ప్రసాద్ వచ్చి లేపేదాకా తెలివి రాలేదు లేచి మొహం కడుక్కున్నాడు ఇద్దరూ బట్టలు వేసుకుని బయటపడ్డారు

కాఫీలు తాగి మళ్ళీ రోడ్డునపడ్డారు శైలజ విషయం ఏం చెయ్యడమా అని కృష్ణ ఆమెని మరిచి పొమ్మని మిత్రుడికి ఎలా చెప్పడమా అని ప్రసాద్ ఆలోచిస్తున్నారు

ముందు ఇంటికి ఉత్తరం ఏం చేద్దాం? అన్నాడు కృష్ణ ఆ ప్రశ్న తనకి తాను వేసుకున్నదే


ఇంతకు ముందు ఏం చేశామో ఇప్పుడు అదే చేస్తాం అన్నాడు ప్రసాద్

అంటే?

నువ్వు మీ ఇంటి నుంచి వచ్చాక ఏం అనుకున్నాం? ఖమ్మం వెళ్ళి ఆ అమ్మాయిని కలిసి వచ్చాక ఏ సంగతీ నిర్ణయిద్దామనుకున్నాం అలాగే ఇప్పుడూ మీ వాళ్ళు చూపించే అమ్మాయిని చూసిరా అప్పుడు 'సమస్య దానంతట అదే విడిపోతుందేమో! ఈ రెండో అమ్మాయిని గురించి నీకేమీ తెలియదు కదా! వెళ్ళి చూసి వీలైతే ప్రైవేటుగా మాట్లాడి రా


మరి శైలజ?

తొందపడకోయ్ బాబూ! ఈ ఎల్లుని చూసిరా తర్వాత రాద్దాం ఖమ్మం ఉత్తరం పర్వాలేదు లే ఒక్క వారం రోజులు ఈలోగా మనం ఉత్తరం



ధర్మపథం

దుష్టుల స్వభావం



మంచివాళ్లూ, దుష్టులూ చూడడానికి ఒక్కమాదిరిగానే ఉంటారు దీనినే వేమన్న 'ఉప్పు కప్పురంబు ఒక్కపోలికనుండు' అని చక్కని పోలికతో వివరించాడు

అయితే - దుష్టుడెవడో, మంచివాడెవడో తెలుసుకోవడమెలా? అనే సందేహం కలగవచ్చును తనకు ఇతరులవల్ల పని కావలసివచ్చినపుడు దుర్జనుడు వినయ విధేయతలను నటిస్తూ కాళ్ల వేళ్ల పడతాడు తన పని తీరిన వెంటనే నిటారున నిలిచి అహంభావాన్ని వెల్లడిస్తాడు చేసిన ఉపకారాన్ని విస్మరిస్తాడు ఈ దుర్జనుని, నీళ్లుతోడే ఘటీయంత్రం (ఏతాము)-తో పోల్చి చెప్పిన శ్లోకం ఇలా ఉన్నది -

"జీవన గ్రహణే నమ్రాః
గృహీత్వా పునరున్నతాః
కిం కనిష్ఠాః కిముజ్యేష్ఠా
ఘటీయంత్రస్య దుర్జనాః"

ఘటీ యంత్రము (ఏతాము) జీవనమున- నీటిని గ్రహించినపుడు బావిలో చాలా క్రిందికి వంగి, నీటిని నింపుకొని మీదికివచ్చి నిటారుగా నిలుచును అట్లే దుర్జనుడు ఇతరులవలన జీవనమును - బ్రతుకున కవసరమగుదానిని గ్రహించి, ఆ పిదప ఉపకారిని లక్ష్యముచేయక గర్వముతో నిలుచును ఇతడు ఏతామునకు అన్నయో, తమ్ముడో అయి యుండును అనగా దానికి సమానుడని శ్లోక భావము

దుష్టులు ఉపకారులయెడల కృతజ్ఞత చూపరు అపకారము చేయుటకు వెనుతీయరు కావున ఇతరులకు సహకరించునపుడు తొలుత వారి స్వభావమును బాగుగా పరిశీలించియు, ఇతరులవలన వారి స్వభావమును గ్రహించియు- అర్హులకే ఉపకారము చేయవలెను లేనియెడల పామునకు పాలుపోసిన, దాని విషమ్మును పెంచినట్లే యగును అట్టి వారికి దూరముగా ఉండుటకే ప్రయత్నింపవలెను

ఒక వేళ అట్టివారు మంచి మాటలతో లొంగదీసుకొనుటకు ప్రయత్నించినను, మోసపోకూడదు బుద్ధిమంతుడు విచక్షణతో ప్రవర్తించినయెడల, అతని జీవితము సుఖముగా సాగును

-బులుసు వేంకటరమణయ్య

రాయకపోయినా వీళ్లేం బెంగపెట్టుకోరు లే

అంతేనా?

నిర్మొహమాటంగా మీ పాదర్‌కి లెటర్ రాయి వస్తున్నానని ఎల్లని చూశాక మాటాడదాం అందాక మాట ఇచ్చెయ్యవద్దని రాయి నీ మీద నమ్మకంతో మీ వాళ్లదగ్గర కమిట్ అయిపోయినా బరోసా ఇస్తూ మాటాడినా కష్టం అందుచేత ఆ విషయం స్పష్టంగా రాయి

రాత్రి అనుకున్నట్టుగానే తండ్రికి ఉత్తరం రాశాడు కృష్ణ వెంటనే రెడ్డికి కూడా మరో ఉత్తరం రాశాడు జరిగిన విషయం తన మనఃస్థితీ సందిగ్ధావస్థా అన్నీ రాసిన తర్వాత చదువుకుంటే తనకే ఆశ్చర్యం వేసింది ఇది తను ఎప్పుడూ రెడ్డికి రాసే ఉత్తరాల్లా లేదు చాలా బరువుగా ఉంది లోతుగా ఉంది కాగితాలు కలం పక్కన పెట్టి అలా ఆలోచిస్తూ చాలా సేపు మేలుకునే ఉన్నాడు అర్ధరాత్రి దాటాకో ఎప్పుడో నిద్రపట్టింది

* * * * * * *

ఆ మరునాడు మధ్యాహ్నం బోజనం చేసి రూమ్‌కి వచ్చేసరికి తండ్రి దగ్గర్నుంచి ఉత్తరం వచ్చి ఉంది విప్పి చదివాడు

చి కృష్ణకు

ఆశీస్సులు

నీ నుంచి ఇంకా ఉత్తరం రాలేదు ఈలోగా ఇక్కడ ఒక ఘోరం జరిగిపోయింది నాలుగైదు రోజుల కిందట మా రామకృష్ణయ్య కూతుర్ని తీసుకుని చెల్లెలుగారింటికి విజయనగరం వచ్చాడట ఒక రోజు బాగానే ఉంది మర్నాడు హఠాత్తుగా ఆ ఎల్లకి వాంతులు విరేచనాలు అవడం మొదలెట్టాయిట చూస్తుండగానే పరిస్థితి చెయ్యిదాటిపోయింది డాక్టర్ని తీసుకొచ్చేరు గాని లాభంలేకపోయిందట కబురు తెలిసి నిన్న నేను వెళ్లేను కొంత సేపుండి ఓదార్చి వచ్చాను ఎవరం మాత్రం ఏం చెయ్యగలం? ఆ ఎల్లరాత అలా ఉంది పాపం రామకృష్ణయ్యని పట్టలేక పోయాము బార్యపోయి సంవత్సరం తిరగలేదు ఇప్పుడిది ఒక్కర్తే కూతురు పైగా మీ అమ్మ వదిన అంతా ఈ విషయమై చాలా బాధపడుతున్నారు నువ్వు వీలు చూసుకుని ఏదో ఒకరోజు వచ్చి వెళ్లు పైకి చెప్పదు గాని మీ అమ్మకి నిన్ను చూడాలని ఉంది అన్నయ్య వదిన కులాసాగానే యున్నారు ఈ విషయం మనసులో పెట్టుకుని నువ్వు చదువు అశ్రద్ధ చెయ్యకు ఆరోగ్యం జాగ్రత్త ఎప్పుడు వచ్చేదీ రాస్తే స్టేషనుకి బండి పంపిస్తాను

కింద తండ్రి సంతకం ఉంది

కృష్ణ ఉత్తరం పట్టుకుని అచేతనంగా ఉండిపోయాడు మెదడు మొద్దుబారి పోయింది

హారిబుల్! ఇదేమిటి ఇలా జరిగింది? ఇందులో తన బాగం ఏమీ లేదు కద! తను చూడడానికి వెళ్లాలనుకునే సరికి ఆ అమ్మాయి ఏకంగా చచ్చిపోవడం ఏమిటి? అదీ వాళ్ల ఊళ్లో కాదు ఇంకో చోట! తను చూస్తాడని తయారై వచ్చినప్పుడు!

కృష్ణ కళ్ల వెంట టపటపా కన్నీళ్లు జారిపడ్డాయి మనసు బరువెక్కిపోయింది కుర్చీలో కూలబడి శూన్యంగా చూస్తూ అలా ఎంతో సేపు ఉండి పోయాడు

(ఇంకా ఉంది)



మన దంతాల జాగ్రత్త ఎట్లా?

భోజనం చేసిన తరువాత ప్రతిసారి కొంత ఉప్పును నమిలి నీటితో పుక్కిలించి వేయుట ఆరోగ్యకరమైన అలవాటని దంత వైద్యులు సిఫారసు చేయుచున్నారు దంతాలు మరియు చిగుళ్ళయందు చిక్కుకున్న ఆహారపుటణువులను తొలగించి శుభ్రపరచుటకు ఉద్దేశించిన ఎదప మెత్తని బ్రష్‌తో తోముకోవాలి భారతదేశములో అనాదిగా చాలామంది పళ్ళు తోముకొనుటకు వేప పుల్లలను మర్రి ఊడలను మర్రి పుల్లలను లేదా నల్లతుమ్మచెట్టు పుల్లలను ఉపయోగిస్తున్నారు ఈ అలవాటు ఎంతో శ్రేయోదాయకమనే చెప్పాలి ఐతే ఈ పుల్లలను సుమారు (9 అం) తొమ్మిది అంగుళాల పొడవు మరియు అర అంగుళము దళసరి గల వానిని ఎన్నుకొని వాని కొనలను ఒక అంగుళము వరకు పళ్ళతో గుండ్రముగా త్రిప్పుచు నమిలి మెత్తని బ్రష్ లాగ తయారు చేసుకొని దంతాల మీద చిగుళ్ళ మీద మృదువుగా రుద్దుతూ బ్రష్ చేసుకోవాలి ఇట్లు చేయుట వలన పయోరియా మరియు ఇతర చిగుళ్ళ మరియు పంటి వ్యాధులను కొంతకాలానికి నివారించుకొన వచ్చును

అనుభవజ్ఞులైన దంత వైద్యుల సమాచారం ప్రకారము మార్కెట్‌లలో లభ్యమయ్యే పేస్టులేవి కూడా అంత గుణకారి కావు అందువలన ఎక్కువ ఖర్చులేని పళ్ళ పొడులను పేస్టులను ఇంటిలోనే తయారు చేసుకొని ఎలా మన దంతాల అందాన్ని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలో ఈ క్రింద తెలియబరచడమైనది

పళ్ళ పొడి (1)పటిక– 40/ శాతము

మరియు సైంధవ లవణము లేదా ఉప్పు 60/ (శాతము)

ఈ రెంటిని మెత్తగా నూరి మిశ్రమముగా తయారు చేసుకొని దంత ధావనానికి వాడుకోవాలి కావలసినవారు పై మిశ్రమానికి కొన్ని నిమ్మరసం చుక్కలను కూడా కలుపుకొనవచ్చును

దంతాల మరియు చిగుళ్ల అనారోగ్యంతో బాధపడే వాళ్ళు కొంచెం మహా సుదర్శన చూర్ణాన్ని (ఆయుర్వేదిక్ మందుల కొట్టులలో లభిస్తుంది) కూడా కలుపుకొనిన బాధ నివారణ పొందవచ్చును

(2) సీమ సున్నము (సుద్ద)

లేదా ఫ్రెంచి సున్నము పొడి–500 గ్రాములు
కర్పూరము 5 గ్రాములు
కాల్చిన పటిక 60 గ్రాములు
ఓమపువ్వు 3 గ్రాములు
కార్బొనేట్ ఆమ్లము 10 చుక్కలు
కాల్చిన గచ్చకాయల పొడి 120 గ్రాములు
కాల్చిన ఎగ్గ పొడి (పచ్చి ఎక్క)– 120 గ్రాములు
బోరాక్సు 8 గ్రాములు
కాల్చిన పక్క పొడి 30 గ్రాములు
కాచు పొడి 30 గ్రాములు
దాల్చిన చెక్క పొడి 30 గ్రాములు
కర్పూరము – 3 గ్రాములు

పై మిశ్రమాన్ని ఉపయోగించిన దంతాలు మరియు చిగుళ్లు దృఢపడడమే గాక నొప్పి హరించబడుతుంది నోట్లో పంటి యందలి పురుగు కూడ నశిస్తుంది

టూత్‌పేస్టు

1 పటిక చూర్ణం 50/
సైంధవ లవణం లేదా ఉప్పు 20/
మహా సుదర్శన చూర్ణం 10/
వంటనూనె 15/
కర్పూరము 5/
2 గ్లిసరిన్ ఆండ్ టానిక్ 15/
సైంధవ లవణం లేదా ఉప్పు 15/
వంటనూనె (శుద్ధి చేయబడి) 70/
(నువ్వులనూనె లేదా వేరుశనగనూనె లేదా కొబ్బరినూనె)

దంతాల చిగుళ్ల నుండి రక్తం పయోరియా మరియు పళ్లు ఎత్తు నొప్పులు మొదలగు రోగాలకు పై పేస్టులను తయారు చేసుకొని ఏదో ఒకదానితో ఉదయం సాయంత్రం దంతాలపై మరియు చిగుళ్ళపై రుద్ది తోముకోవాలి

నోటి తాజాదనానికి

(1) కొద్ది నిమ్మరసం కలిపిన నీటితో నోరు పుక్కిలించాలి లేదా నిమ్మకాయలోని నలుప చాగాన్ని తీసుకొని పళ్ళ పైన చిగుళ్ళ పైన వేసి గట్టిగా రుద్ది నీళ్ళతో పుక్కిలించి నోటిని శుభ్రము చేసుకోవాలి

(2) భోజనం తరువాత తులసి ఆకులను గాని మామిడ ఆకులను తమలపాకులను గాని నమిలుట ఎంతో మంచిది

పళ్ళు ముత్యాల్లాగ మెరవాలంటే-

ఉప్పు – రెండు పాళ్ళ
తినే సోడా ఒక పాలు

ఈ మిశ్రమంతో పళ్ళు తోమితే పళ్ళు దృఢంగా ఆరోగ్యంగా ఉండి ముత్యాల్లాగా మెరుస్తాయి

గమనిక ముత్యాల్లాగా మెరిసే దంతాలకన్నా ఆరోగ్యకరమైన దృఢమైన చిగుళ్ళను కలిగియుండటం ఎంతో ముఖ్యమని గమనించాలి

శ్రీమతి కె శ్యామల

ప్రశ్నావళి - కె రామలక్ష్మి

పెయ్యేటి చాముండేశ్వరి

జన్మ నిచ్చిన తల్లికి కూతురై పుట్టి తనకు ఆడపిల్లా పుట్టిందంటే ఏడుస్తుం దెందుకు?

★ ఎరికితనం- అలా చేయిస్తుందే గాని కూతురిపై అనురాగం లేకకాదు నేటి సమాజ పరిస్థితులు ఆమె నలా శృంగత ఎన్నాయి అంతే

ఉత్తరాల రచయితలపై రచయితగా మీ అభిప్రాయం ఏమిటి?

★ మీరులేక మేమెక్కడ సోదరి! ఉత్తరం ఒక అభిప్రాయాన్ని మోసుకొస్తా- మా ఆలోచనలకి పదును పెట్టేది కద!

సి హెచ్ కృష్ణమోహన్ కపిలేశ్వరపురం

అభివృద్ధి చెందుతున్న నేటి సమాజంలో పాత్రికేయుల పాత్ర వివరించండి

★ పాత్రికేయులు ప్రజల మనుషులు నిజానిజాలు చెప్పి- నిగు తేల్చగల శక్తి కలవారు వారిపై ప్రజాభిప్రాయం ఖలచ వలసిన బాధ్యత వుంది ఈ రోజున- పరిశోధనాత్మకత పేరిట- మురికి ఎట్టలు నడిరోడ్డున ఉతకడం లాంటి పని చేసి తమ విలువ దిగజార్చు కుంటున్న వాళ్ళున్నారు దేశాని కత్యావసరంగా తెలియ చేయవలసిన విషయాలు- వెలికి తీసి తెలియ చేస్తున్న వాళ్ళూ వున్నారు వీరే కాదు అతి చిన్న విషయాన్ని నూటికో కోటికో జరిగేదాన్ని భూతద్దం లోంచి చూపించి- నిత్యం జరిగి పోతూన్న భ్రమ కలిస్తూన్న తంత్రవేత్తల వంటి వారూ వున్నారు అంచేత పాత్రికేయుల ప్రవృత్తిని పట్టి- వారు పని చేస్తున్న పత్రికల పాలసీని పట్టి- వారి రచనా ధోరణులకు దోహదం లభిస్తూందనే చెప్పకలను

నేను తొలిసారి నవలను రాస్తున్నాను మీరు ముందు మాట వ్రాయడం కొరకు మీకు పంపవచ్చా?

★ సారీ నేను ముందుమాటలు పీఠికలు- ప్రశంసలు- ఆశీర్వచనాలు- లాంటి పనులు చెయ్యలేదిప్పటిదాకా ఆ అర్హత నాకు లేదు

దగాని సుద గండిగుంట ఉయ్యూరు

మనిషి సుఖంగా బ్రతకాలంటే డబ్బు తప్పనిసరా?

★ కాదా?! డబ్బులేని వాడు డబ్బుకి కొరగాడు అన్నమాట వినలేదా?

డబ్బుండీ కొందరు దుఃఖంతో బ్రతుకీడుస్తున్నారు! ఎందుకు?

★ డబ్బు విలువ తెలియని వాళ్ళు- దానివల్ల దుఃఖాన్నేగాని సుఖాన్ని పొందలేరు

అప్పు చేసి పప్పు కూడు తినిపించే వారిని చూస్తే మికేమనిపిస్తుంది!

★ బాధ అనిపిస్తుంది బేషజాలు మధ్య తరగతి జీవుల శాపాలు వాటిని వదుల్చుకున్న నాడు సుఖంగా బ్రతక కల్గుతారు

ఆనందం దుఃఖం సమంగా భరించకల గొప్పదనం హృదయానిదా? మనసుదా?

★ మనస్సుదే! హృదయాని దేముంది- ఉప్పొంగినా కూలబడినా కొట్టుకుంటుంది!

నాలుగు కవితలు నాలుగు పాటలు వ్రాసినంత మాత్రాన మీ అంత ఎత్తుకు ఎదుగుతానని గర్వంగా పీలయ్యాను ఐ యామ్ ఏ ఫూల్ అవునాండీ?

★ నో నో యు ఆర్ జస్ట్ గ్రోయింగ్ అప్ ఎదిగే దశలో ఎవరేనా నీలాగే అనుకుంటారోయ్ చిట్టితల్లీ

చీమకుర్తి నాగేశ్వరరావు పత్తెనపల్లి

నేడు స్త్రీ విలువ ఎంత?

★ ఆమె తెచ్చే కట్నమంత
ఆమె తెచ్చే జీతమంత
ఆమెచేసే చాకిరీ అంత



ఆమె పడే వ్యధలంత నేటి స్త్రీ విలువ ఎవరూ అంచనా వేయలేనంత

జి వి రమణారావు కాకినాడ

మూర్ఖుడు తెలివి హీనుడు ప్రగల్భాలు ఎక్కువ పల్కుతా రెందుకు తెరాగారూ?

★ చెప్పారుగా- తెలివి తక్కువతనం చేత- అంతా తెలుసు ననుకుంటాడు విజ్ఞానహీనుల మాటలు తెలివనే నిప్పుమీద పడిన మంచు లాంటివి రూపు లేకుండా పోతాయి- క్షణాల్లో

జి అశోక్ వెంకట్, మెట్పల్లి

జీవితాన్ని మీరేవిధంగా నిర్వచిస్తారు?

★ ఏ రోజు కారోజు- నిర్వచించుకుంటూ వుంటాను- జీవితాన్ని!

ప్రేమకు మీరిచ్చే నిర్వచనం?

★ రెండు మనసులు హృదయాలు- కలిసికట్టుగానూ విడివిడిగానూ కొట్టుకుంటూ ఐక్యమై జీవించ కలడం- ప్రేమ అదే జీవితానికి తరగని ఐశ్వర్యం- నిజానికి ఖర్చు చేస్తూన్న కొద్దీ- పెరుగుతుంది

పకడ్బందీగా ప్లాన్ వేస్తాడు

అతడికి చక్కటి అయిడియా వచ్చింది

లలిత ఈ సమయంలో ఇంటిలో ఉండవచ్చు ఊరు చివరగా విశాలమైన వాతావరణంలో నిర్మించబడిన మేడ అది దానికి ఎదురుగా కొద్ది దూరంలో కన్‌స్ట్రక్షన్ అవుతున్న మరో మేడ ఉంది

అక్కడికి చేరుకున్నాడు రంగనాథన్ ఆ కన్‌స్ట్రక్షన్ అవుతున్న మేడ ఎక్కాడు ఆ మేడలో నుండి చూస్తే సరిగ్గాలలిత డ్రాయింగ్ రూం కనిపిస్తోంది

సూట్‌కేస్ ఓపెన్ చేసి టెలిస్కోప్ రైఫిల్ అమర్చాడు డ్రాయింగ్ రూం వైపు గురిపెట్టి ఎదురు చూడసాగాడు

ఓ పది నిముషాలు గడిచాయి

ఆ గదిలోనికి లలిత వినోద్ వచ్చారు ఏదో ఘర్షణ పడుతున్నట్లు కనిపించింది

ఇదేమిటి ఈ సమయంలో ఎందుకొచ్చాడు వినోద్ తను ఓ గంటలో పని పూర్తి చేస్తానన్నానే ఇప్పుడు లలితని షూట్ చేయవచ్చా అనుమానంగా టెలిస్కోప్ రైఫిల్ ఫ్లస్ పాయింట్‌ని నెమ్మదిగా లలిత నుదుటి వైపు ఎడ్జెస్ట్ చేసాడు

ట్రిగ్గర్ నొక్కాడు

అంతే

ఊహించని ఓ సంఘటన జరిగిపోయింది క్షణంలో

* * *

లలిత డ్రాయింగ్ రూంలో

మూడు రోజుల క్రిందట నేను హైదరాబాద్ నుండి తిరిగివచ్చాను నీకు ఫోన్ చేశాను అది ఆ కిరణ్‌గాడు ఎత్తాడు అంటే ఇంకా ఆ కిరణ్‌గాడిని వదలలేదని అర్థం అయ్యింది నేను నీకు ఎన్నో వార్నింగ్‌లు ఇచ్చాను అయినా నీవు ఖాతరు చేయలేదు నా పరువుకు సంబంధించిన ఏ విషయాన్ని నేను తేలికగా వదలను కఠోరంగా చెప్పాడు వినోద్

నీవు ఎన్ని చెప్పు నేను ఆ కిరణ్‌ని వదలను పెళ్లి కూడా చేసుకుంటాను ధైర్యంగా చెప్పింది లలిత

చేసుకుందువుగాని వాడి శవాన్ని వాడు చనిపోయి అరగంట అయ్యింది

కుప్పకూలిపోయింది లలిత లలిత ముఖంలో బాద చూసి కసిగా చెప్పాడు వినోద్–

తల్లితండ్రులు లేరని చిన్నతనం నుండి నిన్ను అల్లారుముద్దుగా పెంచాను కాని నీ ప్రవర్తన నాకు ఇష్టంలేదు మీ ఇద్దర్ని చంపడానికి ఓ కిరాయి హంతకుడిని ఏర్పాటు చేసాను కాసేపటిలో నువ్వూ చస్తావ్

ఆ మాటలు విన్న లలిత కంగారుపడింది వెంటనే ఈ సంగతి పోలీసులకు తెలియజేస్తాను

అంటూ లేచి నిలబడింది

వినోద్‌లో ఆవేశం పెరిగింది

రాస్కెల్ అంటూ ముందుకు కదలి ఆమెను లాగి కొట్టాడు

కాని అలా కదలడమే అతడి ప్రాణాలకు తెచ్చింది

రంగనాదన్ గురిపెట్టబడిన ఫ్లస్ పాయింట్ దగ్గరకు అతడి వీపు వచ్చింది బుల్లెట్ దూసుకువచ్చి అతడి వీపులో దిగబడింది

మొదలు నరికిన చెట్టులా క్రింద పడిపోయాడు వినోద్

రంగనాదన్‌కి విషయం అర్థమైంది వెంటనే క్రిందకు దిగి వినోద్ ఇంటి వైపు పరిగెత్తాడు

తలుపులు దబదబా బాదాడు

లోపల లలితకు అర్థమైంది వినోద్ ఏర్పాటు చేసిన కిరాయి హంతకుడే వచ్చాడని

వినోద్ శవం దగర నుండి హడావిడిగా పరిగెత్తి కిచెన్ రూంలోనికి పోయి తలుపు వేసుకుంది

రంగనాధన్‌లో ఆవేశం పెరిగిపోయింది తను ప్లాన్ చేసిన ఏ మర్డర్ ఇలా బెడిసికొట్టలేదు ఇప్పుడు లలితను అస్సలు వదలడానికి వీలులేదు సాక్షులు ఉండడానికి కుదరదు బలాన్నంతా ఉపయోగించి తలుపు బాది తోసేసాడు

లోపల కిచెన్ తలుపులు పడగొట్టాడు

లలిత కిచెన్ తలుపుల ప్రక్కనున్న మరో ద్వారం గుండా హాలులోకి ప్రవేశించింది

ఆమెను వెంటాడసాగాడు రంగనాదన్

మేడపైకి పరిగెత్తింది లలిత

పిస్టల్‌తో షూట్ చేశాడు తగలలేదు


పరుగు పరుగున మేడపైన గదిలోకి పోయింది గది తలుపులు వేసుకుంది ఆ గదిలో బీరువాలో వినోద్ పిస్తోలు ఉంది గబగబా పిస్తోలు అందుకుంది

తలుపుల వైపు గురిపెట్టి నిలబడింది

పరుగున మేడపైకి వచ్చాడు రంగనాథన్

బిగించిన తలుపులను శక్తిమేరా బాది క్రిందకు పడగొట్టాడు

ఎదురుగా పిస్తోలుతో లలిత



దగ్గరకు రాకు వచ్చావా మరణం తప్పదు కేకవేసింది లలిత

వికటాట్టహాసం చేసి పిస్తోలును ఆమె గురిపెట్టాడు రంగనాథన్

ఆ క్షణంలో ఇరువురి పిస్తోళ్ళు ఒకేస పేలాయి

లలిత నేలకు ఒరిగిపోయింది

రంగనాథన్ గుండెల్లో దిగబడింది లలిత కాలి బుల్లెట్ తను చంపిన ఎందరో మనుష రూపాలు కనిపించసాగాయి అతడికి లీల లీలగా

లలిత శవం నుండి దారాపాతంగా ప్రవహిస్తు రక్తంపై మొదలు నరికిన చెట్టులా పడ ప్రొఫెషనల్ కిల్లర్ రంగనాదన్ అదే గది యిప్పుడు రెండు శవాల రక్తం పారి కలిసిపోతోం

కె.వి.మధుసూదనరావు


'పోయిందే!'
'ఇట్స్ గాన్!'
'గాయబ్!'
పోయిందే!
నొప్పులు, బాధలు తృటిలో సమసిపోగలవు!
పది ప్రకృతిసిద్ధమైన ధాతువులు వుపశమనము చేకూర్చే లేపనముగా సమ్మిళితము చేయబడ్డాయి—అదే అమృతాంజన్. 90 సంవత్సరాలకు పైగా విశ్వసించబడినది.
తలనొప్పి, వొళ్ళునొప్పి, బెణుకు ఏదైనా అమృతాంజన్‌తో మృదువుగా మర్దనా చేయండి. మీరు తెలుసుకోగలిగేలోగానే నొప్పి··· పోయిందే !
అమృతాంజన్
మీ మోముపై చిరునవ్వులను శీఘ్రంగా- తిరిగి వికసింపజేయగలదు!
అమృతాంజన్ లిమిటెడ్
OBM-824 TG R

యువత! కవిత!!

కాలం వలలో

నీవు నిర్వీర్యంగా
వర్తమానాన్ని
చంపుతున్నపుడు
కాలం వలలో
గతం స్మృతులుగా
మిగిల్చేస్తుంది
భవిష్యత్తు ఆశతో
కాల్చేస్తుంది

-వర్ధినీడి సురేష్‌బాబు

మారింది లోకం!

నేడు
గుణవంతునికి కాదు విలువ
ధనవంతునికి!
నేడు
కన్నెల అందమైన మనసులకి కాదు విలువ
కట్నం డబ్బులకి!
నేడు
నిస్వార్థం నిజాయితీలకు కాదు
విలువ
స్వార్థం రాక్షసత్వాలకి!
అందుకే పూర్తిగా మారింది లోకం
అపవిత్రమయ్యింది ధర్మం!

-వి. జయరామిరెడ్డి

జీవనగీతం వినిపిస్తూ

సాగర కెరటాల్లో జలకాలాడి
పూల పరిమళాన్ని పులుముకొని
గాలిలో తేలుతూ
సీతాకోక చిలుకలా
సంగారించుకొని
కోయిల గొంతులోని
తియ్యదనంతో
చిన్నారి పాపలా మురిపిస్తూ
చైతన్య దీప్తిని వెలిగిస్తూ
వెన్నెల్లా పరుచుకొంది పాట
జీవన గీతం వినిపిస్తూ!

కొడిమెల శ్రీరామమూర్తి

వ్యాపారం

పశువుల నుండి కూడా
లాభాన్ని ఎందుతారు కొందరు మనుషులు
మగపెయ్యి పుడితే
పురిట్లోనే దాని పీక నులిమి పారేస్తారు
ఆడపెయ్యి పుడితే
మగపిల్లాడు పుట్టినంత ముచ్చట
మరి అది పాలిస్తుందిగా!
రూపాయి కోసం కక్కుర్తి పడ్డవాళ్ళు
ఆడపెయ్యల మీదుండే
ఆ కొండంత అనురాగంలో
ఆడపిల్లల మీద రవ్వంతుంటే
ఇంటి దూలాలు
పాడు బావులు
కిరోసిన్ డబ్బాలు
ప్రశాంతంగా వుంటాయి!

– మోదు రాజేశ్వరరావు

ఆశావాది

వ్యథల సంగమం నుండి
ఉద్భవించే అశ్రుఘోష
నేటి సగటు వ్యక్తి బాష
చీకట్లో సంచరిస్తూ
సమస్యల్ని సమీక్షిస్తూ
లాగిస్తున్నాడు జీవితం
ఆశ శ్వాసయై
ఉషస్సు ధ్యాసగా!

–జోగారావ్ గుండాన



ఇంద్రుడు-చంద్రుడు

ఇంద్రుడంటావ్!
చంద్రుడంటావ్!!
ఆ పొగడ్తలో ఏముంది
గర్వకారణం?
గురుసతిని కూడినందుకు
చంద్రుడికి ముఖమంతా మచ్చలే!
మునిపత్నిని చెరచినందుకు
ఇంద్రుడికి వొళ్ళంతా చిల్లులే!!

పొన్నాడ కుమార్

మరి చికాకు

ఊహల రెక్కలంటే
ఏమో అనుకున్నాను
కాని–
నా రెక్కలన్నీ తెగిన నాడు తెలిసింది
జీవితం చాప క్రింద నీరు వంటిదని!
గాలి మేడలంటే
ఏమో అనుకున్నాను
కాని–
నా కలలన్నీ కూలిన రోజు తెలిసింది
ఆశలు నీటి మీద రాతలని!
మనసు లేని మనుష్యులంటే
ఏమో అనుకున్నాను
కాని–
ప్రేమించి మోసపోయిన నాడు తెలిసింది
ప్రేమ ప్రేమించు వరకు మాత్రమేనని!

–దాసరి విజయభాస్కర్

మేజిక్

కంప్యూటర్లు తెచ్చి
ఉన్న ఉద్యోగానికి
ఎగనామం పెడుతుంది ఒకప్రక్క!
ఇంటికో ఉద్యోగమని
ఓట్ల కోసం
పడరాని పాట్లు పడుతుంది మరో ప్రక్క!
ఇదే రాజకీయ లాజిక్
అర్థం కాని మేజిక్!

–సూర్యదేవ్



అతను మున్నీ కన్న తండ్రి మధూ   వెనక్కి తిరిగి దగ్గరకు వస్తూ అన్నాడు

ఏమిటి! అతను మాట్లాడేది మైథిలి అయోమయంగా చూడసాగింది

అతను టవల్‌తో ముఖం తుడుచుకుంటూ అన్నాడు

కారణం ఏదైనా కానీ అతను మున్నీ పెళ్ళి బాధ్యత తీసుకుంటానన్న వ్యక్తి అతనికి ఈ విషయం తెలియజేయటం ధర్మమనిపించింది మధూ

మైథిలి ఒక్కసారి అతన్ని కళ్ళెత్తి చూసి మళ్ళీ వాల్చుకుంది

అతను గెడ్డం పైకెత్తుతూ మోహన్ తరచు రాకుండా ఉండాలంటే మన బాంధవ్యమేమిటో అతనికి తెలియాలి అతని జీవితం విలాసవంతం చేసుకోవడానికి అనాడు అతనేం చేశాడో నీ జీవితం సుఖమయం చేసుకోవడానికి అదే పని నువ్వీనాడు చేశావని అతనికి తెలిసి రావాలి అన్నాడు

పద అతను ఒక్కడే ఎంతసేపు ఉంటాడు

మైథిలి భుజాల చుట్టూ చెయ్యి వేసి తీసుకొస్తున్న రజనిని డైనింగ్ టేబిల్ దగ్గర కూర్చున్న ముగురూ నిర్ఘాంతపోయి చూస్తున్నారు

గుమ్మం లోకి రాగానే మైథిలి చప్పున ఆగిపోయి రజని చేయి తీసి రానన్నట్టు చూసింది

హలో

కిటికీ చూస్తున్న మోహన్ చివ్వున తిరిగి చూశాడు ఒకప్పుడు పాలుకారుతున్న ముఖంతో మైథిలి పరిచయం చేసినప్పుడు నగ్గుపడుతూ కరచాలనం చేసిన రజనిని వెంటనే గుర్తుపట్టాడు

మున్నీ ఫోన్‌లో మండిపడ్డప్పుడే వచ్చి ఆరాలు తీశాడు సో ఆ వ్యక్తి రజనీకాంతుడేనన్నమాట

కూర్చోండి   రజని మర్యాదగా సోఫా చూపించాడు

మోహన్ కూర్చున్నాడు

రజని తల త్రిప్పి ఇంట్లోకి చూస్తూ కాఫీ పంపించవోయ్ మధూ అన్నాడు

వెనక్కి చేరగిల బడి కూర్చుని చూస్తున్న మోహన్ వులిక్కి పడ్డాడు ఎంత ధైర్యం వీడికి తనముందే తన భార్యకు ఆర్డర్లిస్తున్నాడు

రజని సరిగ్గా కూర్చుని టీపాయ్ మీది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ తీసుకుని హెడ్డింగ్స్ చూడసాగాడు

మోహన్ చురుకైన కళ్ళు అతన్ని నిశితంగా చూస్తునే ఉన్నాయి

చామన ఛాయగా పొడుగ్గా ఆ వయసుకి తగ్గ లావు కళ్ళ జోడుతో ఉన్న రజని గొప్ప అందగాడేమీ కాదే మరి అతనిలో ఏం చూసి మైథిలి అతన్ని ఆశ్రయించిందో అతనికి అర్థం కాలేదు

సన్నగా గుసగుసలు గుమ్మంలో   కదులుతున్న కర్టెన్ వెనక గాజుల గలగలలు

అతను బిగబట్టిన ఊపిరి ఒక్కసారిగా వదిలాడు

కర్టెన్ తొలగించుకుని శారదాంబ వచ్చింది ట్రేతో

సీరియల్

మైథిలి

కుందుర్తి ఇందిరాదేవి



"ఆంటీ మామయ్య గాలిపటం ఎగరేస్తున్నాడు నేను కూడా వెడతాను ప్లీజ్

మైథిలి విద్యాపతి ఫొటోకి పూలదండ వేస్తోంది స్టూలు కదలకుండా పట్టుకున్న ప్రకాష్ మైథిలి ఊ అనడంతో థాంక్యూ ఆంటీ అని పరిగెత్తి పోయాడు

పెళ్ళి రెండు రోజుల్లోకి వచ్చింది రజని తరఫున అయిదారుగురు కన్నా ఎక్కువ రారని ముందే చెప్పాడు అతనూ అందరినీ ఎలువదలుచు కోలేదు

మైథిలి తరఫున మురళి కుటుంబం తప్ప ఎవ్వరూ లేరు విమల తరఫు వాళ్ళకి మైథిలి సవతి కూతురనే భావన మొదటి నుండీ ఉంది వాళ్ళు ఆ రోజుకి వస్తే వస్తారు లేకపోతే లేదు మేనత్తలు ఎప్పుడో వెలివేశారు

తల్లి అన్నపూర్ణ తరఫున సంబందాలే లేవు మరణించిన తల్లి దేశాలు పట్టి పోయిన తండ్రి మైథిలి మనసులో మెదులుతూనే ఉన్నారు ఆ లోటు బాగా కనబడుతూనే ఉంది

రుక్మిణీ వాళ్ళు రావడానికి ఇంకా నెలరోజులు టైముంది పెళ్ళికి రాలేక పోతున్నందుకు ఆవిడ బాధపడుతూ ఉత రం వ్రాసింది

విద్యాపతి ఫొటోకి దండవెయ్యడం అయింది దిగి స్టూలు జరుపుకుని ప్రక్కనే ఉన్న రజని తండ్రి ప్రకాశరావుకి వేస్తోంది లోపల డైనింగ్ టేబిల్ దగ్గర కూర్చుని పూలు గుచ్చుతూ కబుర్లు చెప్పుకుంటున్నారు శారదాంబ రాద మున్నీ

ఆ రోజు ఉదయమే వచ్చాడు సారది గదిలో నిద్రపోతున్నాడు అందుకని మున్నీ గొంతు తగ్గు స్థాయిలో ఉంది

పెళ్ళి పనులు జరుగుతున్నా మైథిలి మనసులో

(గత సంచిక తరువాయి)

ఎక్కడో అసంతృప్తి లీలగా భయం

మమ్మీ ఎవరో వచ్చారు బుజ్జాయి గాలిలా వచ్చి కబురు కాస్త ఊదేస మాయమైనాడు

ఎవర్రా మైథిలి స్టూల్ దిగి గోడప్రక్కకు లాగి వెనక్కి తిరుగుతూనే బిగుసుకు పోయింది

మనసులో మెదిలే అసంతృప్తి భయం ప్రాణం పోసుకున్నట్టు తోచే సరికి ఊపిరి పీల్చడం మర్చి పోయింది

మైగాడ్! ఇతను ఈ సమయంలో ఇక్కడా

ఎందుకు వచ్చినట్టు తను ఈ భూమ్మీద ప్రాణాలతో ఎక్కడ ఉన్నా వదిలి పెట్టకుండా వెంటాడుతూనే ఉంటాడు

పెళ్ళి చెడగొడతాడా అతని మాట తను విననందుకు ప్రతీకారం కోసం వచ్చాడా

మై గాడ్! అయినా యితనేం చెయ్యగలడు రజని తన పక్కనే ఉన్నాడు సారది బుద్ధిమంతుడు !

లోపలికి రావచ్చా మోహన్ డ్రాయింగ్ రూమ్‌లోకి వస్తూ అన్నాడు

మైథిలి గొంతు ఎండుకు పోతోంది డైనింగ్ హాల్ లోంచి నవ్వులు అలలు అలలుగా తేలివస్తున్నాయి

మోహన్ తలుపుకి ఆనుకుని నిలబడ్డాడు ఆ నిలబడటంలో చూపుల్లో ఏ మాత్రం మార్పులేదు

మరి తన కెందుకింత ఖంగారు!

శుభలేఖ అందింది నువ్వు నాకిచ్చిన మాటేమిటి అతని మాట పూర్తి కానేలేదు మైథిలి గిర్రున తిరిగి లోపలికి పారిపోయింది

లక్ష్మి ఫొటోకి దండ వేస్తున్న మున్నీ మాట్లాడ్డం మానేసి ఆశ్చర్యంగా చూసింది

అందరూ గోడలకు ఈ రోజుల్లో దేవుడి పటాలు అందమైన బొమ్మలు పెట్టుకుంటున్నారు మనమేమో కీర్తి శేషులైన వాళ్ళ ఫొటోలు అలంకరించి పూలదండలు వేస్తున్నాం ప్రపంచాని కంతా వ్యతిరేకమే మనం అంటున్న శారదాంబ ఠక్కున ఆగిపోయింది

విమల ఫొటోకి పూలదండ వేస్తూ ఆవిడ మాటలు చిరునవ్వుతో వింటున్న ి రాధ ఖంగారు పడిపోయింది

గాలిలా దూసుకు వచ్చిన మైథిలి కిటికీలో అద్దం పెట్టి స్టూలు మీద కూర్చుని గడ్డం చేసుకుంటున్న రజని దగ్గరికి పరిగెత్తింది

అతను చప్పున రేజర్ తియ్యబట్టి గానీ లేకపోతే చీరుకుపోయేది అయినా సన్నగా చెక్కుకు పోయినట్టయి తెల్లటి నురగ మీద ఎరుపు ప్రత్యక్షమైంది

మైథిలి వెనుకనుండి అతని మెడ చుట్టూ చేతులు వేసి రజనీ అంది అస్పష్టంగా

గొంతులో ఖంగారు కనిపెట్టిన రజని చప్పున ఎడం చెయ్యి ఆమె తల మీద వేసి ముందుకు లాక్కుంటూ ఏమిటి? అన్నాడు

అతను గడ్డం చేసుకోవడం అయిపోయి నట్టుంది అద్దంలో నుండి అతని కళ్ళలో మెదిలే ఆదుర్దాని చూసి చప్పున కళ్ళు వాల్చుకుని ఆయన ఆయన వచ్చారు అంది కంపిస్తున్న గొంతుకతో

ఆయనెవరు అంటున్న రజని చప్పున ఆగిపోయాడు

మైథిలి పరిస్థితి వాల్చిన కళ్ళు ఆయనెవరో చెప్పకనే చెపుతున్నాయి

రజనీ మైథిలి గొణుగుతున్నట్టుగా అంది

వన్ మినిట్ అతను గడ్డం ఎత్తి రేజర్ పెట్ట బోతూ కదిలించకు అన్నాడు

అతను లేస్తుంటే ఆయన్ని వెళ్ళి పొమ్మని చెప్పు అంది

అలాగే ముందు ముఖం కడుక్కోని

మైథిలి చెంగుతో తెగిన చోట అదు తూ తర్వాత కడుక్కో అంది

మైథిలి గొంతు హఠాత్తుగా మూగ బోతున్నట్టుగా ఉంది అందుకని వెతుక్కుంటున్న ట్టుగా వస్తున్నాయి మాటలు

డోంట్ బి ఎగ్జయిటిడ్ మధూ నేను చెప్తాగా అతను మృదువుగా మందలిస్తు న్నట్టుగా అని బాత్‌రూమ్‌లోకి వెళ్ళాడు

అతను ముఖం కడుగుతుంటే గుమ్మంలోకి వచ్చిన మైథిలి కనబడింది

రజనీ

ఊ

ఆయన శు బ లే ఖ అంటారేమిటి?

అవును అతనికీ పంపాను అద్దంలో నుండి మైథిలి ముఖం రజనీకి స్పష్టంగా కనిపిస్తోంది

చివ్వున తలెత్తింది మైథిలి

జరిగిన కథ –15 స్త్రీలోలుడైన మోహన్‌ను మైథిలి పెళ్ళాడుతుంది లంచాలకు అలవాటు పడి ఉద్యోగం పోగొట్టుకొని బిజినెస్‌లోకి దిగుతాడు ఒక విధవను వివాహం చేసుకుంటాడు. ఇది తెలిసి మానసిక వ్యధకు గురైన మైథిలి, కూతురు మున్నీని తీసుకుని హైదరాబాద్ వెళ్ళి ఉద్యోగంలో చేరుతుంది. చాలా ఏళ్ళ తర్వాత కలిసిన చిన్ననాటి స్నేహితుడు రజనీకాంత్ శారీరకంగా మైథిలికి దగ్గరవుతాడు. ఉద్యోగం మానేసి తనతో వుంటే కూతురి పెళ్ళి బాధ్యతను తాను వహిస్తానంటాడు మోహన్ అందుకు అంగీకరిస్తుంది మైథిలి కాని ఆత్మహత్యకు పూనుకొనే సమయంలో రజని అడ్డుకొని తన దానిగా తనింటికి తీసుకువెళ్తాడు తన దూరపు బంధువు సారథితో మున్నీ వివాహం ఖాయపరుస్తాడు.

ఛాయాచిత్రం



వినీలాకాశంలో శునక విన్యాసం

జీవితంలోని గొప్ప అనుబవాల్లో పాలుపంచుకోని మిత్రుడు మిత్రుడు కాదు కదూ? పారాచ్యూట్ సహాయంతో వినీలాకాశంలో ఎంతో మంది విన్యాసాలు చేయటం సహజమే కాని శునకరాజం ఆ సాహసం చేసిందంటే ఆశ్చర్యంగా వుంటుంది సరికదా విచిత్రమే మరి!

బ్రిటిష్ పారామ్యాటిస్ట్ ఎటి రెనోల్స్ తన స్నేహితుడు అమంద కెన్నీని తీసుకొని కటీ అనే కుక్క నడుముకి బెల్టు కట్టుకొని పారాచ్యూట్ సహాయంతో పైన ట్రిప్పు కొట్టి సురక్షితంగా క్రిందకు దిగాడట దీగీదిగడంతోనే కటీ తోకాడించిందట గొప్ప ఘనకార్యం చేసి వచ్చినట్టు ఘనకార్యం కాక మరి ఏమిటి? వినీలాకాశంలో విన్యాసాలంటే మాటలా!

మైథిలి వస్తుందేమో అనుకున్నాడతను వంట మనిషి కాబోలు

టీపాయ్ మీద ట్రే పెడుతుంటే అనిపించింది ఈవిడని ఎక్కడో చూసినట్టు

ఆవిడ తాపీగా కూర్చుని కాఫీ కప్పు మోహన్‌కి అందించింది

థాంక్స్ అతను సిప్ చెయ్యబోతూ చప్పున ఆగిపోయాడు

ఆ ముసలావిడ రజని చేతిలోని పేపర్ తీసుకుంటూ కాఫీ తీసుకో అంది

తర్వాత పేపరు చదవసాగింది సీరియస్‌గా

మోహన్ అదిరిపోయాడు బాప్‌రే ఈ ఇంట్లో వంట మనిషి కూడా ఇంగ్లీష్ పేపర్ చూస్తుంది సోఫాల్లో కూర్చుంటుంది అదీ యజమాని ప్రక్కన పరాయి వాడి బార్యాబిడ్డల్ని ఇంట్లో పెట్టుకున్న వాడికి ఎక్కువ తక్కువలు తెలీవేమో!

రజని సాసర్లో కొద్దిగా కాఫీ వంచి తీసుకోమ్మా అన్నాడు

మోహన్‌కి ఒక్క క్షణం ఊపిరి తిరగలేదు మెరుపులా గుర్తుకొచ్చింది అప్పుడు

ఇరవై సంవత్సరాల నాడు తన పెళ్ళి చూపులు జరుగుతుంటే కాఫీ పట్టుకొచ్చిన స్త్రీ

ఎంత మార్పు కళా కాంతులు కోల్పోయి బోసిగా ఉన్న ఆవిడ ముఖంలో ఆ నాటి అందచందాలేవి?

జీవితంలో అనేక కష్టాల కోర్చి జీవిత రథాన్ని లాక్కొచ్చిన శారదాంబ నిజంగానే వయసుకి మించి కనబడుతోంది

కొడుకు అందించిన సాసర్ అందుకుని కాఫీ మెల్లగా చప్పరిస్తున్న ఆవిడ ఆక్షణంలో రాజమాతలా తోచింది

ఆ తల్లీ కొడుకుల అనుబంధాలు చిన్న చిన్న విషయాల్లో కూడా ఎలా ప్రస్ఫుట మవుతాయో అతనికి తెలిస్తే అంతలా ఆశ్చర్య పోయేవాడు కాదు

కొడుకు తన కిచ్చింది కాఫీ కాదు అమృతం అన్నట్టు గర్వంగా చూస్తున్న ఆవిడలో ఆ క్షణం తల్లి కనిపించింది

చిన్న చిన్న ఆప్యాయతలు తన నుండి తల్లి ఎంతగానో ఆశించింది

కానీ తనకి తల్లి మనసు గ్రహించే సమయమేది తన సంతోషం చూసుకోడానికే టైం చాలేది కాదు

తల్లి జ్ఞాపకం అతని మనసులో ముల్లు గుచ్చుకున్నట్టయింది

వెనక్కి వాలి కాఫీ సిప్ చేస్తున్న రజనిలో హుందాతనం ఉంది తల్లిని పలకరించడంలో ఆప్యాయత ఉంది

కళ్ళ జోడులోంచి కనిపిస్తున్న కళ్ళలో గంబీరత ఉంది

తన కళ్ళల్లో చంచలత్వం ఉందిట చిలిపి తనం ఉందిట అంతకు మించిన కోర్కె ఎల్లప్పుడు తొంగి చూస్తునే ఉంటుందిట పరిచయస్తులు అందరూ అదేమాట అంటారు

మోహన్ అనీజీగా కదిలాడు

అది గమనించి కాఫీ కప్పు టీపాయ్ మీద ఎట్టేస్తూ చెప్పండి అన్నాడు రజని

మోహన్‌కి ఎలా మొదలు పెట్టాలో అర్థం కావడం లేదు లోపల రాధ కర్టెన్ చాటునుండి కుతూహలంగా చూస్తూ చాలా అందగాడు సుమా అంది

మున్నీ బయటకు రాబోతుంటే మైథిలి చెయ్యి అడ్డు పెట్టి ఆపేసింది

తోటలో నుండి ఎల్లల అల్లరి వినిపిస్తోంది రాధ పిల్లలు బెడ్‌రూమ్‌లోకి పరిగెత్తి కిటికీలో నుండి మోహన్ ఆగమన వార్త చెప్పింది బర్తకి

మురళి ఖంగారు పడి ఎల్లల్ని ఆడుకోమని హెచ్చరించి గబగబా వచ్చాడు

మైగాడ్! మురళి తనకి సిగరెట్టు అద్దెకి డిటెక్టివ్‌లు తెచ్చి పెట్టిన మురళి మోహన్ విస్మయంగా చూశాడు

అసలు అతడు వచ్చిన ఉద్దేశం వేరు మైథిలి తనని తిరస్కరించిందనే కసి నరనరంలోనూ ఉంది

తన సహాయ సహకారాల కోసం తనకి దాసోహమని తలవంచిన మైథిలి తన అవసరం లేకుండానే పెళ్ళి సంబంధం కుదుర్చుకుని ఏకంగా శుభలేఖ పంపించింది

కూతురి పెళ్ళి తనకి తెలియ జేయకుండా నిశ్చయించినందుకు ఆమెను నిందించాలని మాటలతో చిత్రవధ చేయాలని మైథిలి బయంతో కృంగిపోతే గర్వంగా చూడాలని అనుకున్నాడు రకరకాలుగా ఊహించుకుంటూ వచ్చాడు

ఇప్పుడిక్కడ పూర్తి వ్యతిరేకమైన పరిస్థితి ఎదురైంది

వాళ్ళందరూ తాపీగా కూర్చుని ఎదురుగా కూర్చోబెట్టి అపరాధిలా ట్రీట్ చేస్తున్నారనే ఫీలింగ్

మా అమ్మాయి వెడ్డింగ్ కార్డ్ అందింది చివరికి ధైర్యం చేసి ఎలాగో అన్నాడు

మీరు వస్తారని నాకు తెలుసు రజని తాపీగా అన్నాడు

ఏమిటి ఇతడి ఉద్దేశ్యం! మోహన్ చురుగ్గా చూశాడు

చాలా రోజుల క్రితం మా అమ్మాయి పెళ్ళి విషయమై మైథిలి కబురు చేసింది వచ్చాను వాళ్ళతో మాట్లాడ్డానికి మంచిరోజు కనుక్కుని మళ్ళీ కబురు చేస్తానంది దానికీ సరే అన్నాను కూతురి పెళ్ళి విషయాలు మాట్లాడ్డానికి రావలసిన వాణ్ణి మోహన్ వ్యంగ్యంగా అన్నాడు

చివరికి బా ర్య రెండో పెళ్ళి విశేషాలు మాట్లాడ్డానికి రావలసి వచ్చింది

మైథిలి గోడకి బల్లిలా కరుచుకు పోయింది సిగ్గుతో తలెత్తలేక పోయింది మున్నీ రాధ లకు దూరంగా పారిపోవాలనుకుంది

కానీ కాళ్ళు ఒక్క అంగుళం కూడా కదలవే ?

మోహన్ మాటలు వినగానే మురళి తారా జువ్వలా లేచాడు

బార్యా! ఎంత ధైర్యం నీకు దాన్ని కాల్చుకుతిని మానసికంగా చిత్రవధ చేసి దాని మానాన దాన్ని గాలికి వదిలి నీ సుఖం నువ్వు చూసుకున్నప్పుడు అవసరం లేని బార్య ఇప్పుడెందుకు? ఏ అధికారంతో నా భార్య అంటున్నావు కూతురి బారసాల రోజు తండ్రి అన్న రెండక్షరాల్ని పాడు చేసి పెళ్ళి చేసుకుని ప్రేమయాత్రలకు వెళ్ళినప్పుడు కూతురు గుర్తు రాలేదు ఇన్ని సంవత్స రాల్లో దాన్ని గురించి క్షణమైనా ఆలోచించావా

మురళీ రజని మందలిస్తున్నట్టుగా అన్నాడు చూపులతో కంట్రోల్ చేస్తున్నాడు

మోహన్ ఒక్క క్షణం తడబడ్డాడు మరుక్షణం అతని లోని మృగం నిద్రలేచింది

అవన్నీ యిప్పుడనవసరం మున్నీ పెళ్ళి బాధ్యత నా మీద పెట్టినప్పుడు నన్ను సంప్రదించకుండా దాని పెళ్ళి నిశ్చయం చేయచ్చా నా కూతురి మీదనాకు ప్రేమ ఉండదా

ఆ అనుమానం వచ్చినందుకే మీ ప్రమేయం పెట్టుకోలేదు రజని గంభీరంగా అన్నాడు

అది నా కన్న కూతురు మోహన్ ముఖం ఎర్రబడింది

మీరు ఆ బందానికే కట్టుబడి ఇన్ని సంవత్సరాల తర్వాతైనా మున్నీ భవిష్యత్ గురించి ఆలోచించి ఉంటే మైథిలి మీ బార్యగానే మిగిలి పోయేది

అతని మాట పూర్తి కానేలేదు మోహన్ ఆగ్రహంగా అన్నాడు

నా బార్యగా మిగుల్చుకోవాలని మొదటి నుండీ తాపత్రయ పడుతూనే ఉన్నాను నా పరిచయస్తులతో బార్యతో ఎల్లలతో మున్నీ పెళ్ళి నేనే చేస్తున్నానని చెప్పాను ఇప్పుడు పదిమందిలో పలచనయ్యేలా చేశారు మీరు

మీకు లంచాలు తీసుకునే అలవాటున్నట్టు జ్ఞాపకం మోహన్ ముఖం అవమానంతో కందిపోయింది

మున్నీ పెళ్ళి చెయ్యడానికి మీరు తీసుకునే లంచం ఏమిటో కూడా చెప్పారా రజని ఆవేశపడకుండా తాపీగా అడిగాడు

మోహన్ ముఖంలో రక్తం యింకి పోయింది పిడికిళ్ళు బిగుసుకున్నాయి

కిట్టడు గదా కొంపదీసి కర్టెన్ చాటు నుండి తొంగి చూస్తున్న రాధ సందేహంగా అంది

మరుక్షణం మైథిలి గాలిలా దూసుకు వచ్చి రజనీ అంది ఖంగారుగా

తన భుజం మీద ఉన్న మైథిలీ చేతిని ఏమీ ఫరవాలేదన్నట్టు నిమిరాడు రజని

మోహన్ కళ్ళు బగు మన్నయి తనెంతగానో మోజుపడే బార్య తనెదురుగానే ఎవడితోటో అంత సన్నిహితంగా ఉండటం చూస్తే చిర్రెత్తుకు వచ్చింది

మిస్టర్ మోహన్ మున్నీ పెళ్ళయి బర్తతో వెళ్ళి పోతుంది మీరిక ఏ కోర్టుకి వెళ్ళి సాధించే దంటూ కూడా ఏమీ లేదు మున్నీ చిన్న ల్లకధు మీరు మున్నీ కన్నతండ్రిగ ఆశీర్వదించి మర్యాద నిలబెట్టుకోండి

నా బార్యా బిడ్డల్ని ఇంట్లో పెట్టుకుని బ్రతికేస్తున్న వాడివి నాకు మర్యాద గురించి చెప్తున్నావా

పులిలా ఉరక బోతున్న మురళిని రజని చప్పున చెయ్యి పట్టి ఆపేశాడు

నేను తప్పుపని ఏమి చెయ్యలేదే ప్రశాంతంగా అంటున్న రజనీని తెల్లబోయి చూశాడు మోహన్

మీ బార్యా బిడ్డలు నా జీవితంలోకి అడుగు పెట్టిన తర్వాత నేను నిజంగానే సుఖపడు తున్నాను



నాలుగు చేతుల నటరాజ్!

కళ్ళు లేవు నారాయణా? కాళ్ళు లేవు నారాయణా అంటూ అడుక్కుతినే వాళ్ళను ఎరుగుదుం మనం. కాని – నాలుగు చేతులు నారాయణా అంటూ రామేశ్వరంలో గత ముప్పయి అయిదు సంవత్సరాలుగా భిక్షాటన వృత్తిగా జీవిస్తున్న ఎన్. నటరాజన్ చాలా విచిత్రమైన జీవి. అతనికి పొట్టమీద నుంచి రెండు చేతులు అదనంగా లోపలి వైపుకి తిరిగి– పుట్టుకతోనే వున్నాయి. అయితే పాపం ఒకకాలు అవిటిదై పోయింది. కర్ర పట్టుకుని కుంటుతూ కాలక్షేపం చేస్తాడు.

అతని కుటుంబంలో ఏడుగురు అన్నదమ్ములు, అప్ప చెల్లెళ్ళు వున్నారు! ఎవ్వరికి ఎటువంటి వింత అవిటితనమూ లేదు. ఈ నటరాజన్‌కే పాపం యిట్లా అయింది. అయితే నటరాజన్ తనకో ప్రత్యేకత వున్నందుకు ఈశ్వరుణ్ణి దూషించకుండా– పూజలు చేస్తూనే రామేశ్వరం యాత్రీకులకు తప్పనిసరి దర్శనీయ వ్యక్తిగా బ్రతుకుసాగిస్తున్నాడు.

–వినూ



మైథిలి

ఎంత సుఖంగానో తెలుసా? ఇరవై సంవత్సరాల క్రితం పితంతువైన సుధారాణిని చేసుకుని మీరు ఎంతగా సుఖపడ్డారో, ప్రస్తుతం భర్త నిర్లక్ష్యానికి గురైన మైథిలిని చేసుకుని నేనూ అంత సుఖంగానూ ఉన్నాను. కాకపోతే మీది యుక్త వయస్సు, నాది నడివయసు....."

రజని ఆదర్శాలు వల్లె వేస్తాడని తెలుసు. కానీ వాటిని చేతల్లో కూడా ఇంత హుందాగా చూపించ గలడని వారు ఊహించలేదు. అందుకే ఒక్క క్షణం విస్మయంగా చూశారు.

అభినందిస్తున్నట్టుగా ఓ గాలి తెమ్మెర మృదువుగా అతన్ని స్పృశించింది.

సోఫా మీద ఉన్న మైథిలి వ్రేళ్ళు నగ్నంగా ఉన్న అతని భుజాలను అభిమానంగా నొక్కాయి.

నిశ్చేష్టుడిలా చూస్తున్న మోహన్ కళ్ళల్లో హిమ వన్నగంలా ఎదిగిపోతున్న వ్యక్తిత్వంతో గంభీరంగా చూస్తున్న రజని ముందు తనో మరుగుజ్జనే ఫీలింగ్.....

ఏ మాత్రం ఆవేశపడకుండా ప్రశాంతంగా ఉన్న రజని, ధీమాగా నిటారుగా నిలబడ్డ మైథిలి ఆక్షణం మేడ్ ఫర్ ఈఛ్ అదర్‌లా తోచారు.

"ఆలోచించండి మిస్టర్ మోహన్. మీరు సుధారాణి కిచ్చిన అండదండలు అయ్‌మీన్ రక్షణ, పెళ్ళి వగైరాలే నేనూ మైథిలి కిచ్చింది. ఇన్ని సంవత్సరాలు ఎవరు బ్రతుకు వారు బ్రతికి ఇప్పుడు విడాకులు పుచ్చుకోవాలనుకోవటం వెర్రి తనం. విడాకులంటే చలాన్ కట్టి సర్టిఫికేట్ తీసుకోవటమే. కానీ ఆ సర్టిఫికెట్ రావాలంటే నెలలే పట్టచ్చు. సంవత్సరాలే పట్టచ్చు. కాబట్టి ఏవిధంగా చూసినా మీరు మైథిలి జీవితంలో జోక్యం చేసుకోడం కంటె మానెయ్యటం బెటరనిపిస్తోంది....."

మోహన్ ఆలోచిస్తున్నాడు. తనకు ఏవిధమైన ఛాన్స్ యివ్వకుండా అన్ని దారులూ మూసేస్తూ వస్తున్నాడు రజని. కాబట్టే తను మాట్లాడ లేక పోతున్నాడు.

"ఆడవాళ్ళంటే ఆట బొమ్మలు కారు మిస్టర్ మోహన్. వాళ్ళకీ వ్యక్తిత్వం ఉంటుంది. వాళ్ళకీ కోపతాపాలుంటాయి. నీతి నియమాలు ఉంటాయి. వారి అభిరుచుల్ని గౌరవించాల్సిన బాధ్యత మనకి ఎల్లవేళలా ఉంటుంది......

మీ జీవితాన్ని మీరెలా తీర్చి దిద్దుకున్నారో, తన జీవితాన్ని కూడా మైథిలి తనకి నచ్చిన రీతిలో మలుచుకుంది. ఇందులో హక్కులు, సాంప్రదాయాల ప్రసక్తి దేనికి?"

రజని నిలదీస్తున్నట్టుగా అన్నాడు.

మోహన్ రెండు మోకాళ్ళ మధ్య చేతులు పెట్టుకుని కళ్ళు వాల్చుకుని మౌనంగా వింటున్నాడు.

(ఇంకా ఉంది)

విద్యార్థులలో అశాంతి ఎందుకు?

విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని గడపటం జ్ఞాన సముపార్జన చేయడం ఇక్కడ తరతరాలుగా వస్తున్న సంప్రదాయం అయితే ప్రస్తుతం మాత్రం విద్యార్థిలోకంలో ఒక విచిత్రమైన పరిస్థితి చోటు చేసుకొంది ఈ అశాంతికి మూలకారణాలను అన్వేషిస్తూ వాటికి పరిష్కార మార్గాలను కూడా సూచిస్తున్నారు మచిలీపట్నం హిందూ కళాశాల ప్రిన్సిపల్ శ్రీ జి శ్రీరామమూర్తిగారు

ఏ ఇద్దరు వ్యక్తులు కలిసినా ఆ ఇద్దరూ విద్యార్థుల తల్లిదండ్రులూ కావచ్చు ఎడ్యుకేషన్ డిపార్టుమెంటుకు చెందిన ఆఫీసర్లూ కావచ్చు అధ్యాపకులూ కావచ్చు మాట్లాడుకొనే సమయంలో విద్యార్థులను గూర్చి ప్రస్తావన వస్తే ప్రస్ఫుటంగా వినబడే విషయం వారిలోని అశాంతి అయితే దీనికి

"నిరుద్యోగ సమస్య"

కారణాలేమిటి? అందరికీ ఆందోళనా ఆవేదనా కలిగించే ప్రశ్న యిది

విద్యార్థిలోకంలో త్వరత్వరగా వస్తూ ఉన్న హానికరమైన పరిణామాలన్నింటిలోనూ ప్రముఖమైంది క్రమశిక్షణారాహిత్యం దీనికీ తద్వారా విద్యార్థుల్లో అశాంతికీ ప్రత్యక్షంగానూ పరోక్షంగానూ కూడా సంఘ విద్రోహ శక్తులూ వారు నడిపించే స్వార్థపూరిత రాజకీయాలూ కారణమవుతున్నాయి ఈ సంఘ విద్రోహ శక్తులు కులమూ మతమూ వంటి వాటిని స్వార్థపూరితమైన తమ రాజకీయాలకు ఆధారంగా చేసుకొని అమాయకులూ ఉత్సాహవంతులూ ఐన విద్యార్థులను రెచ్చగొడుతున్నాయి యువకులైన వీరు తమ శక్తినీ బాధ్యతనూ గుర్తించి సంఘ విద్రోహ శక్తుల కబంధ హస్తాల నుండి బయటపడ కలగాలి అప్పుడు తప్ప ఈ అశాంతి నుండి విద్యార్థిలోకానికి విముక్తి లభించదు

విద్యార్థులు అశాంతిపాలు కావడానికి మరో కారణం నిరుద్యోగ సమస్య విద్యార్థులని భూతంలాగా వెంటాడి భయపెడుతోంది ఇది అయితే వీరు కనుక కొన్ని విషయాలలో సరైన ప్రమాణాలను పాటిస్తే ఇప్పుడు ఈ దశలో కూడా ఈ నిరుద్యోగ భూతాన్ని బయటకు గెంటవచ్చు

కష్టపడే స్వభావం పనిచేసే విధానంలో నేర్పు వంటి మంచి గుణాలను అలవడ చేసే విద్యా విధానం ప్రస్తుతం కావాలి ఇలాంటి విద్యావిధానాన్ని అమలుపరచడం మీద మనం దృష్టిని కేంద్రీకరించాలి ఇలాంటప్పుడే అధ్యాపకుడు కీలకమైన పాత్ర వహించి తన వ్యక్తిత్వంతో విద్యార్థిని ప్రభావితం చేయాలి



జి శ్రీరామమూర్తి
ప్రిన్సిపాల్ హిందూ కళాశాల
మచిలీపట్నం

ప్రస్తుతం అమలులో ఉన్న పరీక్షా విధానం కారణంగా విద్యార్థిపై పడుతున్న భారాన్ని తగ్గించాలి పరీక్షే పరమావధిగా భావించే విద్యా విధానం మారాలి

విద్యార్థులలో అశాంతి అలజడులకు తల్లిదండ్రుల బాధ్యత కూడా తక్కువైనదేమీ కాదు వీరు పిల్లల పట్ల తమ బాధ్యతల్ని నెరవేర్చడంలో విఫలమవుతున్నారు కళాశాల అధిపతులు తల్లిదండ్రులను వారి బాధ్యతలను గుర్తించేటట్లు జాగృత పరచాలి

ప్రస్తుతం మళ్ళీ ఉన్నత విద్యా వ్యాప్తికి ప్రాధాన్యమియడం జరుగుతున్నది దీనివల్ల రాశి పెరుగుతుందే తప్ప వాసి పెరగదు

కళాశాలలు విజ్ఞాన నిలయాలు కావాలి కాని కార్ఖానాలు కాకూడదు విద్యార్థి వ్యక్తిత్వం పరిపూర్ణ వికాసం చెందడానికి దోహదం చేసే చర్యలు తీసుకొనడం అవసరం గురుశిష్య సంబంధాలు బలపడాలి క్లాసు రూమ్ డిస్కషన్స్‌ని ఏర్పరచడం వల్ల ఎక్స్‌ట్రా కరిక్యులర్ యాక్టివిటీస్‌ను ప్రోత్సహించడం వల్ల ఇది ఒనగూడుతుంది కళాశాలల అధిపతులూ ప్రభుత్వమూ కూడా దీనికి అవసరమైన బ్యాక్‌గ్రౌండ్‌ను ఏర్పరచాలి

విద్యార్థులు సహజంగా మంచి వాళ్ళు వాళ్ళకు సరి అయిన మార్గదర్శకత్వం లభిస్తే ఉత్తమ లక్ష్యాలను సాధించకలుగుతారు అంతేకాదు నిరాశా నిస్పృహలు వారి మధ్య నుండి పారిపోతాయి అని అంటారు శ్రీ జి శ్రీరామమూర్తిగారు

(సేకరణ డాక్టర్ మంగళగిరి ప్రమీలాదేవి)

దెబ్బతిన్న శక్తికపూర్



తానో పెద్ద హీరోనైపోయానని శక్తికపూర్ ఢంబాలు పలుకుతున్నాడట. కె. సి. బొకాడియా, పహలాజ్‌నిహలానీలు ప్రముఖ హీరోయిన్లతో నటించేందుకు యితన్ని బుక్ చేశారట. బుక్ చేయటంతోనే హీరోనైపోయానని కాలరెగరేస్తున్నాడట శక్తి. ఇంతకీ ఆ చిత్రాల షూటింగ్ కూడా ప్రారంభంకాలేదు సరికదా, యిన్నాళ్ళూ దొరికిన విలన్ పాత్రలు కరువైపోయాయట. ఢంబాలు పలికి దెబ్బతిన్న శక్తికపూర్ నెత్తీ నోరూ కొట్టుకుంటూ 'విలన్ పాత్రలు పోషించనని అనలేదు. హీరోగా ఆఫర్లు వస్తున్నాయని మాత్రమే అన్నాను' అని మొత్తుకుంటున్నాడట. అంతా అయిపోయాక యిప్పుడు పశ్చాత్తాపపడి లాభమేముంది? ఢంబాలు పలక్కుండా వుంటే పోయేది? చేసేదేంలేదు. ప్చ్....!

ఎవరు వాళ్లు?

ఘండికోట బ్రహ్మాజీరావు

"అయ్యా! మీకే చెప్పేది! కృష్ణా ఎక్స్‌ప్రెస్‌లో సీట్లే ఉంటాయి బెర్తులు లేవు ఇది ఫస్టు క్లాసు వెయిటింగ్ రూము రెండో తరగతిలో బెర్తులు రిజర్వయితే ఇందులో పడుకో నిస్తారు కాని కృష్ణాకి బెర్తుల్లేవు కదా! కాబట్టి మరెక్కడో ఈ రాత్రికి ఇబ్బంది పడండి అంది వయసులో నున్న బేరరు

అమ్మాయ్! ఈ విషయాలన్నీ నాకు తెలుసు ఇక్కడికి రాకముందు స్టేషనికి అటు వేపుండే సత్రవులోను ఇటువేపు సత్రవులోను గది కోసం ప్రయత్నించాను కొండమీద చాల మంది పనివాళ్లు యిళ్ళు విరక్కొట్టి తిరిగి కడుతున్నారట అందుచేత వాళ్ల కుటుంబాలని వీలయినంత వరకు ఈ సత్రవుల్లో నింపేశారు నాలుగయిదు హోటళ్లలో గది కోసం ప్రయత్నంచేశాను అసలు గదులు లేవు. ఒకటో రెండో దొరికినా బాగు లేవు టిక్కట్టు కొనుక్కున్నాను నువ్వన్నట్లే ఉదయం ఎక్స్‌ప్రెస్‌లో సీటు మాత్రమే రిజర్వయింది పగలల్లా క్యూలలో నిలబడి చాల ఎండబడి పోయాను మామూలు యాత్రికుడిగా అన్ని యిబ్బందులూ పడి ఇక్కడికి చేరుకున్నాను అన్నాడా ప్రయాణికుడు

అతని దగ్గిర అటాచీ మాత్రమే ఉంది మనిషి ముఖం చెమటలు అరిపోయి జిడ్డోడుతూ ఉంది తల మీద జుత్తు చెదిరింది మాటి మాటికి అతను కళ్లద్దాలు బుష్ షర్ట్కి తుడుచు కుంటున్నాడు

అన్నీ బాగానే ఉన్నాయ్! నాది పగలు డ్యూటీ సాయంకాలం ఏడు గంటలకే వెళ్ళిపోయె దాన్ని నా రిలీవరింకా రాలేదు నేనేదో మెత్తబడి మిమ్మల్ని లోపలికి రానిచ్చినా అవిడ మాత్రం విధిగా మిమ్మల్ని పైకి పంపుతుంది చండశాసనురాలు! రైల్వే రూల్సన్నీ ఆమెకే తెలుసు అప్పుడు మీరు విచారించ వలసి ఉంటుంది ఇప్పుడే ప్లాట్‌ఫారమ్ మీద ఏదో బెంచి చూసుకొని కూర్చుంటే మంచిది వేళ మించితే కొండ దిగిన మనుషులు నిండిపోయి ప్లాట్‌ఫారమ్ మీద జాగా కూడ దొరకదు

అవిడ వచ్చేలోగా స్నానం చేసి బట్టలు మార్చుకుంటాను ఆమెను బ్రతిమాలు కుంటాను అంతకీ కాదంటే పైకి పోతాను అంతవరకు నన్ను లోపల ఉండడానికి సమ్మతించు

మీరు పెద్ద మనుష్యులు అంతకు మించి ఏం చెప్పేది? ఆమె నిర్మొహమాటంగా పొమ్మంటే బాధపడతారు

అతను మరేం మాట్లాడ లేదు బేరరును దాటుకొని వెయిటింగ్ రూములోకి ప్రవేశించి మళ్లా వెనక్కి వచ్చాడు

ఇంతకూ రాత్రి డ్యూటీ బేరరు పేరేమిటి?

చంద్రమ్మ!!

చంద్రమ్మ పేరు రెండుసార్లు మననం చేసుకొని అతను లోపలికి పోయాడు టేబిలు మీద అటాచీ ఉంచాడు సబ్బుపెట్టి తువాలు తీసుకొని స్నానాల గదిలోకి ప్రవేశించాడు పైపు లోంచి పడ్డ నీళ్ళు చాల వేడిగా ఉన్నాయి బాల్చీలో నీళ్ళు పట్టి అవి చల్లారడానికి ఓ పది నిమిషాలు వేచియుండి, స్నానం ముగించుకొని వచ్చాడు

అతను తిరిగి రూములోకి వచ్చేసరికి గేటు దగ్గిర పగలు డ్యూటీ బేరరు లేదు ఆమె జాగాలో ఒక కుర్రాడు స్టూలుమీద కూర్చున్నాడు

ఆ ప్రయాణికుడు పలుచని పంచె అటాచీ లోంచి తీసి కట్టుకున్నాడు బనియను తొడుక్కున్నాడు తువాలు టేబిలు మీద ఆరేశాడు తల దువ్వుకొని కుర్చీమీద కూర్చున్నాడు

అప్పుడో ఆవిడ సుడిగాలిలా వెయిటింగ్ రూములోకి ప్రవేశించింది ఆమె చక్కని షిఫాన్ చీర కట్టుకుంది మాచింగ్ బ్లౌజు తొడుక్కుంది చక్కగా చుట్టిన ముడిలో పూల దండలు తురుము కుంది ఆమె ముఖం మీద స్పష్టంగా పెద్ద బొట్టు కనిపిస్తోంది తెల్లటి రుమాలుతో ముంగురులు పక్కకు తోసుకొని గది నలు పక్కల సామాను కోసం చూసి తరువాత కుర్చీమీద కూర్చున్న ప్రయాణికుడి దగ్గిరికి విసురుగా వచ్చింది

అయ్యా! మీది టిక్కట్టా పాసా? ఆమె అడిగింది

టిక్కట్టు అన్నాడతడు

పుస్తకంలోకి ఎక్కించారా?

లేదు

గేటు దగ్గిర చిన్న టేబిలు మీద నున్న రిజిస్టరు అతని ముందు పెట్టి తిరిగి వెనక్కి పోయింది తలుపు దగ్గిరున్న ఇందాకటి కుర్రాడు ఇంక వెళ్ళిపోలేదు

ఒరేయ్ రాముూ! నేనొచ్చేదాకా ఉండు

జవాబు వినకుండా ఆమె గాలివానలా వెళ్ళి పోయింది

కుర్చీమీద కూర్చున్న ప్రయాణికుడు అన్నీ చూస్తూ మెల్లిగా తలూపాడు ఎదురుగుండా టేబిలుమీద ఆమె తెరచిన రిజిస్టరు మూసి వేశాడు పది నిమిషాలు ఏదో ఆలోచిస్తూ కూర్చున్నాడు తరువాత ప్లాట్‌ఫారమ్ మీద నాలుగు అరటిపళ్ళు కొని తెచ్చుకొని తిన్నాడు తొక్కలు వేస్టు బాస్కెట్‌లో జాగ్రత్తగా పడేశాడు అటాచీ నుంచి ఒక బల్ల పరుపు సీసా తీసి మంచినీళ్ళు తాగాడు ఇంకా మరో పది నిమిషాలు అలా కూర్చున్నాడు చేతి వాచీ చూసుకున్నాడు ఎనిమిదిన్నర దాటింది కుర్చీలో కూర్చోడానికి ఓపిక మరిలేక ఆరిపోయిన తువాలు నేలమీద పరుచుకొని తలకింద అటాచీ ఉంచి పక్కని ఫంట్సాము బుష్ కోటు పెట్టుకొని పడుకున్నాడు

అతనికి నిద్ర పట్టింది

ఉన్నట్టుండి అతనికి తెలివి వచ్చింది

వెయిటింగ్ రూము ద్వారం వేపు అతను చూశాడు

ద్వారం దగ్గిరే ఉన్న టేబిలు ముందు ఇందాకటి కుర్రాడే నిలబడి ఉన్నాడు కుర్చీలో రాత్రి డ్యూటీ బేరరు కాబోలు కూర్చుంది ఆమె తెల్లటి చీర కట్టుకుంది తెల్ల రవిక తొడుక్కుంది ఆమె జడముడిలో పూల సరాలు లేవు

ఆమె కుర్రాడి నడుగు తోంది

ఇంకా నీలమ్మేం చెప్పింది?

నువ్వు చండశాసనురాలవని రూల్ మాస్టరువని చెప్పింది ఇంతకీ ఆ మనిషి రేపు కృష్ణాతో పోతున్నాడు బతిమాలు కున్నాడు స్నానం చేసుకోడానికి బట్టలు మార్చుకోడానికి అనుమతి యిమ్మన్నాడు చంద్రమ్మా సెకండు క్లాసు టిక్కట్టు వాడిని ఇందులో ఉంచొచ్చా? అన్నాడు కుర్రాడు

ఇంతలో ఒకపెద్ద కుటుంబం వచ్చింది పిల్లలూ పెద్దలూ అన్ని వయసుల వాళ్ళూ ఉన్నారు అందులో ఒక నడివయసు వాడు రిజర్వేషన్ టిక్కట్టు బేరరుకి చూపించాడు

రాత్రి పదకొండున్నర బండికి వెళ్ళి పోతాం కొంచెం పడుకోనీ తల్లీ!!

అలా ఆ బాబుగారి పక్కను పడుకోండి

వాళ్ళందరూ గోల చేస్తూ లోపలికి ప్రవేశించారు

పాపం! ఎక్కడా చోట్లేదు అందరికీ రిజర్వేషన్లున్నాయి ఇంకా మరో రెండు గంటలు ఇంతకీ మీరు పుస్తకంలో పేరెక్కించారా?" చంద్రమ్మ మొదటి ప్రయాణికుడిని ప్రశ్నించింది

లేదు!"

ఇంతలో పోర్టరు రాకడు ద్వారం దగ్గిర నిలబడి చంద్రమ్మను పిలిచాడు

చంద్రమ్మా! నీతో ఓ రహస్యం! ఇందాకో పెద్ద మనిషి నీలమ్మతో మాట్లాడుతుంటే చూశాను అత డెవరో తెలుసా? గంటల మింతదు చీఫ్ విజిలెన్సు ఆఫీసరు వెంకటేశ్వర్లు సికింద్రాబాద్ హెడాఫీస్ నుండి వచ్చారు రెండు నెల్ల క్రింద స్టేషనులో ఓ ఎంక్వయిరీ చేసి ఇద్దరి ఉద్యోగాలు పీకి పారేశాడు టిక్కెట్టు కొన్నానని నీలమ్మతో అంటున్నాడు ఏదో మతలబుంది మంచిగా పంపించు!

చంద్రమ్మ గుండెల్లో రైళ్ళు పరుగెత్తాయి లోపలికి ప్రవేశించిన వాళ్ళు ముందు వచ్చిన పెద్ద మనిషిని తగులుతూ దుప్పట్లు పరిచి పడుక్కుంటున్నారు

ఏయ్! మీకు బుద్ధి లేదా? మా దొరగారి మీద పడిపోతున్నారేమిటి? దూరంగా పొండి!" కేక లేసింది చంద్రమ్మ

తరువాత మొదటి ప్రయాణికుడి తల దగ్గిర వంగి మెల్లగా అంది.



సార్! తమరిలా వెయిటింగ్ రూములో నేలను పడుక్కొని ఇబ్బంది పడుతున్నారు రిటైరింగ్ రూముల్లో ఏ సి ఛాంబరొకటి ఖాళీగా ఉంది నేను స్టేషను సూపరెండెంటుకి ఫోను చేసి పెర్మిషన్ తీసుకుంటాను

అపుడు వెంకటేశ్వర్లు లేచి కూర్చున్నారు

చంద్రమ్మా! నేను అందరికీ మల్లే మామూలు ప్రయాణికుడిని సాధారణ యాత్రికుడిగా కొండెక్కి స్వామి వారిని చూసి వచ్చాను రెండో తరగతి టిక్కెట్టు కొనుక్కొన్నాను రేపు ఉదయం వెళ్ళి పోతున్నాను నిజానికి ఇందులో పడుక్కునే అర్హత లేనివాడిని ఈ రోజు బాగా ఎండపడి పోయాను కొంచెం విశ్రాంతి తీసుకోదలచి మిమ్మల్ని ఇరుకులో పెట్టాను ఇప్పటికే చేసినదే చాల తప్పని నా మనసు బాధపడుతోంది దానిమీద మరో పెద్ద తప్పు చేసి ఏ సి ఛాంబరుకి ఏ ముఖం పెట్టుకొని పోను?"

చంద్రమ్మకు కాళ్ళాడటం లేదు

ఇందాకటి పోర్టరు ప్లాట్‌ఫారమ్ మీద తచ్చాడుతున్నాడు

చంద్రమ్మ వెయిటింగ్ రూము విడిచి పైకి వచ్చింది

చంద్రశేఖరం! అత నెందు కొచ్చాడో తెలుసా? ఆమె పోర్టర్ని అడిగింది

నీలమ్మ చెప్పటం- నీ పేరడిగాడని

ఎప్పుడు?

నీ కోసం ఆవిడ చూసి చూసి విసిగెత్తినప్పుడడిగాడు ఎప్పటికీ నువ్వు రాకపోతే తాళాలు రాముకిచ్చి వెళ్ళి పోయింది మీ రిద్దరూ తప్పు చేశారు రిలీవరు రాంది నీలమ్మ వెళ్ళకూడదు ఉద్యోగానికి ఆలస్యంగా వచ్చి, మళ్ళా వెళ్ళి పోయి ఎవడో



ఎవరు బాధ్యులు?

కుర్రాడికి తాళా లప్పగించడం నువ్వు చేసిన తప్పు మీ యిద్దరికీ ఉద్యోగాలు పోతాయనడంలో సందేహం లేదు

మరేదీ దారి లేదా?

లేకేం! రెండు దారులు ఒకటి డబ్బు! రెండోది వయసులో నున్న ఆడది నీకు రెండు విధాల లోటు లేదు

చంద్రమ్మ మాట్లాడ లేదు తిరిగి వచ్చి లోపల తన కుర్చీ మీద కూర్చుంది హాండ్‌బాగ్ తీసి చూసుకుంది అందులో రెండు వంద రూపాయల నోట్లు ఉన్నాయి అవి సరిపోతాయా? ఆమె నవ్వుకుంది అందమంతా తనదే అనుకుంది చంద్రమ్మ

* * * * * * *

రాత్రి పదకొండు గంటలకు బండి ప్లాట్‌ఫారమ్ మీద పెట్టడమేమిటి లోపల పడుక్కున్న ఆ కుటుంబం వారిని లేపేసింది చంద్రమ్మ

మీ రిజర్వేషన్లు చూసుకొని బండిలో పడుక్కోండి

వాళ్ళు ఒకరూ ఒకరూ లేచి ఏడుస్తున్న పిల్లలను ఎత్తుకొని సామాను పట్టుకొని ప్లాట్‌ఫారమ్ మీదికి వెళ్ళిపోయారు

ఛీఫ్ విజిలెన్స్ ఆఫీసరు వెంకటేశ్వర్లు గురించి చంద్రమ్మ కూడా వింది అతనికి మొహమాటమన్నది లేదు పెద్ద పెద్ద ఆఫీసర్లే అతనంటే గడగడలాడ తారు తన ఉద్యోగం తీసేయడానికి ఇతనికి మరే సాక్ష్యాలూ అక్కర్లేదు

చంద్రమ్మ లేచి పచారులు చేసింది పన్నెండు గంటలయింది ప్లాట్‌ఫారమ్ మీద నున్న రైలు యింకా కదల్లేదు ఆమె టేబిలు సొరుగులోంచి చందనం సబ్బు తీసి స్నానాల గదిలోకి పోయింది

ఆమె బాత్‌రూము నుంచి వచ్చేసరికి ప్లాట్‌ఫారమ్ మీదనున్న రైలు వెళ్ళిపోయింది జీవన్మరణ సమస్యను ఎదుర్కోడానికి అన్ని విధాల చంద్రమ్మ అయత్తమయింది

వెయిటింగ్ రూమ్ తలుపులు కిటికీలు మూసింది కర్టెన్లు లాగింది పైనున్న వెలుతురు లోపలికి రాకుండా పర్సులోని పెద్ద నోట్లు తీసి పట్టుకుంది రూములో వెలుగుతున్న ఒక్క లైటు కూడా ఆర్పేసింది మెల్లిగా అడుగులు వేసుకుంటూ పడుక్కున్న వెంకటేశ్వరులు వేపు నడిచింది

అతను బాగా అలసిపోయి ఉన్నారేమో లోపల ఒకింత చల్లగా ఉండడం నుంచి ఒళ్ళు మరిచి నిద్రపోతున్నారు

చంద్రమ్మ అతని కాళ్ళ దగ్గిర కూర్చుంది నోట్లు రెండూ మొలలో దోపుకుంది జాకెట్టూ బాడీ విప్పివేసింది వంగి అతని కాళ్ళు పట్టడం మొదలు పెట్టింది

అతనేదో కలగంటున్నారు కాబోలు! భార్య కాళ్ళు పడుతున్నదని అనుకున్నారో అయిదు నిమిషాల వరకు సంవాహన సుఖం అనుభవించారు కొంచెం కొంచెం అతనికి తెలివొచ్చింది ఒక్కసారిగా అతను లేచి కూర్చున్నారు

సార్! తమరు చాల అలసిపోయారు కొంచెం మీ సేవ చేయనియ్యండి

చంద్రమ్మ పైట పక్కకు తొలగించి, అతనిని తన చేతుల్లోకి తీసుకుంది.

అతను పూర్తిగా ఈ లోకంలోకి వచ్చేసరికి మరో అయిదు నిమిషాలు పట్టింది

మెల్లిగా ఆమెనుండి కొంచెం ఎడమయి చాల నెమ్మదిగా ఏ కోపమూ ప్రకటించకుండా అన్నాడు ఆమె యౌవనాన్ని కనులారా చూసి

ఎవరికీ తెలియకుండా యాదగిరి ఎందుకు పెళ్ళి చేసుకున్నాడని నేను చాల కాలం ఆలోచించాను ఇవాళ నాకు ఆ కారణం తెలిసింది

చంద్రమ్మ తన భర్త పేరు అతను చెప్పగానే షాక్ తిన్నట్లు బాధపడింది

మొలలో దోపిన రెండు పులిబుర్ర నోట్లు తీసి అతని చేతిలో పెట్టి అంది సార్! ఇవి తమ తాంబూలం ఖర్చుకి!

అతను నవ్వారు

చంద్రమ్మా!! ముందు బట్టలు సరి చేసుకో! ఈ నోట్లు భద్రంగా దాచు నిన్ను కలిసి చాల విషయాలు మాట్లాడాలని ప్రత్యేకంగా సికిందరాబాదు నుండి టిక్కెట్టు పెట్టుకొని వచ్చాను నీ ఉద్యోగంలో లోటుపాట్లు తెలుసుకొని నిన్ను శిక్షించవలసి ఉంటే ఎనిమిది చక్రాల సెలూను మీద వచ్చి మీ స్టేషను సూపరెండెంటు గదిలో ఎంక్వయిరీ చేసి నిన్ను శిక్షించి ఉండేవాడిని కాని నీకు మళ్ళీ చెప్తున్నాను నేను నీకు అప్పుడిగా వచ్చాను– చర్య తీసుకోడానికి కాదు

ఆ మాటలు వింటుంటే చంద్రమ్మ గుండెలు కొట్టుకున్నాయి ఎనిమిది చక్రాల సెలూను స్టేషను సూపరెండెంటు ఎదుట ఎన్క్వయిరీ– ఈ మాటలు వినగా ఆమెకు కాళ్ళాడ లేదు కాని అతని చివరి మాటల్లో ఏదో అభయం లభించి నట్లయింది

చంద్రమ్మ విడిచిన బట్టలు తిరిగి తొడుక్కుంది నోట్లు హాండ్‌బాగ్‌లో దాచింది వచ్చి వెంకటేశ్వర్లుకి సమీపంలో కూర్చుంది

చంద్రమ్మా! నిన్నో రెండు ప్రశ్నలు ముందుగా అడుగుతాను తరువాత చెప్పవలసిన వాటి గురించి ఆలోచించ వచ్చు

బాబుగారూ! అడగండి

ఇవాళ ఉద్యోగానికి ఆలస్యంగా ఎందు కొచ్చావు? నువ్వు చాల కరెక్టయిన మనిషివని రూల్ మాస్టరువని పగటి డ్యూటీ మనిషి చెప్పింది

పని మీద చిత్తూరు వెళ్ళి వచ్చాను ముందు బస్సు తప్ప పోయింది

మంచిదే! ఎనిమిది గంటల తరువాత డ్యూటీ డ్రస్ వేసుకోకుండా ఉద్యోగాని కొచ్చి వెంటనే వెళ్ళి పోయావు మరో గంట వరకు తిరిగి రాలేదు కారణ మేదైనా ఉందా?

మా యిల్లు ఊళ్ళో చివరి వీధిలో ఉంది అప్పటికీ రిక్షా కట్టించుకొని పోయాను– ఆలస్యం తప్పలేదు

చంద్రమ్మా! నువ్వు దూరం వెళ్ళ నక్కర లేకుండా స్టేషనుకు దగ్గిరే రైల్వే యిల్లిచ్చారు మరి ఊరవతల కెందుకు పోయావు?


చంద్రమ్మకు చేతులూ కాళ్ళూ ఆడడం లేదు

చెప్పు చంద్రమ్మా నా దగ్గిర నీకేం భయం లేదు

రైల్వే యిల్లు అద్దె కిచ్చాను

దాని కేమైనా కారణముందా??

చంద్రమ్మ నవ్వింది ఆమె పలు వరుస పలుచని వెలుతురులో మెరిసింది



"చెప్పమన్నారా?"

"నిస్సందేహంగా!"

"నా కోసం వయసులోని మగాళ్ళు అప్పుడప్పుడు రావడం కద్దు. ఇరుగు పొరుగులు చూసి ఏమనుకుంటారు? పిల్లలతో సంసారాలు చేసే వారి మధ్య ఇటువంటి పనులు బాగోవు."

"అవునవును."

అతనికి మరి అడగడానికి ప్రశ్నలు లేవు. ఒక్క అయిదు నిమిషాలు ఇద్దరూ ఏ మాటలూ లేకుండా కూర్చున్నారు.

తరువాత వెంకటేశ్వర్లే నిశ్శబ్దాన్ని భంగం చేశారు.

"చంద్రమ్మా! నీతో నాలుగు సంగతులు మాట్లాడి, నేనొచ్చిన పని పూర్తి చేసుకుని ఉదయమే వెళ్ళిపోవాలి. అప్పుడే రెండు గంట లవ వస్తోంది. సావధానంగా విను. నువ్వు చెప్పవలసినవి నిర్భయంగా చెప్పు."

"బాబుగారూ! తప్పకుండా!"

"చాల కాలం కిందటి మాట, పద్దెనిమిది సంవత్సరాల కిందటిది. అప్పుడు నేను బెజవాడలో కమర్షియల్ ఆఫీసరుగా పని చేస్తూ ఉండే వాడిని. అక్కడ పాలు పెరుగులకు లోటు లేకపోయినా, మా అమ్మగారి కోసం ఓ నల్లావుని, చూలుతో ఉన్న దాన్ని, కొన్నాను. దాని సంరక్షణ కోసమని ఓ మనిషిని చూడమని మా హెడ్ గుమాస్తాతో చెప్పాను. నేను చెప్పిన వారం రోజులకో పదేళ్ళ కుర్రాడిని అతను తీసుకొచ్చాడు. ఆ అబ్బాయి కొంచెం అర్భకంగా ఉన్నాడు. రైతు కుటుంబం వాడని, ఆవును చూడడమే కాకుండా పాలు కూడా పితగ్గలడని అతను చెప్పాడు. ఆ కుర్రాడికి కావలసిన వాళ్ళెవరూ లేరు. కాబట్టి బస, భోజనం కూడ మమ్మల్నే ఏర్పాటు చేయమని గుమాస్తా అన్నాడు. బంగళాలకు సర్వెంటు క్వార్టర్సు ఎప్పుడూ ఉంటాయి. ఒకటి కాళీ చేయించి ఆ కుర్రాడికిచ్చాను. ఆ రోజు నుండి యాదగిరి పది సంవత్సరాలు మాతోనే ఉన్నాడు. ఈ సంగతి నీకెప్పుడేనా చెప్పాడా?"

చంద్రమ్మ ఆలోచించి మరీ అంది:

"కలలో కూడ ఒకసారీ అనలేదు."

"సాధారణంగా నీతో తన పని గురించి కాని, పై అధికార్ల గురించి కాని యాదగిరి చెప్పేవాడా?"

"అప్పుడప్పుడు చెప్పేవాడు. ఆ చిన్న మాస్టరు మంచివాడు 'కాదని, ఈ కాబిన్‌మాన్ పేచీకోరని చెప్పేవాడు. ఎప్పుడూ ఎవరికో భయపడుతూ ఉండేవాడు."

"చాలా వింతగా ఉందే! యాదగిరి మా దగ్గిర నున్న పది సంవత్సరాలలోను మాకు దగ్గిర చుట్టమయి. మా యింట్లో ఒక మనిషిగా ఉండేవాడు. వారాల తరబడి, బంగళా యాదగిరి మీద విడిచి పెట్టి వెళ్ళేవాళ్ళము.

ఎవరు బాధ్యులు?

మా ఎల్లలకు యాదగిరి తల్లో నాలుక నాకు చాలా తక్కువ అవసరాలుంటాయి వాటికి కూడా నేను శ్రమపడకుండా అతడే అన్నీ చూసుకొనేవాడు నా జోళ్ళు చెప్పులు నేను క్యాంపుకు పోయేటప్పుడు కావలసిన వస్తువులు ఇదీ అదీ ఏమిటి చాల జాగ్రత్తగా అన్నీ అమర్చేవాడు వాడు మాతో ఉన్న పది యేళ్ళలోను అవులు పెంచడానికి మాకెటువంటి యిబ్బంది కలుగలేదు వాడు ఉద్యోగానికి పోయిన అరు నెలల్లోను ఉన్న అవుల్నీ పెయ్యల్నీ ఎవరెవరికో ఇచ్చేశాను

చంద్రమ్మ శ్రద్ధగా వింటోంది పది సంవత్సరాలు చండశాసనులు వెంకటేశ్వర్లుగారికి ఏ లోటూ లేకుండా అతనిదన్న ఏ చిన్న పనీ మరచిపోకుండా శ్రమపడ్డ మనిషి యాదగిరి

నేను సికిందరాబాద్ పెద్దాఫీసుకు చేరుకున్న తరువాత యాదగిరికి ఇరవై యేళ్ళు వచ్చాయని వాడికో ఉద్యోగం తరువాత భార్య అవసరమని నా బార్య చెప్పింది యాదగిరికి ఉద్యోగమిప్పించి మాతోనే ఉంచుకుందామని ఆమె అంది నేను మాత్రం ఆ సూచనను ఆమోదించలేదు వాడి ఆలోచనలు వాడినే ఆలోచించమన్నాను వాడి బ్రతుకు వాడినే బ్రతకమన్నాను సికిందరాబాదులో వాడు మాతోనే ఉంటే వాడు మా పనులే చేస్తాడు అందుచేత మాకు దూరంగా రేణిగుంటలో వాడికి ఉద్యోగం వేయించి పంపించాను ఎప్పుడైనా తన ఉద్యోగం గురించి నీతో చెప్పాడా చంద్రమ్మా?

అతనెప్పుడూ పొరపాటుగానైనా ఈ సంగతుల్లో ఒకటి కూడా చెప్పలేదు

అవును నేను వాడికి ఉద్యోగం వేయించినప్పుడు వాడినో సంగతి ముఖ్యంగా గుర్తుంచుకోమన్నాను వాడు నా మనిషని ఎవరికీ తెలియజేయవద్దన్నాను అందుకే యాదగిరి ఎవరో తెలియని ఈ ప్రాంతాలకు వాడిని పంపించాను దానికి మరేదీ పెద్ద కారణంలేదు యాదగిరి నా దగ్గర చనువుగా ఉండేవాడని తెలిస్తే వాడి ద్వారా ఎవరేనా నన్ను యిబ్బందులలో పెడతారని ఆ విధంగా చెప్పాను

బాబుగారూ! మీ కింద పని చేసేటప్పుడు అతను మీ మాట మీరలేదు స్వతంత్రంగా బతుకుతున్నా మీ ఆజ్ఞను మరిచిపోలేదు

చంద్రమ్మా! ఈ సందర్భంలో నీకో సంగతి చెప్పాలి యాదగిరి ఉద్యోగంలో చేరిన తర్వాత ఏదో రోజు మా యింటికి వచ్చి మమ్మల్ని చూసి పోతాడని అనుకున్నాను కాని తిరిగి వాడు మా గుమ్మం తొక్కలేదు

ఇది చాల విచిత్రంగా ఉందే!

వాడి గురించి నా బార్య చాలాకాలం మరచిపోలేదు చెయ్యి విరుచుకున్నట్లే బాధ పడింది వాడు చాల బిడియం కలవాడు అన్నం కూడా సరిగా తినేవాడుకాదు కాలు నొచ్చినా జ్వరమొచ్చినా చెప్పేవాడు కాదు వాడిని తల్లిలా అభిమానంతో చూసింది కొసరి కొసరి తిండి పెట్టింది మందులిప్పించింది ఆ విధంగా ఆమె వడి మీద మమకారం పెంచుకుంది వాడి మనస్తత్వానికి అనుగుణంగా ఉండే ఎల్ల నొకర్తెను చూసి వాడికి ఉత్తరం రాయమని నాకు చెప్పింది

చంద్రమ్మ వింటోంది

నేను పని తొందర్లో వాడికి ఆరు నెలలవరకు ఉత్తరం రాయలేదు ఉన్నట్టుండి ఒక రోజు వాడ దగ్గర నుంచే ఉత్తరం వచ్చింది రైల్వే ఉద్యోగి కూతుర్నొకర్ని పెళ్ళిచేసుకున్నట్లు ముందుగా తెలియజేయలేకపోయినందుకు క్షమించమంటూ రెండే ముక్కలు రాశాడు చంద్రమ్మా! ఈ రోజు నాకు తెలిసింది యాదగిరి అంత తొందరగా నిన్నెందుకు పెళ్ళి చేసుకున్నాడో?

అవును బాబుగారూ! దానికి కారణం నే ననుకుంటాను ఆరు నెలలు మా నాన్న యాదగిరి మెడలు వంచి నన్నిచ్చి పెళ్ళిచేద్దా మ నుకున్నాడు కాని ఆ ఎరికి మనిష ఇవాళ రేపు అంటూ వెనకబెట్టాడు ఒక రోజు ఎవరూ లేకుండా వున్నప్పుడు తలుపుతోసుకుని మా యింట్లోకి వచ్చాడు అపుడు నేను స్నానంచేసి తడిబట్టలతో యింట్లోకి వస్తున్నాను పలుచని తువాలు ఒంటికి చుట్టుకున్నానేమో నా శరీరాన్ని అతని చూపుల్లోంచి దాచలేకపోయాను ఒక్క అయిదు నిమిషాలు అతను కనురెప్పలు వాల్చకుండా నన్ను చూస్తూ వుండిపోయాడు తరువాత తెలువులు తెచ్చుకొని మేము తప్పుకున్నాము ఆ సాయంకాలమే అతను మా తండ్రితో చాలాసేపు మాట్లాడి వారం రోజుల్లో పెళ్ళి జరిపించుకున్నాడు కాబట్టి మీ ఊహ సరిఅయిందే!

వెంకటేశ్వర్లు ఒక పదినిమిషాలు మాటల్లేకుండా ఆలోచిస్తూ వుండిపోయారు తరువాత అన్నారు

చంద్రమ్మా! నువ్వు చదువుకున్నదానికి మల్లే కనిపిస్తున్నావు జీవితం మీద నీకు ఒక అబిప్రాయం ఏర్పడినట్లుంది నీ మాటలబట్టి చూస్తే నువ్వు కూడా యాదగిరిని పెళ్ళాడడానికి ఒప్పుకున్నట్లు కనిపిస్తుంది మగవాడికి చాల బాద్యతలుంటాయి అటు ఉద్యోగం ఇటు సంసారం – అందుచేత అతనిలో ఏవేనా లోపాలుంటే నీ వంటి బార్య దిద్దుకొని ఉండవలసింది

బాబుగారు! నేను తొమ్మిదో తరగతిదాకా చదువుకున్నాను తెలుగు నవలలు కథలు చాలచదివాను – మా యింట్లో నాకేం కొదవలేదు మా తల్లి దండ్రులు ఒకరి నొకరు అర్థం చేసుకున్నవాళ్ళు మా నాన్న యింటి బరువంతా భుజాలమీదవేసుకున్నవాడు అందుచేత అందరు మగాళ్ళు అతనికిమల్లే వుంటారని అనుకున్నాను

మరి యాదగిరిలో నీకేం లోపం కనిపించింది?

పెళ్ళయిన తొలిరోజుల్లో మగడిమీద అనురాగం కన్న గౌరవమే హెచ్చుగా నిలిపి కాపురం చేశాను మావాళ్ళు నాకు ఏ లోటు చెయ్యలేదు మంచి సారె పెట్టారు అన్నివిధాల సహాయం చేశారు అటువంటి పరిస్థితులలో నేనేం కోరుతాను? ఆలు మగలం ఆనందంగా కాలం గడపాలని కోరాను నా ఆశలన్నీ వమ్మయాయి నాకు తాళి కట్టినవాడు సుతరాం

కమల్ “కమాల్ దేఖియే”

కమల్‌హాసన్‌కి అపూర్వ సహోదరగళ్ చిత్రం 150వ చిత్రం అందులో యితను మరో ప్రయోగాత్మక వేషం కట్టాడు మరుగుజ్జుగా మారిపోయాడు నాయకన్ పుష్పక విమానం లాంటి సినిమాల తరువాత యింకా ఏం మిగిలి వుంటుంది కమలహాసన్ వెరైటీగా వెయ్యడానికి అనుకున్నవాళ్ళకి యిది జవాబు అంటున్నాడు కమల్

హిందీ సినిమాలో తన డైలాగులు తానే (అరవ యాసలో) చెప్పుకున్న కమల్‌ని అందరూ కమల్ నే కమాల్ ది ఖాయాహై భాయీ అంటూ అభినందించారు ఇప్పుడీ వెరైటీ హీరో రెండు లక్షలు ఖర్చు పెట్టి తమాషాకి సరదాకి ఒక వీడియో చిత్రం తీశాడు యిది హాస్య రసచిత్రం పిల్లలికి మరీ యిష్టం కలిగేలా తీశానని అన్నాడు కమల్‌హాసన్!



ధైర్యంలేనివాడని స్వయం నిర్ణయశక్తి లేనివాడని నాకు తెలుసుకోడానికి అట్టే కాలం పట్టలేదు అతని భయాలకు కారణమేదో తెలుసుకుందామని ప్రయత్నించాను కాని అతను యింకా యింకా ఏకాంతాన్ని కోరుకొని మనస్సు ఎక్కడో పెట్టుకొని అన్నివిధాలైన సౌఖ్యాలు అందుబాటులో నున్నా తాను హాయిగా వుండలేకపోయాడు నన్ను సంతోషపెట్టలేకపోయాడు

చాలా ఆశ్చర్యంగా వుందే!

ఈవిధంగా రెండు సంవత్సరాలు అతనితో కాపురం చేశాను అతను తన ఆరోగ్యాన్ని చెడగొట్టుకోడమే కాకుండా నా ఆరోగ్యం పాడుచేశాడు అప్పుడు తెలివితెచ్చుకొని అతనికి అన్నివిధాల సహాయం చేయడానికి అతని జీవితాన్ని సుఖమయం చేయడానికి ప్రయత్నాలు చేశాను ఆవిధంగా మరో మూడు సంవత్సరాలు గడిచి పోయాయి ఈ అయిదు సంవత్సరాలలోను నా కో అమ్మాయి కలిగింది ఎల్లలుపుడితే ఎడంగా నున్న భార్యాభర్తలు దగ్గిరపడతారంటారు కాని అతనుమాత్రం రోజురోజుకు దూరమయ్యాడు అప్పుడప్పుడు నన్ను సంతోషపెట్టడానికి బట్టలు కొని చిన్నచిన్న ఆభరణాలను చేయించి నా అనురాగాన్ని కొనుక్కోడానికి ప్రయత్నించాడు దానికే నేను సంతోషించి నన్ను నేను అర్పించు కున్నాను అతను సుఖపడడానికి బదులు అనుమానాలు పెంచుకున్నాడు నేను నటిస్తున్నా నని ఒక నమ్మకానికి వచ్చాడు

చూడు చంద్రమ్మా! నువ్విన్ని చెప్తున్నావు నాకు నమ్మాలో నవ్వాలో తెలియడంలేదు విశ్వాసపాత్రు లైన మనుషుల్లో యాదగిరి మొదటివాడని నా అభి ప్రాయం అంతమంచి ప్రవర్తనకలవాడు ఒక్కసారి ఎలా మారిపోతాడు?

బాబుగారూ ఒక్క ప్రశ్నవేస్తాను మీ యాదగిరి చాల మంచివాడే! నేను కాదనను ఎవరిజోలికి పోడు ఎవరినీ నిందించడు తనూ తనపని తన యిల్లూ తప్ప మరేవీ అక్కర్లేనివాడు మరి కొడుకులా పెంచిన మిమ్మల్ని ఒక్కసారేనా చూడగలిగాడా? మీ మాటకేం – మగాళ్ళు – అమ్మగారినైనా చూసి వారి పాదాలు కళ్ళకద్దుకున్నాడా? స్వంత బిడ్డదివలె ఆమె చూసుకున్నారుకదా!

అదే నాకూ అంతుపట్టడంలేదు

బాబుగారు! అట్టే చెప్పి మిమ్మల్ని విసిగించలేను అయిదేళ్ళయి యింటిపట్టున వున్న మనిషి ఒకరోజు రిలీవింగ్ డ్యూటీకి వెళ్ళిపోయాడు ఏ పది రోజులకో వచ్చేవాడు తరువాత ఏ రెండు నెల్లకో – జీతం రిలీవింగ్‌లో దొరికిన డబ్బు నాచేతిలో పోసి తనకోసం చాల తక్కువ వుంచుకునేవాడు ఏం చెప్పను! నాకు డబ్బే ప్రదానమనుకున్నాడో లేక నన్ను అవమానం చేయడానికి అలా ప్రవర్తించేవాడో తెలీదు పైవూళ్ళలో భోజన సౌకర్యం లేక సరియైన విశ్రాంతిలేక అంతకన్నా హెచ్చుగా నే నెవరితో పోతున్నానో అన్న అనుమానంతో అలమటించే వాడు ఒకరోజు యిద్దరు మనుషులు అతన్ని యింటికి తెచ్చేవరకు నా కతనికి జబ్బుగా వున్న సంగతి కూడా తెలియలేదు. పెద్దపెద్ద డాక్టర్లకు చూపించాను వారి సలహాప్రకారం గుంతకల్లు హాస్పటలులో చేర్చాను క్రమంగా అతను నామీద ద్వేషం పెంచుకున్నాడు నే నంటే మండిపడేవాడు నన్ను హాస్పటలుకు రావద్దన్నాడు అందరిమీద ఆఖరికి డాక్టర్లమీద అనుమానపడేవాడు గుంతకల్లు నుంచి ఒక్కర్తెను వచ్చేశాను వచ్చిన రెండో రోజు తల దువ్వుకుంటూ ముఖం అద్దంలో చూచుకున్నాను కళ్ళు లోతులకు పోయాయి బుగ్గలు దొప్పలుదేరాయి దట్టంగా వున్న జుత్తు పలచబడింది ఆరు నెలలయి రోగంతో వున్నమనిషి ముఖంలో అది కనిపించింది ఏం చేయడం? ఎంతవరకు నేను దీనికి బాధ్యురాలిని?

నువ్వు వాడి పెళ్ళానివి కాబట్టి నీకు బాధ్యత వుంది వాడు అనుమానం పడ్డాడని అంటున్నావు కారణం లేకుండా వాడు నిన్ననుమానించాడా?

చంద్రమ్మ కొంచెంసేపు వూరుకొని తరువాత అంది

అతనివల సుఖం లేనప్పుడు దారి తప్పడం నిజమే ఎన్ని సంసారాల్లో యిటువంటి తప్పులు జరగడంలేదు? కాని అతన్ని నేను ఎప్పుడూ చులకనగా చూడలేదు రచ్చకీడ్వలేదు

అవునవును


అతన్ని గుంతకల్లు నుండి సికిందరాబాదు మెయిన్ హాస్పటల్‌కి తీసుకుపోయిన సంగతి కూడా నాకు ఆలస్యంగానే తెలిసింది నేను దూరంగా వుంటే అతని రోగం తొందరగా తగ్గుతుందనుకున్నాను – అందుచేతనే అతను సికిందరాబాదు హాస్పటలులో చేరిన నెల రోజుల తరువాతే వెళ్ళాను అతని రోగం తగ్గడానికి బదులు ముదిరిపోయింది ఏవో యింటి సంగతులు చెప్పి మాట్లాడడానికి ప్రయత్నించాను అతను పెద్ద కేకలుపెట్టుకుంటూ మంచంమీద నుంచి లేచిపోయాడు నానా రభస అయింది అనరానిమాటలు నలుగురిలోను అన్నాడు అవమానంచేసి పంపించాడు

యాదగిరి భార్య చూచి వెళ్ళిందని నాకు తెలిసింది ఇంత తతంగం జరిగిందని నే నెరుగను

తరువాత నేను సికిందరాబాదు మరి పోలేదు మరో మూడు నెలల్లోనే అతను పోయాడు దహనానికేనా రమ్మన్నారు రానని టెలిఫోనులో చెప్పించాను నే నక్కడికిపోతే అతని ఆత్మకూడా శాంతంగా పరలో కాలకి పోదు

వెంకటేశ్వర్లు ఆలోచిస్తున్నారు ఓ పది నిముషాలు అతను బాత్‌రూముకి పోయి మళ్ళా చంద్రమ్మ దగ్గిరే కూర్చున్నారు

చంద్రమ్మా! యాదగిరి జబ్బుతో వున్నాడని సికిందరాబాదు పంపించారని నాకు తెలీదు ఒకరోజు ఇన్‌స్పెక్షన్ జరుగుతోంది ఛీఫ్ మెడికల్ ఆఫీసరు మాకు వార్డులు చూపిస్తున్నారు ఓ వార్డులో యాదగిరి కనిపించాడు అప్పుడు వాడికి సెలైను ఎక్కిస్తున్నారు మనిషి బాగా చిక్కిపోయాడు కళ్ళల్లోనే ప్రాణముంది ఆ సాయంకాలం యాదగిరి దగ్గరికి నా భార్యను తీసుకొచ్చాను ఆమె వాడిని చూసి వలవల ఏడ్చింది డాక్టర్లనడిగితే అది కుదిరే జబ్బుకాదన్నారు అంతకుమించి మరో విశేషం చెప్పారు ఆ మనిషికి నిద్రమాత్రలు మత్తు ఇంజక్షన్లు పని చేయడం లేదని అహోరాత్రాలు దేనిగురించో తీవ్రంగా ఆలోచిస్తూ నిద్రపోడం లేదని అందుచేత ఎప్పుడో పోవలసినవాడు తొందరగా గమ్యం చేరుకుంటున్నాడని అన్నారు



ఇటువంటి పరిస్థితిలో భార్యే దగ్గిర బంధువులో వాడిదగ్గిరుండాలి వాడి భార్య మరి రాదేమో నని పక్క రోగులు చెప్పారు అపుడు నాకు నవ్వొచ్చింది నాకన్న నా భార్యకన్న వాడికి కావలసిన వాళ్ళెవ రున్నారు? మాకోసం పది సంవత్సరాలు కష్టపడ్డ మనిషికి ఆపాటి సేవ చేయలేమా? తరుచు మేము వచ్చి వాడిని చూసేవాళ్ళము యాదగిరిని మాటల్లోపెట్టి మొదటి అయిదు సంవత్సరాలు తన కాపురం బాగానేవుందని తరువాత ఆమె దారితప్పిం దని వాడు సూచించాడు ఎవరం ఏవిధంగా ఓదార్చినా లాభంలేకపోయింది ఒక సాయంకాలం నేను చాలసేపు వాడిదగ్గర కూర్చున్నాను వాడితో ఏవో కబుర్లు చెప్పు అన్నాను నువ్వు ఎనిమిదేళ్ళు పెళ్ళాంతో కాపురం చేశావు కొన్ని సంవత్సరాలు ఆమె నిన్ను సుఖపెట్టిందని చెప్తున్నావు తరువాత దారితప్పిందన్నావు కొంచెం ఆలోచిస్తే నీ భార్య నిన్ను సుఖపెట్టినరోజులే హెచ్చు తరువాత ఆమె ప్రవర్తనను శంకించావు ఆమెను ద్వేషించావు ఆమె నీకు అపరిమితమైన ఆనందమూ యిచ్చింది నరకయాతనకూ పాల్జేసింది బ్రతకవలసిన కొద్ది రోజులూ మనసుకు శాంతిలేకుండా బాధపడు తున్నావు ఆవిడ గురించే నువ్వు ఆలోచించవలసి వస్తే ఆమెతో సరదాగా గడిపిన తొలిరోజులు జ్ఞాపకం తెచ్చుకో – కనీసం నువ్వు హాయిగా కళ్ళు మూయిగలవు వాడు నా కళ్ళలోకి సూటిగా చూశాడు ఒక అయిదునిమిషాల వరకు దృష్టి తిప్పుకోలేకపోయాడు తరువాత మెల్లగా తలూపాడు

అయితే చివర్రోజుల్లో అతను

అవును చంద్రమ్మా! నేను వారం రోజుల తరువాత క్యాంప్ నుండి వచ్చాను వాడి ముఖం తేటగావుంది మనిషి సుఖంగా నిద్రపోతున్నట్లు డాక్టర్లు చెప్పారు

చంద్రమ్మ ఏడుస్తోంది పైటతో కళ్ళు ఒత్తుకొని అంది

బాబుగారూ! మీ రతనిని పెంచారు అతని మనసు మీకు తెలుసు భార్యగా నేను తెలుసుకోలేక పోయాను

లేదు చంద్రమ్మా! నువ్వు అనురాగంతో వాడిని మార్చాలనుకున్నావు కాని వాడి కది కొత్త నా చూపుల్లో అధికారం వాడిని లొంగదీసుకుంది ఇదీ రహస్యం!

చంద్రమ్మ ఏమీ మాట్లాడలేదు


చంద్రమ్మా! వాళ్ళు మూడు రోజులు మోర్గులో శవాన్నుంచారు నీ నుండి కబురందిన తరువాత నే నా చివరిపని చేసి నా ఋణం తీర్చుకున్నాను యాదగిరి భార్యకు ఈవూళ్ళో ఉద్యోగమివ్వవలసిం దని ఇల్లు కూడా స్టేషనుకు సమీపంలో చూడవల సిందని డివిజనల్ మేనేజరుకి ఉత్తరం రాశాను

చంద్రమ్మ కొంచెం గొంతు సవరించుకొని అంది

బాబుగారూ! ఓ విషయం నా మనసులో కొట్టాడుతోంది మరేమీ అనుకోరంటే చెప్తాను

చెప్పు!

నా భర్త ప్రవర్తనకూ నా కిప్పుడో అర్థం తోస్తున్నది అతను పది సంవత్సరాలు తనది అన్న స్వతంత్రమైన ఆలోచన లేకుండా అన్ని పనులూ ఆలోచనలూ మీకోసమే చేశాడు ఉద్యోగం దొరికి దూరంగా వెళ్ళిపోగానే బానిసకు ఒక్కసారి స్వతంత్రం లభించినట్లతని కనిపించింది అప్పటికీ అతని స్వయంనిర్ణయశక్తి పోయింది ఇక నేనో పుస్తకాలు చదివి సంసారం స్వర్గమన్న భావనతో కలలు కన్నాను వయసు, అందం తెలివి వున్నదాన్ని అతనిలో అవి లోపించాయి పోనీ కనీసం పురుషుడిలో స్త్రీ కోరే ధైర్యం సాహసం ప్రేమ త్యాగం మొదలయిన ఉత్తమ గుణాలు కలశక్తి వంతుడు అతడు కాకూడదా అనుకున్నాను నేను మోసపోయానని తెలుసుకునేసరికి రెండు సంవత్స రాలు గడచిపోయాయి బాబుగారూ! ఈ కాపురం విచ్ఛిన్నమవడానికి నేనే కారణమంటారా?





చదరంగం ఆమెకు వెలలేని అందం- భాగ్యశ్రీ

చిన్నతనంలోనే తీరిక సమయంలో తండ్రి చదరంగం ఆడటం చూసిన మొదటి క్షణం నుండి తనకి ఆ ఆటంటే ఇష్టం ఏర్పడిందని కేవలం 64 గళ్లలో రాజు, మంత్రి, ఏనుగు, గుర్రం అంటూ సజీవ మూర్తులకు ప్రాతినిధ్యం వహిస్తూ ఆడే ఈ ఆటంటే చిన్నతనం నుంచి ఆసక్తి ఉంది కానీ ఆ ఆటే తన జీవనం అవుతుందని ఏనాడూ అనుకోలేదు అంటున్నారు భారతీయ యువ చదరంగ క్రీడాకారిణి భాగ్యశ్రీ థిప్సే

"నా ఆసక్తి, పట్టుదలే, మా నాన్నగారు ఈ ఆట గురించి ప్రాథమిక అంశాలను గురించి బోధించేటట్లు చేసింది బోరిస్‌స్పాస్కీ, బాబీ పిషర్ మధ్య జరిగిన చదరంగ పోటీ వల్ల ప్రపంచంలో దీనికి అత్యంత ప్రాముఖ్యత సంతరించుకుంది మా స్వంత ఊరిలో జరిగిన చదరంగ ఆటలో దిగి ఆడటం ప్రారంభించాను ఒకే ఒక మహిళా క్రీడాకారిణిగా" అంటుందామె

బొంబాయిలో 1978 లో జరిగిన జాతీయ క్రీడల్లో ఆమె ఎనిమిదవ స్థానాన్ని గెలుచుకున్నది ఆ తరువాత నుంచి నేషనల్స్‌లో ఆమె తొలి నాల్గు స్థానాలలో ఉంది

1984 లో జరిగిన రెండు వేర్వేరు టోర్నమెంట్‌లలో అంతర్జాతీయ మహిళల మాస్టర్ టైటిల్స్ పోటీల్లో ఆమె పాల్గొన్నది ఒకటి లాయడ్స్ అంతర్జాతీయ టోర్నమెంట్ కాగా రెండవది కామన్‌వెల్త్ ఛాంపియన్‌షిప్

ఆ మరుసటి సంవత్సరమే పోలెండ్‌లో జరిగిన ప్రపంచ ఛాంపియన్ మాయ చిబర్నాడ్జే పాల్గొన్న మహిళల విభాగం ఓపెన్ టోర్నమెంట్‌లో ప్రథమ బహుమతి గెలుచుకున్నది అయితే ఆ పోటీలో ప్రపంచ ఛాంపియన్‌ని ఆమె ఓడించినట్లు అపోహపడ్డారు నిజానికి ఆమెకి థిప్సే పోటీగా ఆడలేదు ఉత్తమ పాయింట్లను ఆధారం చేసుకొని థిప్సేకి అవార్డు ఇవ్వడం జరిగింది

1986లో లాయడ్స్ అంతర్జాతీయ టోర్నమెంట్‌లో అంతకుముందు ఆడిన ఆటలన్నిటికన్నా చక్కగా ఆడి మహిళల గ్రాండ్ మాస్టర్ టైటిల్ గెలుచుకున్నది పురుషుల, స్త్రీల విభాగంలో భారతదేశంలోనే ఇలాంటి గౌరవం పొందిన మొట్టమొదటి మహిళ థిప్సే అయ్యింది

కానీ పోలెండ్‌లో అదే సంవత్సరంలో జరిగిన మరొక పోటీలో ఆఖరి ఆటలో క్లిష్టమైన దశలో ఆమె తడబడినందువల్ల ఓడిపోవలసి వచ్చింది

దేశంలో చదరంగం గురించి ఇంకా ప్రచారం జరగాలంటే దానికి ప్రభుత్వం కూడ తగినంత శ్రద్ధ తీసుకుని అత్యంత ప్రభావం కలిగిన ప్రచారసాధనం అయిన దూరదర్శిని ద్వారా దీనిని ప్రచారం చేయవలసి ఉంది మిగతా అన్ని క్రీడల కార్యక్రమాలు అంతగా టీవి లో చూపుతున్నప్పుడు, చదరంగ కార్యక్రమాలు ప్రసారంచేసి ప్రపంచ ఛాంపియన్ షిప్‌లను ఎందుకు ప్రోత్సహించకూడదు? అంటున్నారు భాగ్యశ్రీ థిప్సే

- ప్ర మీ ల

చంద్రమ్మా! మీ యిద్దరినీ నేను నిందించలేను నువ్వు చెప్పినట్లు నేను ప్రధానమైన దోషిని యాదగిరి ఎట్ల నేను దయతో వ్యవహరించవలసింది వాడు చేసిన మానవసహజమైన పొరపాట్లను అర్థంచేసుకొని క్షమించి హృదయానికి దగ్గిరగా చేర్చుకోవలసింది పనివాడిని ఉపేక్షచేస్తే పాడవుతాడని వాడిపట్ల నిర్దాక్షిణ్యంగా ప్రవర్తించాను కాని నేరం చేయని నువ్వు శిక్షకు గురయ్యావు నువ్వు చిన్నదానివి నన్ను మన్నించు

చివరిమాటలంటుంటే అతని కంఠం బొంగురుపోయింది చంద్రమ్మ వెంకటేశ్వర్లు చేతులు పట్టుకుంది కొంగుతో అతని కన్నీళ్ళు తుడిచింది

బాబుగారూ! అలా అనకండి! మీరు, నేను యాదగిరి – ముగ్గురమూ దీనిలో నేరస్తులమే

వెంకటేశ్వర్లు లేచారు – యిటుఅటుపచారు చేశారు చంద్రమ్మ అక్కడే కూర్చుంది అతను తిరిగి ఆమె పక్కను కూర్చున్నారు

చంద్రమ్మా! నే నో ముఖ్యమైన పనిమీద నిన్ను వెతుక్కుంటూ వచ్చాను ఆ సంగతే మాటల్లో పడిమరచిపోయాను

చెప్పండి బాబుగారూ!

యాదగిరి మరో పదిహేనురోజులకు చనిపోతాడనగా అతనికి కొంత డబ్బు అందింది అప్పటికి యాదగిరి రాత్రిపూట నిద్రపోతూ చాలవరకు మనశ్శాంతిని పొందాడు డబ్బందిన మరో నాలుగు రోజులకు నేను వాడిని కలిశాను అపుడు వాడో నిర్ణయం తీసుకున్నాడు వాడికి అరువేల ఒక వంద అరియర్సు దొరికాయి ఆ డబ్బు నా చేతిలో వుంచాడు వంద రూపాయలు తనకు సేవచేసిన హాస్పటల్ స్టాఫ్‌కి యిమ్మన్నాడు వేయి రూపాయలు కొండమీది వాడి హుండీలో వెయ్యమన్నాడు ఈ రెండు పనులూ అయిపోయాయి

చాల సంతోషం బాబుగారూ!

కాని ముఖ్యమైనదే వుండిపోయింది తాను సుఖంగా వున్న రోజులు జ్ఞాపకం చేసుకొని మరేవిధంగా పొందని మనశ్శాంతిని పొందినందుకు వాడు మిగిలిన అయిదువేల రూపాయలు తన భార్యకు యిమ్మని చెప్పాడు ఈ డబ్బు తీసుకో!

వెంకటేశ్వర్లు అటాచీలోంచి ఒక నోట్లకట్ట తీసి చంద్రమ్మ చేతికివ్వబోయాడు

చంద్రమ్మ ఆ డబ్బు తీసుకోలేదు

ఏం చంద్రమ్మా! అతను ఆశ్చర్యంగా అడిగారు

బాబుగారూ! ఈ డబ్బు ముట్టుకు నే అర్హత నాకు లేదు

అదేమిటి చంద్రమ్మా?

దీనికి రెండు కారణాలున్నాయి మొదటిది – నేను మొదటి రోజులలో కూడా అతనిని వంచించాను నా అమ్మాయి కూడా మరొకరి వల్లనే కలిగింది కాబట్టి నాదంతా నటన ఇక రెండో కారణం: అతను ఈ డబ్బు తన భార్య కిమ్మన్నాడు కాని ఈ రోజు నుండీ నే నతని భార్యను కాను నేను మెచ్చే పురుష లక్షణాలున్న ఒకరిని ఈ ఉదయమే చిత్తూరులో రిజిస్టరు మారేజ్ చేసుకున్నాను అతని కేదో తొందర పనుండి మద్రాసు వెళ్ళడంచేత నే నీ రాత్రి ఉద్యోగానికి వచ్చాను లేకపోతే రాకపోదును అందుచేత వీలుచూసుకొని ఈ డబ్బు కూడా కొండమీదివాడికి పంపించండి

చంద్రమ్మ లేచిపోయింది కర్టెన్లు పక్కకు లాగింది తలుపులు బార్లా తెరచింది ఏదో మరచిపోయినట్లు వెంకటేశ్వర్లువేపు వచ్చింది

బాబుగారు! చెప్పడం మరచిపోయాను తోవలో వీలుచిక్కదేమో! ఇంకా బండి పెట్టలేదు స్నానం చేసి మరీ వెళ్ళండి

ఎవరో పల్లెటూరి వాళ్ళు తలలమీద మూటలుంచుకొని లోపలికి రాబోయారు

ఇది ఫస్టుక్లాసు వెయింటింగ్ రూము! రెండో తరగతివాళ్ళు రావడానికి వీల్లేదు

చంద్రమ్మ వాళ్ళను వారించి చేతిగుడ్డతో కుర్చీలు తుడుస్తూ తన పని ప్రారంభించింది ●

నేత్ర వ్యాధులు '2'



డాక్టర్ బి సుబ్బారావుతో ఇంటర్వ్యూ

● గుడ్డితనం ముఖ్యంగా ఏ కారణాల వలన వస్తుంది?

జ కంటిపాప (కార్నియా) కంటి లోపలికి లెన్స్ కంటిలోని ద్రవంతో మార్పులు కంటి రెటీనా కంటి చూపు కేంద్రమయిన మాక్యులా కంటి నరం మెదడులో మార్పులు వీటిలో ఏవి దెబ్బతిన్నా కాని చూపు పోయి గుడ్డితనం వచ్చే ప్రమాదమున్నది

కార్నియా ముఖ్యంగా చిన్న ఎల్లలలో విటమిన్ ఎ లోపం వలన దెబ్బతినవచ్చును అలాగే కార్నియా మీద పుండు ఏర్పడి మచ్చలు ఏర్పడి కూడా చూపు దెబ్బతినవచ్చును ట్రకోమా మొదలగు జబ్బుల వలన కూడా కార్నియా దెబ్బతినవచ్చును

కంటి లెన్స్ పారదర్శకత్వం తగ్గితే దానిని కాటరాక్ట్ అంటారు మనదేశంలో దాదాపు నూటికి 50 వంతుల వరకు బ్లైండ్‌నెస్‌కు ఈ జబ్బే కారణం వీరిలో ఎక్కువ మందికి ఆపరేషన్ చేసిన తరువాత చూపు మరలా వస్తుంది

బ్లైండ్‌నెస్‌కు యింకొక ముఖ్యమైన కారణం నీటి శుక్లాలు లేక నీటికాసులు దీనినే గ్లాకోమా అని కూడా అంటారు దీంట్లో క్లోజ్‌డ్ అంగిల్ గ్లాకోమా అనే రకములో ఒకోసారి కొన్ని రోజులలోనే చూపు పూర్తిగా పోవచ్చును అలాగే ఓపెన్ అంగిల్ గ్లాకోమాలో నిదానంగా చూపు తగ్గిపోతుంది గ్లాకోమాలో పోయిన చూపు తిరిగి మందులువాడినా కాని రాకపోవచ్చును

కంటి విట్రియస్ ద్రవములో రక్తము చేరుట వలన కూడా చూపు తగ్గిపోవచ్చును ఇది ముఖ్యంగా సుగర్ జబ్బు వున్నవారిలోను ఈల్స్ డిసీజ్‌లోను జరుగుతుంది

రెటీనా పొరలు విడిపోవడం వలన కూడా చూపు దెబ్బతింటుంది ఇది ఎక్కువగా ఎక్కువ మైనస పవరు వున్నవారిలో వస్తుంది అలాగే ఒకోసారి శుక్లం ఆపరేషన్ అయిన తరువాత కూడా రావచ్చును వీలయినంత తొందరలో దీనికి సరిఅయిన ఆపరేషన్ చేయకపోతే చూపు పూర్తిగా పోయే అవకాశమున్నది

రెటీనా పొరల రక్తనాళాలలో మార్పులు సంభవించి కూడా చూపు దెబ్బతినవచ్చును ముఖ్యంగా సెంట్రల్ వీన్ బ్లాక్ సెంట్రల్ ఆర్టరీ బ్లాక్ వలన చూపు పోయే అవకాశాలు ఎక్కువ ఇవి ఎక్కువగా రక్తపు పోటు వున్నవారిలోను రక్తనాళాల జబ్బులున్న వారిలోను రావచ్చును

కంటి నరం ఎండిపోయి చూపు పోవచ్చును దీనిని ఆప్టిక అట్రోఫీ అంటాము ఒకోసారి కొన్ని యాక్సిడెంట్ల వలన తలకు దెబ్బతగిలినపుడు జరుగవచ్చును అలాగే కొన్ని మెదడులోని కణతలు (ట్యూమర్స్) వలన కూడా కంటి నరముల మీద ఒత్తిడి పెరిగి చూపు దెబ్బతినవచ్చును అలాగే కొన్ని మెనింజైటిస్ జబ్బులలో కూడా కంటి నరములు దెబ్బతినవచ్చును

కొన్ని రకాల కంటి గాయాల వలన ఇన్‌ఫెక్షన్ వలన యువియైటిస్ వలన కూడా చూపు తగ్గిపోయే అవకాశమున్నది

● గ్లాకోమా (నీటికాసులు) అంటే ఏమిటి? ఈ జబ్బుకు నివారణలేదా?

జ నీటికాసులు లేక నీటి శుక్లాలు అని కూడా గ్లాకోమాను అంటారు ఇవి ముఖ్యంగా రెండు రకాలు 1 క్లోజ్‌డ్ అంగిల్ గ్లాకోమా 2 ఓపన్ అంగిల్ గ్లాకోమా క్లోజ్‌డ్ అంగిల్ గ్లాకోమాలో తొలిదశలో అపుడపుడూ కళ్ళ నొప్పి వస్తుంటుంది తరువాత కొద్దిగా తరుచుగా తలనొప్పి వస్తుంది ఉన్నట్టుండి ఒకోసారి కంటిలో ప్రెజరు విపరీతంగా పెరిగి తీవ్రమయిన కంటినొప్పి తలనొప్పి చూపు తగ్గటం వాంతులు కూడా వస్తాయి లైటును చూస్తే దాని చుట్టూ వలయాల్లా కూడా కొందరిలో కనిపిస్తాయి వీలయినంత తొందరలో మందుల ద్వారా కంటిలోని ప్రెజరు తగ్గించి ఆపరేషన్ చేయకపోతే పూర్తిగా చూపు పోయే ప్రమాదమున్నది

ఓపెన్ అంగిల్ గ్లాకోమాలో కొంత ఐర్స్టయిన్ వుంటుంది దగ్గరి చూపుకు అద్దాలు తరచుగా మారుస్తుంటారు తలనొప్పి అపుడపుడూ వస్తూ వుంటుంది చూపు పరిధిలో ముందు కొన్ని మార్పులు వస్తాయి తరువాత క్రమక్రమంగా చూపు తగ్గుతుంది చూపులో మార్పులు వస్తున్నట్టు పేషంటు తొలిదశలో గుర్తించలేరు పేషంటు గుర్తించే దశకు వచ్చేసరికి చాలావరకు చూపు దెబ్బతిని వుంటుంది అందువలన కంటి పరీక్ష కోసం 40సం ల దరిదాపులో వున్నవారు వెళ్ళినపుడు తప్పనిసరిగా గ్లాకోమా పరీక్షలు చేయించుకోవడం మంచిది తొలి దశలోనే ఈ జబ్బును గుర్తించితే మందులవలన కాని లేక ఆపరేషన్ వలన కాని వున్న చూపును చాలా కాలంవరకు చాలా మందిలో కాపాడుకోవచ్చును చివరిదశకు చేరిన గ్లాకోమాకు ట్రీట్‌మెంట్ వలన అంత ఫలితం వుండదు

ఈ గ్లాకోమా ఆడవారికి మగవారికి ఇద్దరిలోను వస్తుంది

● కండ్లకు కాటుక పెట్టుకోవడం ఆరోగ్య దృష్ట్యా మంచిదా?

జ కండ్లకు కాటుక పెట్టుకోకపోవడమే మంచిది ఒకే కాటుకను యింట్లో అందరు వాడటంవలన ఒకరి కంటికి ఏదైనా ఇన్‌ఫెక్షన్ వుంటే అది యింకొకరికి రావచ్చును కాంటాక్ట్ లెన్స్‌లు వాడేవారు అసలు కాటుక వాడనేకూడదు కాంటాక్ట్ లెన్స్‌లు పాడైపోయే ప్రమాదమున్నది ఒకోసారి కాటుకవలన అలర్జీ కూడా రావచ్చును

● కొంతమందికి కండ్ల వెంబడి నీరు కారుతుంటుంది ఎందువలన?

జ కండ్ల నుండి ఎక్కువగా నీరు కారడానికి ముఖ్యంగా 1 క్రానిక్ కంజెక్టివైటిస్ 2 లాక్రియల్ పాసేజస్‌లో ఎక్కడైనా అవరోధం వున్నప్పుడు 3 కంటి రెప్పల అంచులలో మార్పు వచ్చినపుడు (ఎక్ట్రోపియాన్ ఎన్‌ట్రోపియాన్) కంటి రెప్పల వెంట్రుకలు గుచ్చుకుంటూ వున్నపుడు యిలా జరుగవచ్చును వీరికి పరీక్షచేసి సరిఅయిన కారణం తెలుసుకొని దానికి అనుగుణంగా ట్రీట్‌మెంట్ చేయడం మంచిది

● ఒకే కన్ను వున్నవారికి దృష్టిలో తేడా వుంటుందా? ఇంకా యితర యిబ్బందులు ఏమైనా వుంటాయా?

జ ఒకే కన్ను వున్నవారికి సాధారణంగా సహజసిద్ధంగా వుండే బైనాక్యులర్ విజన్ కొంతవరకు తగ్గివుంటుంది (త్రీ డైమన్షనల్ విజన్) ఒకే కన్ను వుండేవారికి ఆపరేషన్‌లు కాని మొనవి చేసేటపుడు చాలా అవసరమనుకుంటేనే చేయాలి సుగర్ రక్తపుపోటు జబ్బులున్నవారికి ఎపుడూ ఆ జబ్బులను కంట్రోలులో వుంచుకుంటూ వుండాలి అలాగే తరచుగా కంటి పరీక్ష చేయిస్తూ వుండాలి ఇంతకుముందు కన్ను ఎ కారణాల వలన చూపు పోయినదో తెలుసుకొని వీలైనంతవరకు చేతనైనంతవరకు అటువంటి ప్రమాదం ఈ కంటికి కూడా రాకుండా వుండేందుకు తగినంత శ్రద్ధ తీసుకోవాలి

కొన్నిరకాల వృత్తులు ముఖ్యంగా డ్రైవింగ్ మిషన్‌లతో పనులు మొనవి చేసేటపుడు చాలా జాగరూకతతో చెయ్యాలి

● కంటి మార్పు అంటుంటారు నిజంగా కంటిని పూర్తిగా మారుస్తారా?

జ కంటిపాప (కార్నియా) మీద మచ్చలు ఏర్పడి కొన్ని రకాల గాయాలు జబ్బుల వలన కార్నియా పొర పారదర్శకత్వం తగ్గి చూపు తగ్గిపోయినపుడు మిగతా కంటి భాగాలు అన్ని బాగావుంటే ఆ కార్నియాను మధ్యలో తీసి చనిపోయినవారి కంటి నుండి తీసిన కార్నియా పొర భాగాన్ని మాత్రం వేసి మరలా కుట్టి అతికిస్తారు దీనిని కెరటోప్లాస్టి అంటాము ప్రస్తుత విజ్ఞానములో పూర్తిగా కంటిని మార్చలేము పూర్తిగా కంటిని మార్చుటకు యింకా కొన్ని దశాబ్దాలు పట్టవచ్చునేమో?

–ఇంటర్వ్యూ టి ఎస్ రావు

వారఫలం

19–5–1989 శుక్రవారం మొదలు
25–5–1989 గురువారం వరకు

మేషం సర్వవిధాలా మేలైన వారం పత్రికాధిపతులకు అనుకూలం ఎనీ రంగాన్ చాకచక్యం చూపువారికి అనుకూలం కళాసాహితీరంగాభివృద్ధికి ఆస్కారం వృత్తియందు పెంపు ఆరోగ్యాభివృద్ధికి ఆస్కారం స్త్రీలకు దూర ప్రయాణాలు చెప్ప వీలైన వారం బంధు మిత్ర సమాగమం వృత్తియందు పెంపు

వృషభం శుభదాయక సమయం మీ ఆశయం ఎద్దించి మాటకు మన్నన చేకూరుట నిశ్చయం ఒకానొక రాజకీయ వ్యవహారం అనుమానాస్పదంగా పరిణమిస్తుంది పాత్రికేయులకు పంఎణీదారులకు అనుకూలం సుఖశాంతులు, దనవృద్ధి వ్యాపారానుకూలతకు ఆస్కారం స్త్రీలకు – ఉద్యోగరీత్యా కొందరకు అనుకూలం సభా గౌరవం

మిదునం వారాంతాన స్వల్ప చికాకులున్నాయి కొందరు అనవసరమైన యిబ్బందులకు గురి కాగలరు ఏదో నిశ్చయంగా సమాప్తి కాగలదనుకొన్న వ్యవహారం దూరంగా జరిగిపోవటం గమనించాలి స్త్రీలకు ఆదాయాబివృద్ధి వృత్తియందు పెంపు రాజకీయంగా మేలని గ్రహించాలి

కర్కాటకం ప్రతి వ్యవహారం చాకచక్యంగా ముగించుకొని కుటుంబ గౌరవం కాపాడండి సంఘ గౌరవానికి ఆస్కారం పొందండి రాజకీయవాదులకు అతి ముఖ్యమైన సమయమని గ్రహించి వ్యవహారానికి దిగండి జాయింటు వ్యాపారమందు అధిక లాభమున్నది స్త్రీలకు స్పెక్యులేషన్ ఫలిస్తుంది ధనలబ్ధి

సింహం : సభారంగాన ప్రసిద్ధి కుటుంబానందం ఉద్యోగ వృత్తులందు వృద్ధి దూర ప్రాంతాలకు ప్రయాణం చెప్పదగిన ముఖ్యాంశాలు ధన కనక వస్తు వాహనానుకూలతకు ఈ వారం అనుకూలం రాజకీయంగా మేలైన వారం గ్రహించాలి సభా మర్యాదకు ఆస్కారం స్త్రీలకు: కుటుంబానందం ఆరోగ్యమందు వృద్ధి విద్యావేత్తల సహాయం గ్రహించాలి

కన్య ఇంటా బయట ప్రసిద్ధి వృత్తియందు వృద్ధి ఆరోగ్యమందు అభివృద్ధి ధనాగమనం శుభకార్య ప్రస్తావనలు వక్రించిన శని లాభప్రదాయకుడు కావటం గమనార్హం దూర ప్రయాణాలు ఈ వారం ఆపటం న్యాయం స్త్రీలకు అన్ని రంగాలలో అభివృద్ధికరమైన మార్పులు రానున్నవి గ్రహించాలి ఉత్తముల స్నేహం లభ్యమని గ్రహించాలి

తుల ఆడంబరాలకు అధిక వ్యయం అతిధి అభ్యాగతులను ఆదరించవలసి రావటం రాజకీయంగా దూర ప్రాంతాలకు ప్రయాణించుట ఇంట శుభం జరుగుటకు ఆస్కారం దాయాది వర్గంతో తగాదాలు యిత్యాదులకు ఆస్కారం స్త్రీలకు అధిక ఆదాయం వృత్తిలో మేలు

వృశ్చికం మీ కార్యక్రమాలు సానుకూలం ప్రయాణానుకూలత సాహిత్య కళారంగాలలో ఆస్కారం కుటుంబ బాధ్యతలతో సతమతం కావటం చెప్పదగిన అంశం ఏది ఎలాగున్నా ఒకానొక వ్యవహారంలో అనుకూలం వృత్తిలో కూడ ప్రోత్సాహం ఏమయినా వారాంతం వరకు ప్రయాణాలు ఆపటం న్యాయం స్త్రీలకు కళాభివృద్ధి

దనుస్సు సభయందు మీకు గౌరవం లభ్యమవుతుంది సుఖ శాంతులున్నాయి ఆదాయమందు అభివృద్ధి చేకూరుతుంది క్రీడారంగాన ప్రసిద్ధినందుకోనున్నారు కొందరు కళారంగాన ప్రసిద్ధి ఏర్పడనున్నది గమనించండి స్త్రీలకు ఉద్యోగమందు అభివృద్ధి రాజకీయ రంగాన ప్రసిద్ధి చెప్పదగిన ఈ వారపు ముఖ్యాంశాలు

మకరం వారం పూర్వార్ధంలో బంధు మిత్రులతో కాలక్షేపం విందులు వినోదాలకు ఆస్కారం వృత్తిలో ప్రోత్సాహం లభ్యం కాగల సమయం ఇంటా బయట సమస్యలు చికాకులు ఆరోగ్య లోపం ఉద్యోగంలో యిబ్బందులు రావచ్చు శ్రమానంతరం ఫలితం సంభవం స్త్రీలకు ఆరోగ్య లోపం వృత్తిలో అనానుకూలత

కుంభం ఆదాయమున్నది అభిమానించే వారున్నారు ఇష్ట బంధు సమాగమం విదేశ గమనం కొందరకు చెప్పదగిన అంశం శని లాభ స్థితి రాజకీయ వాదులకు వ్యాపారం చేసేవారికి అధికార వర్గానికి అనుకూల వారం అప్పులుంటే వసూలయ్యే సమయం గ్రహించాలి స్త్రీలకు అధికార వర్గానికి లాభదాయకం సుఖశాంతులకు ఆస్కారం గ్రహించాలి

మీనం ఇష్ట బంధు సమాగమం రాజకీయ వాదులకు మేలైన దినం వస్తు సేకరణకు అనుకూల సమయం సుఖశాంతులు ధన వృద్ధి రాజకీయాలందు కొందరకు అనానుకూలత స్థిరాస్తి యందు యిబ్బంది ఏర్పడుట నిశ్చయం బహు జాగ్రత్తగా సంచరించాలి స్త్రీలకు వయసు వచ్చిన వారికి శుభదాయక సమయం గ్రహించాలి

– విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

అగ్నిపుత్రి

చక్కిలం విజయలక్ష్మి

(గత సంచిక తరువాయి)

ఉత్తరం పోస్ట్ చేసిన గంట లోపలే అత్తయ్య నుండి నాకు ఉత్తరం వచ్చింది

ప్రియ అమూల్యా

శుభాశీస్సులు నీవు క్షేమ మనుకుంటాను అందర్నీ పోగొట్టుకుని ఏకాకిగా మిగిలిపోయిన నీ ఒంటరితనం తల్చుకుంటే నాకు బాధగా వుంది అయితే అమూల్యా నేను నీ తల్లి దండ్రుల్ని అక్కల్ని కాకపోయినా నేను నీ దాన్నే అని నీవు గ్రహిస్తే నేను చాలా సంతోషిస్తాను ముఖ్యంగా ఎళ్ళి అయ్యే దాకా నీవు నా దగ్గరుంటే నీకు ఒంటరితనం పోతుంది నీవు ఒంటరిగా వున్నావనే ఆందోళన నాకూ వుండదు అయినవాళ్ళే అయినవాళ్ళు కాదు ఆత్మను పంచుకున్న వాళ్ళే అయినవాళ్ళు; ఆత్మీయులు

ఇక ఇక్కడ మా అత్తగారు పోయారు ఆమె పోయిన దాని కంటే మీ అత్తగారు పోయారట నీవు కాశీకి వెళ్ళిపోతున్నావని మన బంధువులందరూ అనుకుంటున్నారు అన్నట్లు నీ ఆస్తిపాస్తుల్ని ఏం చేస్తున్నావ్? అంటూ మీ అక్కయ్యలు రాసిన ఉత్తరాలు నాకు చాలా బాధ కలిగించాయి అయితే అది క్షణికమే తర్వాత వాళ్ళ మీద జాలి కలిగింది ఇంత ఎగ్గులేని స్వార్థాన్ని వాళ్ళకు పెట్టిన దేవుడి మీద కోపం వచ్చింది

అమూల్యా అందరూ అనుకుంటూన్నట్లు నేను కాశీకి వెళ్ళడం లేదు ఎందుకు వెళ్ళాలి? మనశ్శాంతి కోసమేనా? మనశ్శాంతి కాశీలో నిక్షిప్తమై వుందా? బజార్లో పెట్టి అమ్ముతున్నారా? మనం ఇతరులకు శాంతి కలిగించి చికాకులను దూరంగా పారద్రోలితే పరిసరాలు ప్రశాంతంగా వుంటాయి మనం అందర్నీ శాంత పరుస్తున్నాం కాబట్టి ఇతరుల నుండి మనకు చికాకు ఎదురు కావు అప్పుడు అంతా శాంతే అంతా ప్రశాంతే గోలగోలగా వుండే గుళ్ళో కళ్ళు మూసుకు కూర్చుని మంత్రాలు చదువుకోవటంలో శాంతి లేదు మానసిక వుపశమనమే శాంతి దాన్ని మనం ఎక్కడైనా కల్పన చేసుకోవచ్చు ఒకవేళ కాశీలో నాకు శాంతి దొరకడం నిజమే అయినా నేను వెళ్ళను నేను కాశీకి వెళ్తే శాంతి నా ఒక్కదానికే లభిస్తుంది నా జీవితం ఇంకా మధ్యాహ్నాన్ని కూడా దాటలేదు ఇంత సుదీర్ఘ కాలం శాంతి పొందుతూ కాశీలో గడపడం నా కిష్టం లేదు జీవితం అంటే కేవలం శాంతి పొందటం కాదు కదా? వీలైతే ఇతరుల జీవితాలను కాంతి మయం శాంతి మయం చేయవచ్చు నిజమైన శాంతి ఇతరులకు వుపయోగపడటంలో నే వుంది

ఇది మారుమూల ప్రాంతం ఈ ప్రాంతాల్లో విద్యార్జనకు తగిన అవకాశాలు లేవు దూరంగా వున్న బస్తీ కెళ్ళి ఎల్లలు చదువుకు రావాలి ఆ వ్యయ ప్రయాసల కోర్చలేని వాళ్ళు నిరక్షరాస్యులుగా వుండిపోతున్నారు అందుకే రెండు ఇళ్ళను మాత్రం వుంచుకుని మిగిలిన ఆస్తి పాస్తుల్ని అమ్మివేస్తున్నాను ఆ రెండిళ్ళలో ఒకటి పాఠశాలగా మరోటి ఉచిత భోజన వసతి గల హాస్టల్‌గా తయారు చేయాలని అనుకుంటున్నాను నా కోసం రెండు గదులు మాత్రం వుంచుకుంటాను డబ్బు బ్యాంకులో ఫిక్సిడ్ డిపాజిట్‌గా వేస్తే దాని మీది ఆదాయం హాస్టల్ ఖర్చులకు వుపయోగిస్తుంది ఇంకా కొందరు ధర్మాత్ములు ఉడతా భక్తిగా చేయూత నిస్తామని హామీ ఇచ్చారు

మీ మామయ్యకు చదువు పట్ల చాలా అభిలాష అందుకే స్కూలు మీ మామయ్య పేరున పెడుతున్నాను మా అత్తగారిది ఎముక లేని చెయ్యి అన్ని దానాల్లోకీ అన్నదానం ఉత్కృష్టమైందని అనేవారు అందువల్ల ఆవిడ పేరున హాస్టల్ పెడితే ఆవిడ ఆత్మ శాంతిస్తుందని నా ఆశ

పాఠశాలలో నే వయోజన విద్యా కేంద్రంగా రాత్రి పాఠశాలను కూడా ఏర్పాటు చేయాలని అనుకుంటున్నాను

నీవు చదువుకున్న దానివి ఈ విషయాలలో నీ సలహా నాకెంతైనా అవసరముంటుంది నీవు వీలైనంత త్వరగా ఇక్కడికిరా నీ కోసం ఎదురు చూస్తూ

మీ అత్తయ్య
జానకి

ఆనందం గర్వం నా కళ్ళలోంచి కన్నీళ్ళుగా వర్షించాయి అత్తయ్యా అయాం ప్రౌడాఫ్ యూ

* * *

సుచరితను తీసుకుని అత్తయ్య వూరు చేరేసరికి బాగా సాయంకాలమైంది అత్తయ్య తన సహజమైన తీయని చిరునవ్వుతో మాకు స్వాగతం ఇచ్చింది పాపను మక్కువతో అక్కున చేర్చుకుంది

చీకటి పడ్డాక పెరట్లో పందిరి క్రింద మంచం మీద కూర్చున్నాము మాటల్లో చాలా సంగతులు దొర్లిపోయాయి

హఠాత్తుగా అత్తయ్యలో నాకు ఏదో మార్పు కనిపించింది ఊహూ హఠాత్తుగా కాదు చాలా సేపటిగా ఏదో అర్థం కాని మార్పు కనిపిస్తోంది అది మార్పే లేక ఏదైన మధ్యలో వచ్చిన మార్పులోంచి మళ్ళీ సహజత్వానికి వచ్చిందో – ఏదో అలాంటిదే! మాట్లాడుతున్నా నా అంతరంగానికి ఆ విశేషం అందుతూనే వుంది అత్తయ్య మాట్లాడుతూనే వుంది

ఇల్లు అమ్మగా వచ్చిన నీ వంతు డబ్బు కూడా మీ అక్కయ్యలకే ఇచ్చేశావా ఏమిటి?

లేదు ఇవ్వవలసిన అవసరం నాకు కనిపించ లేదు మన బలహీనత ఎదుటి మనిషి కెంత చొరవ ఇస్తుందో చులకన భావాన్ని పెంచుతుందో అర్థం చేసుకున్నాను ఆ డబ్బు నా తర్వాత సుచరితకు చెందే ఏర్పాటుతో బ్యాంకులో వేశాను మైనా తాలూకు పాతిక వేలూ కుష్ఠు రోగుల సేవా సదనానికి ఆమె పేరు మీదనే డొనేట్ చేస్తున్నాను

అత్తయ్య మధుర హాసం చేసింది

నాకు హఠాత్తుగా గుర్తు వచ్చింది అత్తయ్య అత్తయ్య జుట్టుతో వుంది! జడ అల్లుకుంది! మామూలుగా తెల్ల చీరె కట్టుకుంది! జాకెట్టు వేసుకుంది!

సంతోషంతో చిన్న కేక పెట్టాను

ఏమిటి! అంది ఆశ్చర్యపోతూ

నీవు నీవు అంటూ ఆనందంతో ఎచ్చిగా అత్తయ్య జుట్టులోకి వేళ్ళు జొనిపి చెల్లా చెదరు చేశాను

నీలి మేఘం లాంటి నెమలి ఎంచం లాంటి

జరిగిన కథ –20 : అమూల్య, పెళ్ళి కాకుండా తల్లి అయిన మైనా శృతి యింట్లో అద్దెకుంటుంటారు. శృతి యింటికి వచ్చి వెళ్తుండే ప్రసాదరావుపై మనసు పడుతుంది అమూల్య. చెడు తిరుగుళ్ళకు అలవాటు పడిన మైనా హత్యకు గురవుతుంది మైనా తనకు సంబంధించిన పాతిక వేల రూపాయలు అమూల్యకు చెందేలా చేస్తుంది. మైనాను గతంలో ప్రేమించిన వ్యక్తి సుచరిత తండ్రి తన బావేనని తెలుసుకొని ఆశ్చర్యపడుతుంది అమూల్య కామెర్ల వ్యాధి సోకి అమూల్య తల్లిదండ్రులు చనిపోతారు కుష్ఠు రోగుల సేవా సదనంలో సేవికగా చేరాలన్న నిర్ణయాన్ని ఉత్తరం ద్వారా తన అత్తయ్యకు తెలియజేస్తుంది

అత్తయ్య జుట్టు ఎప్పటిలా నల్లగా ఉంగరాలు తిరిగి నిగనిగలాడుతూ

అత్తయ్య జుట్టు చేతుల్లోకి తీసుకుని ముఖం దాచుకున్నాను

ఓహ్! అదా! పిచ్చి మా వూర్లోని మంగలి పార్టీ గొడవల్లో వూరు వదలి వెళ్ళిపోయాడు ఊళ్ళోని మగవాళ్ళంతా పక్క బస్తీకి వెళ్ళి క్షవరం చేయించుకుని వస్తున్నారు నేను వెళ్ళలేను కదా? అందుకని అది అలా పెరిగిపోయింది పైగా నా జుట్టును గురించి ఎవరూ పట్టించుకోవడం కూడా లేదు నిజం చెప్పనా? నా జుట్టు గురించి ఎవరూ పట్టించుకోవడం లేదేమిటి! అని దిగులుగా కూడా వుంటుంది అని నవ్వింది అత్తయ్య

* * * *


పాప చదువు గురించిన దిగులు తీరిపోయింది అత్తయ్య తెరిచే స్కూల్లో చేర్పించవచ్చు

వారం తర్వాత ముందుగానే చేసుకున్న ఏర్పాట్లతో నేను కుష్ఠు రోగుల సేవా సదనానికి వెళ్ళాను

మొదటిసారి దూరం నుండి చూసినప్పుడు ఇక్కడికి వచ్చి చూడాలని వుబలాట పడ్డాను అప్పుడది తీరని కోరికగా వుండిపోయింది ఇప్పుడు ఈ రకంగా నా కోరిక తీరుతుందని వూహించనైనా లేదు!

సేవా సదనంలో నాకు వూహించని ఆత్మీయ స్వాగతం లభించింది డబ్బు తింటూ కూడా తమను పట్టించుకోని పరిస్థితులలో ఓ యువతి నిస్వార్థంగా వుత్సాహంగా తమ సేవకై అక్కడికి రావటం ఆ రోగులలో అంతులేని ఆనందాన్ని కలిగించింది పెల్లుబికిన సంతోషంతో పెచ్చుపెరిగిన వుత్సాహంతో నృత్యం చేశారు! కేకలు పెట్టారు! కన్నీరు కార్చారు!

నేను గ్రాడ్యుయేట్‌ను కావటం వల్ల ప్రాథమిక శిక్షణ ఇచ్చి నర్సుగా వుపయోగించుకోవాలని అక్కడి



అధికారులు నిర్ణయించుకున్నారు

నేను క్లర్కుగా నర్సుగా కూడా పని చేస్తున్నాను

నేను అనుకున్నట్టుగానే నాకు కొండ క్రింది క్వార్టర్స్‌లో ఒకటి అలాట్ చేసినా అక్కడ వుండటానికి అత్తయ్య ఒప్పుకోలేదు

నే నిక్కడ వుండగా నీవు క్వార్టర్స్‌లో వుండట మేమిటి! క్వార్టర్స్‌లోని వారి పిల్లలను మన

స్కూలుకు తీసుకు వచ్చేందుకు జీపు రాకపోకలు ఎలాగూ వుంటాయి నీవూ జీపులోనే రాకపోకలు జరపవచ్చు అంది

నా గొప్పదనం కాదు గానీ నేను అక్కడ అడుగు పెట్టిన వేళావిశేషం సేవా సదనం మళ్ళీ కళకళ లాడటం ప్రారంభించింది ఒకరొకరే డాక్టర్లు నర్సులు వలంటీర్లు రావటం ప్రారంభించారు తగిన చికిత్స పరామరిక లభిస్తుందనే నమ్మకం ఏర్పడటంతో క్రొత్తగా రోగులు కూడా వచ్చి చేరసాగారు

ఈ కుష్ఠు రోగుల సేవా సదనం గురించిన వార్తలు ఆర్టికల్స్ పేపర్లలో రాసాగాయి ఇక్కడి డాక్టర్లు కూడా రోగులకు ప్రోత్సాహకరంగా వ్యాసాలు రాయడం ప్రారంభించారు

త్వరలోనే కుష్ఠు రోగ పీడితులకు నిజమైన సేవా సదనంగా ఉపశమన కేంద్రంగా పేరు తెచ్చుకుంది ఈ సేవా సదనం

* * *

ఎనిమిది నెలలు గడిచిపోయాయి దేశంలో కుష్ఠు నివారక సేవా సదనాలలో తలమానికంగా ఇది నిలిచింది

ఒకరోజు ఆ రోజు మరో క్రొత్త రోగి వచ్చాడన్న వార్త తెలిసింది చూసి వద్దామని బయలుదేరాను

అక్కడ అక్కడ అతను అతను ఆయన

ఆయన ఎప్పటిలా నన్ను చూడగానే తన పెదిమల పూలు తెరిచి తేనె ఒలికించలేదు స్వరం వుండీ మాటలు మరచిపోయిన దురదృష్టవంతుడిలా బావం వుండీ బాష రాని దౌర్భాగ్యుడిలా నాకేసి చూశారు మౌనంగా ఆవేదనగా ఆశ్చర్యంగా

మా చూపుల టెలిగ్రాఫ్ తీగలు మా భావాల మాటల్ని మా మనసుల కందిస్తున్నాయి పరస్పరం

అమూల్యా! నన్ను క్షమించు నేను కావాలని నిన్ను వదలి వెళ్ళలేదు

నాకు తెలీదు మాస్టారు! మిమ్మల్ని అర్థం చేసుకునీ మీ చర్యను అపార్థం చేసుకున్న దౌర్భాగ్యురాలిని నేను అపార్థం చేసుకుంటానని తెలిసి కూడా నా మేలు కోరి వెళ్ళిపోయిన మీ ప్రేమ త్యాగం నన్నే మీరు క్షమించాలి

నా మీద ఇంకా నీకు సానుభూతి వుందా అమూల్యా!

ఈ సారి నేను చూపులతో సమాధానం ఇవ్వలేదు, నెమ్మదిగా వెళ్ళి మాస్టారి ఎదుట మోకాళ్ళ మీద కూర్చుని చిరుగా వణుకుతూన్న మాస్టారి కుడి చేతిని అందుకుని నా పెదిమలతో తాకీ తాకనట్టుగా

నా పెదిమలు ఆయన వేళ్ళ కొసల గుండా అందజేసిన సమాదానం ఆయన మనసుకు చేరింది

సానుభూతి కాదు మాస్టారూ ప్రేమ ఆరాధన ఇప్పుడు గొప్ప గౌరవం కూడా

మాస్టారి చూపులు నా తల మీద పూలు కురిశాయి!

(అయిపోయింది)

భీమ్ సేన్ పై అమ్మాయిల అభిమానం

అర్జున్ అవార్డుగ్రహీత ప్రవీణ్ కుమార్ పాప్యులారిటీ పెరిగిపోతుండటంతో సమస్యలెదురవుతున్నాయట

దేశంలో లక్షలాదిమంది తిలకిస్తున్న టి వి సీరియల్ 'మహాభారత్'లో అతి బలవంతుడు, భీమసేనుడి పాత్రను పోషిస్తున్న ఈ ఆజాను బాహుడు తనకు కొన్ని ఇబ్బందులు ఏర్పడ్డాయని వాపోయాడట

తనకున్న మహిళాభిమానుల తాకిడిని తట్టుకోలేక సతమతమవుతున్నాడట భీముడు



ప్రతిరోజు ఉదయంపూట జాగింగ్ కు వెళ్లే అలవాటున్న ప్రవీణ్ బయటకు రాగానే అభిమానులు చుట్టుముడుతున్నారట ఈ గోల భరించలేక తన ఫ్లాట్ లోనే జాగింగ్ చేసుకుంటున్నాడు పాపం !

ఆడవాళ్లను నేను కించపరచటంలేదు మహిళలంటే నాకు చాలా గౌరవభావంవుంది కనీసం నన్ను వ్యాయామమన్నా చేసుకోనిస్తే చాలంటున్నాడు భీమ్ ! ఏంచూసుకొని మహిళలు ఈయన అభిమానులయ్యారో ? బహుశా పర్సనాలిటీ చూసేమో !

నలభీమపాకం

అగ్భరీలు

కావలసిన వస్తువులు:- మైదా 500 గ్రా, పంచదార 200 గ్రా, డాల్డా 250 గ్రా, వెన్న 100 గ్రా, పాలు పావు లీటరు.

తయారు చేయు విధానము:- తాజా మైదాను తీసుకొని జల్లించపట్టి ఒక పళ్ళెములో పోసి



దానిలో 100 గ్రా. వెన్న వేసి, పావు లీటరు పాలను బాగా మరగబెట్టి మైదాలో మరిగిన పాలను చల్లుతూ పూరీల పిండిలాగ గట్టిగ తడుపుకోవాలి. చిన్న నిమ్మకాయంత పిండిని తీసుకొని చేతిలో గుండ్రముగా చేసుకుని కొద్దిగా ఉండను నొక్కి అంత పిండిని అలానే తయారు చేసుకోవాలి. తరువాత 200 గ్రా. పంచదారను ఒక గిన్నెలో పోసి ఒక గ్లాసుడు నీళ్ళు పోసి బాగా పాకం వచ్చేదాక తిప్పి క్రిందకు దించుకోవాలి.

తరువాత మూకుడు పొయ్యి మీదపెట్టి పావు కిలో డాల్డా పోసి కాగనిచ్చి, చేసి ఉంచుకున్న మైదా బిళ్ళలను డాల్డాలో వేసి గోధుమ రంగు వచ్చేవరకు వేగనిచ్చి తీసి పాకంలో వేసి కొంచెం సేపు ఉన్న తరువాత ఒక పళ్ళెములో అరబెట్టుకోవాలి. అన్నీ అలాగే చేయాలి. ఇవి ఆరిన తరువాత డబ్బాలో పెట్టుకోవచ్చు.

– కె. సురేంద్రనాథ్ (అనంతపురం)

ఆంధ్రసచిత్రవారపత్రిక

మగవంటలు –"నల భీమపాకం" శీర్షికకి–

ఈ కూపన్ తప్పక జత చేయాలి ------

అసంప్రేక్ష్యకారిత్వము... పంచతంత్రము ...ఆరవభాగము



... గేయరచన ...
నండూరి రామమోహనరావు — బొమ్మలు... బాపు





సీరియల్

సూపర్ గర్ల్

వింజమూరి విజయ శాంభవి

16

(గత సంచిక తరువాయి)

మెద్రాస్ సెంట్రల్‌లో దిగింది కార్తి! ఇప్పుడామె ఎలాంటి మారు వేషంలోనూ లేదు! ఏ ముస్లిం స్త్రీ వేషం లోనో లేదు అతి మామూలుగా కార్తిలానే వుంది! నిన్నటి రాత్రి మెద్రాస్ ట్రైన్ ఎక్కబొయ్యే ముందు విజయవాడలో కొన్న తనకి అలవాటైన డ్రెస్ బిగుతుగా వున్న జీన్స్ ఫాషన్ బుల్‌గా వదులుగా వున్న షర్ట్ ధరించింది!

మూడు రోజుల్నుండి ప్రతీక్షణం విపరీతమైన టెన్షన్‌తో శత్రువుల ఎత్తులకి పై ఎత్తులేస్తూ! నేర్పుగా వారి చేతుల్లో నుండి బయట పడుతూ నిద్రాహారాలన్నవి మర్చిపొయ్యి విపరీత మైన అలసటకి గురయిన అమె రాత్రంతా ట్రైన్‌లో బాగా నిద్రపోవడం వల్ల శత్రువులు తనని అనుసరించడం లేదన్న నమ్మకంతో బాగా నిద్రపోయిందామె!

అమె మెదడు ఫ్రెష్‌గా వున్నట్లనిపిస్తోంది! అమె కనులు తేటగా వున్నాయి! అమె ఉత్సాహంగా కూడా వుంది! తను ముందు ముందు ఎదుర్కోబోయే విషమ పరిస్థితుల్ని గురించి ఆలోచించనికార్తి హైదరాబాదు నుండి తనను పాలో అవుతూ వస్తున్న పరమ దుర్మార్గులైన శత్రువులకి తను మెద్రాస్ బయలు దేరి వచ్చిన విషయం తెలిసే అవకాశం లేదని కాబట్టి ఇక్కడ తనకి వారి బాధ వుండదని విజయవాడలోనే అది అంతమై పోయిందని భావించి సంతోషిస్తోందామె!

హుషారుగా ముందుకి నడిచి ఓ టాక్సీ కేక వేయబోయిందామె! ఇంతలో వూహించని సంఘటన జరిగి పోయింది! కార్తి ట్రైన్ దిగినక్షణం నుండి ప్రయాణీకుల్ని చాటుచేసుకుని అమెని వెంబడిస్తూ వస్తున్న ఓ వ్యక్తి తను ఎదురు చూస్తున్న అవకాశం అక్షణంలో లభించినట్టుగా ఒక్క ఉదుటన కార్తి చేతిలోని రెడ్‌సూట్ కేస్‌ని లాక్కుని జనంలోకి పరుగెత్తాడు!

అనుకోని వూహించని ఆ సంఘటనకి కార్తి షాక్ తిన్నది!

* * * * *

స్పృహలోకి వచ్చిన రోజ్ చెప్పిన విషయాలు విన్న చైతన్య మొహం పూర్తిగా పాలిపోయింది! తను వూహించిన దానికంటే పెద్దది భయంకరమయినదీ అయిన ఏదో బాధ్యతని తన భుజస్కందాల మీద మోపుకుని ఏదో విషవలయంలో చిక్కుకుపోయింది అమాయకంగా చిన్నారి కార్తి!

అడ్వంచర్స్ అంటే ప్రాణం పెట్టే కార్తి తన ఆ ముచ్చట వలన చెయ్యకూడని సాహసం ఏదో చెయ్యబోతూ కొన్ని రాక్షస హస్తాల మధ్య చిక్కుకుపోయిందని అర్థమైంది చైతన్యకి!

కార్తి భవిష్యత్తు మంటల్లో శలభంలా మాడిపోకముందే తను కార్తిని రక్షించాలి అతని కళ్ళముందు సుమిత్ర మొహం కదిలింది

ఇది మగ పిల్లాడై వుంటే నాకు సమస్య లేకపొయ్యేదిరా చైతన్యా ఈ సాహసంతో మొండితనంతో ఏం కష్టాల్ని నెత్తికి కొనితెచ్చుకుంటుందో ఏలాంటి సమస్యల్లో యిరుక్కుంటుందో నని ప్రతీక్షణం భయంతో నా గుండె వణికి పోతూనే వుంటుంది తన ఈ మగ బుద్ధుల వలన నిజంగా కార్తికి ఏదైనా అయితే నేను ఒక్క క్షణం కూడా బ్రతకలేను దిగులుగా అనే సుమిత్ర

చైతూ! నాకు కొడుకులు లేరు అన్న కొరత లేకుండా చేసింది బేబీ! చూస్తుండు ఎప్పుడో ఏదో గొప్పపనిచేసి నాకూ నా వంశానికి ఎంత పేరు ప్రతిష్టలు తెచ్చిపెడుతుందో నేను పైకి అనను గానీ ఒక్కోసారి కార్తిలో సాహసం ధైర్యం చూస్తుంటే నాకూ భయం వేస్తుంది అందుకే కొత్తగా ఈమధ్య దేవుణ్ని నమ్మడం ప్రారంభించాను తెలుసా? బేబీ కోసంగా కనురెప్పల వెనుక దాగట్లాడే స్వల్పమైన భయంతో పైకి గర్వాన్ని ప్రకటించే అనంద్

ఎందుకు అంకుల్ ఒంటరిగా నన్ను పిక్చర్‌కి పంపడానికి కూడా మమ్మీ యిష్టపడదు? ఎందుకీ ఆడా మగా తేడాలు? నేను ఏ కుర్రాడికి తీసిపోతాను? ఎందులో తీసిపోతాను? కరాటేలో మా కాలేజీ కుర్రాళ్ళెవరూ నాకు సాటిరారు నాకు తెలిసిన ఏ ఆడపిల్లలోనూ నాలో వున్నంత ధైర్యం తెగింపు చొరవ నాస్తి ఇంతమాత్రానికే భయపడిపొయ్యే మమ్మీ ఫ్యూచర్‌లో చాలా గొప్ప అడ్వంచర్స్ చెయ్యాలన్న నా కోరికని వింటే హార్ట్ ఎటాక్ తెచ్చుకోదూ? అయినా మీరే చెప్పండి అంకుల్ అతి మామూలుగా అందరి ఆడపిల్లల్లా ఓ గృహిణిగానో ఉద్యోగినిగానో బ్రతికేయడం ఏం గొప్ప? మీరన్నట్లు మనకోసం మనం బ్రతకడంలో ప్రత్యేకత ఏముంది? ఏదో చెయ్యాలి ఇంకా ఏదో సాధించాలి అన్న తపన మీ మాటలు వింటున్నకొద్దీ నాలో అధికమవుతోంది కేవలం చదువుకుని గొప్ప న్యాయవాదిని కావాలన్న కోరిక ఒక్కటే కాదు ఇంకా ఏదో ఏదో సాధించాలి నేను!'

తనేం చెయ్యా లనుకుంటుందో తనకే స్పష్టంగా తెలీకపోయినా ఏదో సాధించాలన్న తపనతో ఈ సమాజాన్ని ఇప్పుడిప్పుడే అర్థంచేసుకుంటున్న చిన్నారి కార్తి ఆరాటంగా అనేది కార్తిలో ఇలాంటి వింత ఆలోచనలు భావాలూ రూపుదిద్దు కోవడానికి కారణం తనేనా?

కార్తిలోని చురుకుదనం తెలివితేటలూ గుర్తించిన తను అమె ఆడపిల్ల అన్న విషయం మర్చిపోయి అమెలో ఈ కొత్త వింత భావాలూ అభిప్రాయాలూ రూపుదిద్దుకోవడానికి కారణమయ్యాడా? కార్తికి ఏదైనా అన్యాయం జరిగితే అమె చుట్టూ అన్ని ఆశలూ కోరికలూ అల్లుకుని బ్రతుకుతున్న సుమిత్ర అనంద్ ఏమయిపోతారు?

చైతన్య గట్టిగా తల విదిలించాడు తను తొందర పడాలి కార్తిని ఆ విషవలయంలో నుండి బయటకి లాగాలి! చివ్వున లేచాడు చైతన్య

చైతన్యా బ్రదర్! కార్తి తొమ్మిది గంటలకి తను రాగలదేమో వెయిట్‌చెయ్యండి సరిగ్గా తొమ్మిది గంటలవరకు చూసి ఆ ఇంట్లో నుండి బయటికి వచ్చాను నేను తను తిరిగి రాలేకపోయిన పక్షంలో మీకు అందజెయ్యమంటూ కార్తి ఇచ్చిన లెటర్ వున్న పర్స్‌ని ఆ దుర్మార్గులు కాజేసినట్లున్నారు విచారంగా చెప్పిన రోజ్ మళ్ళీ నీరసంగా అంది మీరు మొదట పోలీసులకి ఈ విషయం చెప్పే ముందు మరోసారి ఆ ఇంటి దగ్గరికి వెళ్ళిచూద్దాం రెడ్ సూట్‌కేస్ సైతం ఆ ఇంట్లోనే ఓ చోట దాచబడి వుంది

ఆగి పొయ్యాడు చైతన్య! కార్తి గొప్ప చాతుర్యం తెలివి తేటలూ గలిగిన పిల్ల! అమె శత్రువుల మధ్య

జరిగిన కథ– 18 :రోజ్‌కి సహాయపడాలనుకున్న కార్తికిఅడుగడుగునా ఆటంకాలు ఎదురవుతాయి. విజయవాడలో లాయర్‌ను కలుసుకునేందుకు వెళ్ళి తిరిగివస్తున్న కార్తిని రంజిత్ ముఠా ఎత్తుకు వెళ్తుంది. అక్కడి నుంచి తప్పించుకొని తానసలు కలుసుకోవలసిన లాయర్ రంగనాయకి కోసం యింటికి వెళ్ళగా అమె తీవ్ర గాయాలతో అస్పత్రిలో వుందన్న సమాచారం తెలుస్తుంది కార్తిని వెతుక్కుంటూ విజయవాడ చేరిన చైతన్య– స్పృహ కోల్పోయి పడి వున్న రోజ్‌ను తను వున్న హోటల్‌కు తీసుకువెళ్తాడు.

నుండి బయటపడి వున్నా ఆశ్చర్య పోవాల్సిం దేమి లేదు' అదృష్టం ఆ విధంగా కలిసి రావచ్చేమో' కార్తి ప్రస్తుతం తన కళ్ళబడితే అదే చాలు' తీగ తన చేతికి దొరికినట్టవుతుంది' మిగతా డొంక సంతా తను తిరగేసి ఈ రాణి ఎవరో ఆ సూట్‌కేస్‌లోని రహస్యం ఏమిటో బయటికి లాగ గలడు తను'

చైతన్య వెంటనే రోజ్‌ని తీసుకుని బయలు దేరాడు' అప్పుడు సమయం తొమ్మిది నలభై అయిదు' ఆ ఇద్దరూ రాంబాబు ఇంటికి చేరుకుని సూట్‌కేస్‌ని దాచిన చోట వెదికారు రెడ్ సూట్‌కేస్ మాయమైంది' దాని స్థానంలో రెపరెప లాడుతోంది కార్తి డైరీలో చింపిన మడత బెట్టబడి వున్న కాగితం' దాన్ని అందుకుని విప్పి ఆతృతగా చదివాడు చైతన్య'

డియర్ రోజ్ సిస్టర్ నేను శత్రువుల మధ్య నుండి బయట పడ్డాను' అనుకోని విధంగా హఠాత్తుగా మెడ్రాస్ బయలుదేర వలసి వచ్చింది' అక్కడ నా కోసం రెడ్ సూట్‌కేస్ కోసం రాణికి సంబంధించిన మనుషులు ఎదురు చూస్తూ వుంటారు' ఇలా నీకు చెప్పకుండా పోతున్నందుకు ఏమీ అనుకోవద్దు' నాకు టైమ్ లేకపోయింది' అదీగాక నువ్వు నా వెంట వస్తానని పట్టుబడతావు'ఆ విషయం నాకు తెలుసు! ఇప్పటికే నా మూలంగా నువ్వుచాలా శ్రమపడ్డావు బాధ పడ్డావు' నువ్వు నాకు చేసిన సహాయానికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపు కుంటున్నాను'


నువ్వు వెంటనే హైదరాబాద్ వెళ్ళిపో' నేను రెండు రోజుల్లో తిరిగి రావడానికి ప్రయత్నిస్తాను' అలా నేను రాలేని పక్షంలో ఈ విషయం యావత్తు అంకుల్ చైతన్యకు తెలియ చెయ్యి" మరి వుంటాను'నాకు ట్రైన్‌కి టైమ్ అయిపోతోంది' బయపడకు రోజ్ శత్రువుల్ని ఈ విజయవాడలోనే వదిలేసి (వదిలించుకుని) పోతున్నాననే భావిస్తున్నాను.

చదవడం పూర్తి చేసిన చైతన్య దీర్ఘాలోచనలో పడ్డాడు కార్తి తను వూహించినట్టే శత్రువుల చేతుల్లో నుండి మళ్ళీ తప్పించుకో గలిగింది' అనుకోకుండా హఠాత్తుగా తను మెడ్రాస్ వెళ్ళడానికి నిర్ణయించుకుని వెంటనే బయలు దేరడానికి ఏదో బలమైన కారణం వుండి వుంటుంది' రాణి తాలూకా మనుషుల నుండి ఆమెకి ఏవైనా ఆదేశాలు అందాయా? శత్రువులు తనని వదిలారని ఎలా అనుకుంటుంది కార్తి?

తన తెలివి తక్కువతనాన్ని తనే నిందించు కున్నాడు చైతన్య' తను రోజ్‌ని తీసుకుని హోటల్ రూమ్‌కి వెళ్ళకుండా వుంటే బాగుండేది' ఆమెకి టాక్సీలోనే స్పృహ తెప్పించే ప్రయత్నం చేసి వుంటే ఇక్కడ తనకి కార్తి కనబడి వుండేది'

చైతన్యా బ్రదర్ కార్తి కొద్ది సేపటి క్రితమే ఇక్కడి నుండి బయలుదేరి వుంటుంది' మనం వెంటనే రైల్వే స్టేషన్‌కి బయలు దేరితే తనని పట్టుకోగలమేమో ఆతృతగా అంది రోజ్ చైతన్యతో తన నీరసం సంగతి మర్చిపోయి'

ఆవును





వెంటనే అక్కడే వున్న రోజ్ టాక్సీలో బయలుదేరి మరో ఇరవై నిముషాల తరువాత రైల్వేస్టేషన్ చేరుకున్నారు! వారి ఆశ నిరాశ అయింది! సరిగ్గా 20 నిముషాల క్రితం బయలుదేరి వెళ్ళిపోయింది ఓ ఎక్స్‌ప్రెస్ అని తెలిసింది వారికి! కార్తి అందులో బయలుదేరి వుంటుందని అర్థం చేసుకున్నాడు చైతన్య! ఒక్క క్షణం ఆలోచించాడతను! వెంటనే రోజ్‌ని హోటల్‌కి తీసుకు వచ్చి దింపేశాడు! తరువాత మర్నాటి ఉదయం తను రూమ్ వెకేట్ చేస్తున్నట్టు చెప్పి అప్పుడే రిసెప్షన్‌లో బిల్లు కట్టేశాడు!

తను మద్రాస్ బయలుదేరు తున్నట్టు రోజ్‌తో చెప్పి రోజ్! నువ్వు రేపు హైదరాబాద్ వెళ్ళిపో అని చెప్పాడతను

నేను మీతో రావద్దా బ్రదర్? ఆతృతగా అడిగింది రోజ్

అవసరం లేదు రోజ్! నువ్వు ఇప్పటివరకూ తీసుకున్న రిస్క్ చాలు కృతజ్ఞతగా అన్నాడతను బాగా డీలాపడిపొయ్యావు హైదరాబాద్ వెళ్ళి బాగా రెస్ట్ తీసుకో కార్తికి వచ్చిన భయం ఏమీలేదు నేను మద్రాస్ వెళుతున్నాను గదా? క్షేమంగా తీసుకొచ్చి తన తల్లి తండ్రులకి అప్పగిస్తాను అన్నాడు

రోజ్ మాట్లాడలేదు ఆమెకి అతనితో మద్రాస్ వెళ్ళాలని వుంది కానీ అతను అవసరం లేదని అంటున్నప్పుడు నేను వస్తాను అని గట్టిగా చెప్పలేకపోయిందామె

ఒక విధంగా రోజ్‌కి ధైర్యంగా వుంది చైతన్య కార్తిని ఈ విషవలయం నుండి రక్షించగలడనే నమ్మకం ఆమెకి పూర్తిగా కలిగింది చైతన్య తెప్పించిన కాఫీ తాగి నీరసంగా కళ్ళు మూసుకుని పడుకుందామె చైతన్య గబగబ ఓ లెటర్ వ్రాసి రోజ్‌కి ఇచ్చి ఆమె హైదరాబాదు చేరిన వెంటనే బిందుకి అందజెయ్యమని చెప్పాడు తరువాత తను రైల్వేస్టేషన్‌కి బయలుదేరాడు

చైతన్య హడావిడిగా వెళ్ళిపోవడం గమనించింది ఆ ప్రక్క రూమ్‌లో దిగి అతన్ని నీడలా వెన్నంటివున్న ఆ స్త్రీ! చైతన్య స్పృహలేని రోజ్‌ని టాక్సీలో హోటల్ రూమ్‌కి తీసుకు రావడం తరువాత ఇద్దరూ మళ్ళీ కలిసి రాంబాబు ఇంటికి వెళ్ళడం అక్కడ్నుండి రైల్వేస్టేషన్‌కి వెళ్ళడం మళ్ళీ తిరిగి హోటల్ రూమ్‌కి వచ్చెయ్యడం ఇదంతా వారిని వెంబడించి గమనిస్తూనే వుందామె

చైతన్య మళ్ళీ ఎక్కడికో ఒక్కడే వెళ్ళడం చూసి మెల్లగా నక్కుచుకుంటూ రోజ్‌వున్న రూమ్ దగ్గరికి వచ్చిందామె ఆమెకి చైతన్య మద్రాస్ బయలుదేరాడన్న విషయం ఏమాత్రం తెలీదు ఆ విషయం తెలిసివుంటే తక్షణం తనూ బయలుదేరి వుండాలి

కాలింగ్ బజర్ చప్పుడుకి వులిక్కిపడి లేచింది రోజ్ చైతన్య తనని మద్రాస్ తీసుకెళ్ళే వుద్దేశ్యంతో మళ్ళీ తిరిగి వచ్చాడేమో నన్న ఆశతో ఒక్కవుదుటన వెళ్ళి తలుపు తీసిన రోజ్ రివాల్వర్‌తో తనని బెట్టుకుంటూ లోపలికి అడుగుబెట్టిన స్త్రీని చూసి నిర్ఘాంతపోయింది

అరవద్దు డియర్! నా ప్రశ్నలకి మర్యాదగా సమాధానాలు ఇవ్వు పిచ్చి ప్రయత్నాలు ఏవైనా చేశావంటే నిర్దాక్షిణ్యంగా కాల్చేస్తాను తాపీగా పలికిందా స్త్రీ

ఆమె కళ్ళు నిప్పు రవ్వల్లా మెరుస్తున్నాయి

* * *

హఠాత్తుగా తెలివి తెచ్చుకుంది నిర్ఘాంతపోయి నిలబడిన కార్తి బిగ్గరగా అరుస్తూ సూట్‌కేస్‌తో పారిపోతున్న వాడి వెంటబడింది

కాచ్ హిమ్ తీఫ్ చోర్ దొంగవెధవ నా సూట్‌కేస్ ఎత్తుకుని పారిపోతున్నాడు కాచ్ హిమ్! అంటూ

హడావిడిగా వెళుతున్న జనం ఆగి కార్తివైపు చూశారుగాని ఒక్కరూ ముందుకి వెళ్ళి వాడి దగ్గరి ఆ సూట్‌కేస్‌ని చేజిక్కించుకునే ప్రయత్నం చెయ్యలేదు బిగ్గరగా అరవసాగింది కార్తి అలాగే అప్పుడే ఓ టాక్సీ ఎక్కి పోబోతున్నాడు స్మార్ట్‌గా వున్న ఓ యువకుడు దూరం నుండి బిగ్గరగా కేకలు పెడుతూ వస్తున్న కార్తిని సూట్‌కేస్‌తో ఖంగారుగా అడ్డదిడ్డంగా పరుగెత్తుకువస్తున్న వాడినీ చూశాడు అతడికి ఏదో అర్థమైంది అంతే!

ఒక్కవుదుటున సూట్‌కేస్‌తో పరుగెత్తుకు వస్తున్నవాడికి ఎదురు పరుగెత్తి రెండు చేతులూ చాపి వాటేసుకున్నట్టుగా పట్టుకున్నాడతడ్ని విదిలించుకోబోయాడు వాడు ఆ యువకుడి పట్టు సడలలేదు తలతో అతడ్ని కుమ్మబోయాడు వాడు ఆ ప్రయత్నమూ సాగనీయలేదు అతడు

కఠినమైన నియమాలతో ఎక్సర్‌సైజులతో బిరుసెక్కిన అతని కండలు వాడి ఆటల్ని సాగనీలేదు ఉడుంలా వాడ్ని పట్టేసి ఫట్ ఫట్ మంటూ కొట్టాడు కుడి పిడికిలి బిగించి వాడి గడ్డంమీద విక్రుతంగా అరిచాడు వాడు అప్పుడు చేరసాగారు జనం వారిచుట్టూ ఈలోపుల అక్కడికి చేరుకున్న కార్తి ఆ యువకుడి చేతిలోని సూట్‌కేస్‌ని అందుకుంది ఓ నలుగురు రైల్వే కూలీలు వాడ్ని పట్టుకున్నారు

వీడా! ఈ వెధవ మాకు పాతవాడే వదరా తంగప్పా! ఈసారి నిన్ను దయదలచి వదిలేస్తే లాభంలేదు పోలీసులకి అప్పగించాల్సిందే వద వాడ్ని అరవంలో తిడుతూ వాడు వదిలిపెట్టమని బ్రతిమాలుతున్నా వినిపించుకోకుండా బరబరా ఈడ్చుకుపోసాగారు

అమ్మయ్య గుండెలమీద చెయ్యివుంచుకుని తేలిగ్గా వూపిరి పీల్చుకుంది కార్తి

ఇప్పుడు తను భయపడ్డట్టు తన వూహ అబద్ధం కాలేదు తనని శత్రువులు వెంబడించీ రాలేదు వాడు ఇక్కడ తన రాకని గురించి తెలిసి తనకోసం ఎదురు చూస్తున్న కొత్త శత్రువుల తాలూకు మనిషీ కాదు

ప్లాట్‌ఫారం మీద తిరిగే ఒప్ క్వాలిటీ దొంగ బహుశః జేబుదొంగ కూడా కావచ్చు కంటికి నదురుగా కనిపించిన సూట్‌కేసుని కాజేసి పారిపోవాలని చూశాడు

థాంక్యూ జంటిల్మన్! మీరు చేసిన సాయం మరువలేనిది థాంక్స్ ఒన్స్ ఎగైన్ అంటూ తల తిప్పి ఆ యువకునితో చెప్పబోతున్న కార్తి అతడ్ని చూసి వులిక్కిపడి ఆగిపోయింది

సరిగ్గా అదే సమయంలో ఆమెని చూసిన ఆ యువకుని కనుబొమలు ముడిపడ్డాయి

ఎక్కడ చూశా డీ మెను తను? ఆలోచించ సాగాడతను ఈ పోలికలు తనకి చిరపరిచితమైనట్టుగా అనిపిస్తున్నాయే !

కార్తి ఆలోచనగా అతడివైపే చూస్తోంది అతడికి ఇరవై ఒకటి ఇరవై రెండేళ్ళ వయసు వుండవచ్చు ఇప్పుడిప్పుడే ఒక రూపాన్ని సంతరించుకుంటున్న అందమైన మీసకట్టూ ముదర కాగిన పాల మీగడ లాంటి మేని చాయ చురుకైన కళ్ళు దాదాపు ఆరు అడుగుల ఎత్తులో దృఢంగా ఒత్తయిన పాషన్‌బుల్‌గా వున్న క్రాప్‌తో జీన్స్ టీ షర్ట్‌లో స్మార్ట్‌గా వున్నాడతను

ఇతను ఇతను హఠాత్తుగా ఆనందంగా అరిచింది కార్తి ప్రస్తుతం తను వున్న పరిస్థితి మర్చిపొయ్యి

అర్జున్ అంటూ

నువ్వు మీరు తడబడ్డాడతడు ఆమె అంత చనువుగా పిలవడం చూసి ఓవైపు ఏదో అనుమానంగావున్నా వెంటనే ఆమె ఎవర్కో గుర్తించ లేక

ఓహ్ మతిలేని బావా నేను చిరుకోపంగా అంటూ అతని చెయ్యి పట్టుకుని వూపేసింది కార్తి

రక్కున గుర్తు వచ్చింది అర్జున్‌కి

కార్తీ అన్నాడతను సర్‌ప్రైజ్ అయిపోతూ

ఎస్ కార్తినే ఆనందంతో మిలమిల లాడుతున్న కనులతో పెదవులు బిగించి నవ్వింది కార్తి గులాబీ బుగలు అందంగా సొట్టలు పడ్డాయి

ఓహ్ ఓసారి కళ్ళు మూసి తెరిచిన అర్జున్ చుట్టూచేరివున్న జనం తమనే వింతగా గమనిస్తున్నా రన్న విషయం గుర్తించి పద అంటూ ఆమె చెయ్యి అందుకున్నాడు

కార్తికి ఏమనిపించిందో గాని కోమలమైన ఆమె స్పర్శకి ఆ నవయువకుని గుండె ఝల్లుమని మనసు సరిగమలు పాడింది కార్తి అడ్డుచెప్పలేదు అతడివెంట నడిచింది

తనకి ఎంతో ఇష్టమైన అందాల చందమామ లాంటి బావ అర్జున్‌ని చూసిన సంతోషంలో తాత్కాలికంగా తన బాధ్యతని గురించి మర్చిపోయింది కార్తి టాక్సీ బయలుదేరింది ఒళ్ళంతా కళ్ళు చేసుకుని తననే చూస్తున్న అర్జున్ చూపులకి

కారి సాహసం

గత సంవత్సరం వేసవిలో నేను, మా ముగ్గురక్కయ్యలు మొక్కల మధ్య కూర్చుని పిచ్చాపాటి కబుర్లు చెప్పుకుంటున్నాము మాట్లాడుతూ మా బెడ్‌రూమ్‌వైపు తల తిప్పిన నాకు మంటలు కనిపించాయి అక్కడ వున్న డబుల్ కాట్‌పై మంటలు పడేవి మంచం జరిపేసి మెయిన్ కట్టేసి కర్టెను లాగేసి గుమ్మం బయటకి విసిరేశాను అంతా నిమిషంలో జరిగిందంటే నమ్మండి ఇంతలో అక్కయ్యావాళ్లు లోపల మంటలు



మా చిట్టి చెల్లిని రక్షించాను

ముందు గుండె ఆగినంతపనయింది ఆ రూములోనే మా పిన్ని కూతురు సుష్మిత నిద్రపోతున్నది దానికేమయినా అయితే అన్న ఊహ నన్ను ముందుకు ఉరికించింది గబుక్కున వెళ్లి సుష్మిని ఎత్తుకొని బయటకు వచ్చాను కరెంటువైరు లోపల గుమ్మానికి ఉన్న కర్టెన్‌కు ఎలా అంటుకున్నదో తగలబడుతున్నది కొంచెం ఉంటే ముందు వస్తున్న వైరుని పీకేసి, మంటలను పూర్తిగా ఆర్పివేశారు ఓ ఐదు నిమిషాలవరకు నేను తేరుకోలేకపోయాను ఆ సంగతి ఎప్పుడు తలచు కున్నా వెన్నులోంచి వణుకు పుట్టుకొస్తుంది నాకు చిన్న సాహసమే అయినా అప్పుడు మా అక్కలు ముగ్గురూ నన్ను అభినందించారు

కాజ హనిత

తొలిసారిగా సిగ్గు పడింది కార్తి

ఏం టలా చూస్తావు? కోపంగా చూడబోయిందామె

నిన్నే! నిర్మొహమాటంగా చెప్పాడు అర్జున్

నా కళ్ళబడకుండా ఇంతకాలం ఈ అందాల్ని ఎక్కడ దాచావు? ఇంత పెద్దదానివి ఎప్పుడై పొయ్యావ్?

అందంగా మూతి ముడుచుకుంది కార్తి చిన్న పిల్లని చిన్న పాపాయి గా నీ దృష్టిలో నేను అయినా ఏళ్ళు గడుస్తున్నా ఇంకా పాపాయి లాగే వుండిపోతారా ఏమిటి?

ఓహ్ ఎంత మూర్ఖుణ్ణి? ఇంతకాలం ఇంత అద్భుత సౌందర్యాన్ని కనీసం దగ్గర్నుండి కూడా చూడలేకపోయిన తన తెలివితక్కువ తనాన్ని తనే నిందించుకున్నాడు అర్జున్

నిజంగా తను చూసిన మూడేళ్ళల్లో ఎంత పెద్దదయిపోయింది కార్తి ఈ అందాల బొమ్మ తన సొంతం అనుకుంటే అతనికి గర్వంగా ఆనందంగా వుంది

ఢిల్లీలో వుండాల్సిన తమరు ఇక్కడ ఇలా ప్రత్యక్షమయ్యా రేమిటి హీరోలా? అతని చూపుల్ని తట్టుకోలేనట్టు దృష్టి ప్రక్కకి మరల్చుకుంటూ అడిగింది కార్తి

అల్లరి తప్ప సిగ్గూ బిడియాలన్నవి ఎరుగని కార్తి వయసుతోపాటు సంతరించుకున్న అనును లేతబుగ్గలమీద దోబూచులాడుతున్న ఎర్ర ఎర్రని సిగ్గుల్ని చూసి నవ్వుకున్నాడు అర్జున్ సగర్వంగా

మెడ్రాస్ జట్టుతో ఆడటానికి నాలుగు రోజుల క్రితం మా జట్టు కెప్టెన్‌గా వచ్చాను ఆడటం గెలవడం పూర్తయిపోయింది ఈ కార్తీక పున్నమి దర్శన భాగ్యం ప్రాప్తం వుండి కాబోలు మా వాళ్ళు చాలామంది వెళ్ళిపోయినా నేను మాత్రం! ఆగిపొయ్యాను అల్లరిగా చెప్పాడు అర్జున్

ఊఁ హూఁ! అప్పుడే విరుస్తున్న గులాబీ బాలలా నవ్వింది కార్తి

కంగ్రాట్స్ అంటూ

గుండెలు మరోసారి ఝల్లుమని రక్తనాళాల్లో రక్తం వేగంగా ప్రవహిస్తుండగా అడిగాడు నువ్వెందుకు వచ్చావు మెడ్రాస్?

ఉలిక్కిపడింది కార్తి హఠాత్తుగా ఆ ప్రశ్న వినగానే ఆకాశంలో నీలిమబ్బులమీద ఆనందంగా తేలిపోతున్న తను కాస్తా రపీమని నేలమీదకి జారిపడ్డట్టు ఫీలయిందామె అతని ప్రశ్న వినగానే

కార్తిలోని ఉలికిపాటు అర్జున్ దృష్టి దాటి పోలేదు

అబ్బే! వూరికే ఓ ఫ్రెండ్ పెళ్ళయితే చప్పున తోచిన సమాధానం చెప్పేసింది కార్తి

ఫ్రెండ్ పెళ్ళా? అప్పుడే పెళ్ళిచేసుకునే ఫ్రెండ్ ఎవరబ్బా నీకు? అయినా ఒంటరిగా వచ్చావా?

ఈ ప్రశ్నకి కోపం తెచ్చుకుంది కార్తి ఏం నాకు భయమా? నీలో నూ వున్నాయా ఈ పాత చింతకాయ పచ్చడి బావాలు భయాలూ?

నో నవ్వాడు అర్జున్

నువ్వు రాణీ రుద్రమదేవని నాకు తెలుసుగానీ నిజం చెప్పు డియర్ ఎందుకొచ్చావు మెద్రాస్? కొంపదీసి అత్తయ్యతోనో మామయ్యతోనో పోట్లాడి కాదుగదా? ఆమెలోని ఖంగారునీ తడబాటునీ పసిగట్టి అడిగాడు

ఈసారి తనలోని ఖంగారుని అణిచేసుకుని తెచ్చిపెట్టుకున్న కోపంతో ఎందుకనుకుంటావు అలా? అంది

సమాధానం చెప్పలేదు అర్జున్ ఆమెనే పరీక్షగా చూడసాగాడు

మమ్మీ డాడీ నేనూ ఓ ఫ్యామిలీ పెళ్ళికి విజయవాడవచ్చాం వాళ్ళే నన్ను మెద్రాస్ బండి ఎక్కించారు అర్జున్ మళ్ళీ హైదరాబాదుకి ట్రంకాల్‌చేసి ఎక్కడ తన తల్లిదండ్రులకి ఈ విషయం చెబుతాడో నన్న భయంతో అందంగా ఈ అబద్ధం ఆడేసింది

అర్జున్ మాట్లాడలేదు అతను ఆమె మాటలు నమ్మినట్టు లేదు ఇంతలో టాక్సీ అతను చెప్పిన హోటల్‌ముందు ఆగింది డోర్ తీసుకుని తను దిగి ఆమె దిగడంకోసం చూస్తూ నిలబడ్డాడు అర్జున్

కాదనలేదు కార్తి ఇప్పుడు తను ఫ్రెండ్ ఇంటికి వెళ్ళాలని అంటే ఎక్కడ ఆ ఫ్రెండ్ ఇల్లు? దింపుతాను పద అంటూ ఇతను బయలుదేరాడంటే తను చిక్కుల్లో పడుతుంది తన గుట్టు బయట పడుతుంది

అర్జున్‌ని అనుకోకుండ చూసిన ఆనందం మటుమాయమవగా అతన్ని తప్పించుకుని వచ్చిన పనిని ముగించుకోవడం ఎలా? అన్న ఆలోచనలో పడింది కార్తి

ఇంజనీరింగ్ స్టూడెంట్ అయిన అర్జున్ చాలా బ్రిలియంట్ కార్తి మొహంలో మారే భావాల్ని గమనిస్తూ దిగవా? పారిపోతావా ఏమిటి? నవ్వాడు అర్జున్

ఉలిక్కిపడి ఒక్క వుదుటున టాక్సీలో నుండి దిగేసింది కార్తి

* * *

చైతన్య బయలుదేరి ప్రయాణిస్తున్న ట్రైన్ చిన్న యాక్సిడెంట్‌కి గురికావడంతో అతడు మెద్రాస్ చేరుకోవడానికి ఆరు గంటలు ఆలస్యమైంది చైతన్య దిగులుపడిపొయ్యాడు

కార్తిని తను పట్టుకోగలడా? మదరాసు మహానగరంలో కార్తి కోసం ఎక్కడని వెదకడం? అన్న ఆలోచనతో సతమతమవుతూన్న చైతన్య అనుకోని ఈ అవాంతరంతో హతాశుడయ్యాడు ఏ టాక్సీలోనో తను బయలుదేరలేకపోయినందుకు అతను ఎంతో చింతించాడు

అయితే అతను మెద్రాస్ చేరుకున్నాక సులభంగా కార్తిని గురించి తెలిసినప్పటికీ నీళ్ళల్లోని చేపపిల్లలా జారిపోయిం దామె అతనికి అంద కుండా

* * * * * *

ఒక అడుగు వెనక్కివేసింది రోజ్! అనుకోని ఈ సంఘటనకి ఆమె కలవరపడిందేమోగాని పూర్తిగా భయపడిపోలేదు మానసిక స్థయిర్యం ధైర్యం ఆమెలో వస్తుతః వున్న గుణాలు దానికితోడు ఈ రెండు రోజులుగా కార్తితో ఈ అడ్వంచర్‌లో పాలు పంచుకున్న ఆమె ఇలాంటి సంఘటనల్ని ఎప్పుడూ ఎదుర్కోకపోయినప్పటికీ తన కంటే చిన్నది పసితనం పూర్తిగా వీడని కార్తిలోని ధైర్య సాహసాల్ని కళ్ళారా చూశాక ఆమెలోని ధైర్యం సాహసం ఆ క్షణంలో పెరిగిపోయినట్టనిపించింది

పరీక్షగా చూసింది రోజ్ ఆ స్త్రీవైపు తనమీద ఓ రెండు అంగుళాలు పొట్టివుంటుంది అయిదు అడుగుల నాలుగు అంగుళాల ఎత్తు వుంటుంది మిసమిసలాడుతున్న తెల్లని ఒళ్ళు ఎర్రని లిప్‌స్టిక్ పెదవులు చిన్నవి అయినా చేపపిల్లల్లా మెరుస్తున్న కళ్ళు తీక్షణంగా చూస్తున్నాయి బిగుతుగావున్న జీన్స్‌లో ఎంతో సెక్సీగా వుంది పాతికేళ్ళ ఆ యువతి

ఎవరు ఈమె? కార్తి శత్రువులమనిషా? తను కార్తి వెంటవున్న వ్యక్తి అని పసిగట్టి కార్తి ఆచూకీ తెలుసుకోవడం కోసం తనని బెదిరించడానికి వచ్చిందా?

ఏమిటాలోచిస్తున్నావు? ఎలా తప్పించుకుని బయటపడాలనా? వికటంగా నవ్విందామె

హఠాత్తుగా నవ్వు వచ్చింది రోజ్‌కి చేతిలోవున్న ఆ రివాల్వర్ చూసుకునికదూ ఈ డెవిల్‌కి ఇంత విర్రవీగబాటు? అదే తన చేతిలో లేనిపక్షంలో ఎలాంటి భయమూ వుండదు తనకి ఈ దుర్మార్గురాలిమీదికి కలియబడి మట్టికరిపించగలదు తను

ఇలా ఆలోచిస్తున్న రోజ్ హఠాత్తుగా ఉలిక్కిపడింది ఆమె కళ్ళు పెద్దవయ్యాయి

కుడిచేతిలోని రివాల్వర్‌ని రోజ్ కేసి ఎయిమ్‌చేసి ఎడమచేతిని వెనక్కి తెచ్చి రూమ్ డోర్ మూసేయబోతున్న ఆ అంగతకురాలు రోజ్ మొహంలో వచ్చిన మార్పుని పసిగట్టి గట్టిగా నవ్వి నాటకాలాడకు నీ కళ్ళల్లోని ఆశ్చర్యాన్ని చూసి నా వెనక ఎవరో వున్నారని వెనుదిరగబోను నేను ఎందుకంటే నువ్వు ప్లే చేస్తున్నది చాలా ఓల్డ్ ట్రిక్ కాబట్టి అంటూ

కానీ రోజ్ ఆమె వెనక గుమ్మం పొడవునా నిలబడిన ఆజానుబాహువూ బలిష్టుడూ అయిన యువకుడివైపు గుడ్లప్పగించి చూడసాగింది

అంతలోనే ఏమనుకుందో యేమో ఆ అంగతకురాలు హఠాత్తుగా తన చేతిలోని రివాల్వర్ పైకి ఎత్తి దాని బట్‌తో బలంగా బాదింది రోజ్ తలమీద! అది గ్రహించి రోజ్ తప్పుకునేలోగా జరగాల్సినది కాస్తా జరిగిపోయింది

కెవ్వు మంటూ తలని రెండు చేతులతో పట్టుకుని క్రిందికి జారిపోయింది రోజ్

ఈ అరుపు ఎవరినైనా ఆకర్షించిందేమో నన్న ఖంగారులో వెనక్కి తిరగబోయిందా యువతి

సరిగ్గా అప్పుడే

'హేండ్సప్! కామ్‌గా చేతులెత్తు! వెనక్కి తిరగడంలాంటి పనేం చెయ్యద్దు కఠినంగా వినిపించిందో పురుష కంఠం

తృళ్ళిపడిందామె

(ఇంకావుంది)

భలే కవలలు



కన్న వారింటి చైతన్య దీపాలు

కళ్యాణి శర్వాణి వీరిద్దరు అయిదు నిమిషాల తేడాతో 1964 అక్టోబరు ఎనిమిదవ తారీఖున జన్మించారు ఇద్దరి అలవాట్లు అభిరుచులు ఒకటే అయినా పోలికలలో తేడా ఉంది కళ్యాణికి తండ్రి అంటే ఇష్టం శర్వాణికి తల్లి అంటే ప్రాణం వీరిద్దరి గొంతు శ్రావ్యంగా ఉంటుంది ఇద్దరు బాగా పాడతారు పాటలతో అనేక బహుమతులు తెచ్చుకున్న ఈ పిల్లలంటే అందరికీ ముద్దే

– జి కె వి (విశాఖపట్నం)

"మాజీ"ల పార్టీ జెండా ఎగిరింది!

అసంతృప్తి కోపం వగైరాలతో లోగడ తెలుగుదేశం నుంచి వెలుపలికి వచ్చిన వారికీ యిప్పుడు తిరుపతిలో సమావేశమై కొత్త పార్టీ తెలుగునాడు ను ప్రకటించిన వారికి చాలా తేడా వుంది వీరంతా తెలుగుదేశంలో అతికీలకమైన అన్నగారికి సన్నిహితమైన పదవులు నిర్వహించారు- వీరిలో నాదెండ్లకు మల్లే వెన్నుపోటుగాళ్ళు కూడా ఎవ్వరూ లేరు అయినా యీ తెలుగునాడు పార్టీకి ప్రాతిపదిక అసంతృప్తి - ఏది ఏమైతేనేం యీ ఎండా కాలంలో - ఎన్నికలు కనుచూపు మేరలో వుండగా- పంచపాండవులుగా నిక్‌నేమ్ సంపాదించినవారు అరణ్యవాసం గట్రా పోకుండా 2 వేలమంది ప్రతినిదుల మధ్య ఏడుకొండలవాడి సన్నిధానంలో కొత్త పార్టీ జెండా ఎగరేశారు ముద్రగడ కి అధ్యక్షస్థానం యిచ్చి వసంత రాజకీయ సంయమనాన్ని ప్రకటించడం కూడా బాగుంది

పార్టీ అధ్యక్షుడిగా శ్రీ ముద్రగడ పద్మనాభం ఉపాధ్యక్షునిగా శ్రీ వసంత నాగేశ్వరరావు కార్యదర్శిగా శ్రీ కె ఇ కృష్ణమూర్తి అతని అసిస్టెంట్‌గా శ్రీ వెంగళరెడ్డి ఎన్నికల కమిటీ ఛెయిర్మెన్‌గా శ్రీ జానారెడ్డి ప్రభృతులు పార్టీ లక్ష్యం ఎన్ టి రామారావు నియంతృత్వాన్ని తొలగించటమే నని ప్రకటించారు అదీ అనుకున్నదే- ఎన్నిక లల్లంత దూరాన వుండగా దొక్క చీరేస్తాన్ జాగ్రత్త లు కార్యరూపంలోకి తేగలగటానికి కొత్త పార్టీకి తగినన్ని వనరులు చాలినంత అంగబలం సమయం కూడా లేవు అయినా ధైర్యంతో తిరుగుబాటు జెండాని పార్టీ పెట్టి ఎగరేసినయీ మాజీలు - లోగుట్టు తెలిసినవాళ్ళు కనుక- మున్ముందు కాంగ్రెసుకి వాళ్ళతో పొత్తుకు చెయ్యి జాపినా ఆశ్చర్యంలేదు పార్టీలో లోకాయుక్త - అంతరత ప్రజాస్వామ్య స్థాపనలాంటి నినాదాలతో పుట్టిన యీ తెలుగునాడు మున్ముందు ఏమి చేయగలదు అన్నది పెద్ద ప్రశ్న కాదు కాని రాంగానే విశ్వామిత్రుడి గొంతులో పచ్చి వెలక్కాయ పడేట్టు మాత్రం చేయగల్గింది! అది ఎట్లా అని ఆశ్చర్యపోతున్నారా? జై తెలుగునాడు జైహింద్ అంటూ అన్నగారు తన సుదీర్ఘ హావభావయుక్త ఉపన్యాసాలను యిప్పుడు ముగించ వీలులేదు జై తెలుగుదేశం అనాలి మరి!-


రాజకాలమ్ విరాజ్

ఎవరో గద్దె కరవడం మీదో హడావిడి మాత్రం జరుగుతూ వుంటుంది మిగతా వ్యవహారాలన్ని ప్రక్కకి పోతాయి ప్రతిపక్ష సభ్యులు భూమాకాశాలు ఏకం చేసి కుంభకోణాల మీద దుమారాల మీద అవినీతి స్కాండల్స్ మీద చేసిన చప్పుళ్ళన్నీ పత్రికల పతాక శీర్షికల్లో కొంచెం వేడి కలిగిస్తాయి! సమసిపోతాయి ఏదో ఒక తీర్మానం తెస్తే అది మూజువాణీ వోటుతో నే వోడిపోతూంటే అదికార పక్షం తన మన్‌మానీ చల్లాయిస్తూ వుంటుంది- బొఫోర్స్ గన్స్ ఏం పేలాయి?- అటు తరువాత దావన్ గారి కథ ఏమైంది? యిప్పుడు అన్నింటికన్నా దారుణమైన గద్దె కుంభకోణం నేరుగా లోక్‌సభ సభాపతినే చుట్టుకున్న అవినీతి వ్యవహారంతో లోక్‌సభలో నలుగుతున్నది పార్లమెంటులో లోక్‌సభ పేరు దిగువసభ అన్నదే కావచ్చును కాని- అంతకన్నా అత్యున్నత ప్రజాపీఠం లేదు అక్కడ ఉభయ పక్షాల మీద ఆడర్ ఆడర్ అంటూ కనిపించని సుత్తి పట్టుకుని కంట్రోలు చేసే సర్వాధికారి సభాపతి ఆ సభాపతి పేరు బలరామ్ ఝాకడ్ ఈ బలరాముడు నాగలిదారి అయిన పంజాబ్ రైతు తిరుగులేని అదికారాన్ని లోక్‌సభ మీద ఏకచత్రంగా జమాయిస్తున్న 66 సంవత్సరాల అనుభవజ్ఞుడు

"చప్పుళ్ళే" కాని "ఫెళ్ళురేదీ?"

"దేవుడు లేని చోటైనా వుంటుంది కాని యీ అవినీతిలేని చోటు లేకుండా వుండదేమో పార్లమెంటులో ప్రజాహిత చట్టాలకి శాసనాలకి సంబంధించిన చర్చ జరగాలి కాని మన దేశంలో యిందుకు లోక్‌సభలో టైము దొరకటం కష్టం ఎప్పుడూ ఏదో కుంభకోణం మీదనో, అవినీతి మీద

ఈయనగారే ఎది సంవత్సరాలుగా భారత్ కృషక్ సమాజ్‌ను స్థాపించి దాని బాస్ గా కొనసాగుతున్నాడు పశుగ్రాస ఉత్పత్తి యంత్రాలను- ప్రభుత్వ సుంకాల మినహాయింపు యిప్పించి దిగుమతి చేయించి- వాటిని రూల్స్‌కి విరుద్ధంగా- వ్యాపార పద్ధతిలో వినియోగించిన





కేసులో శ్రీ ఎలరామ్‌గారు- నైతికంగా యిరుక్కున్నారు బె తికంగా కూడా ఆయన యిరుక్కున్నారన్న వాదం మీదనే యిప్పుడు క్షుణ్ణంగా పరిశోదన జరగాలి శ్రీ ఝాకడ్ లోక్‌సబలో ఎమీ మాట్లాడను- నా ప్రయివేటు చాంబర్‌లో మాట్లాడతాను అంటూ ప్రతిపక్ష నాయకులకు తన గదిలో వాలా నచ్చ జెప్పారు కాని వాళ్ళు యదా మాదిరిగా లోక్‌సబలో మళ్ళీ బలరామ్ మీద కోరస్ మొదలెట్టారు అయితే నా మీద అవిశ్వాస తీర్మానం పెట్టుకోండి అన్నాడాయన కావాలంటే గవర్నమెంటు దర్యాప్తు చేయించండి అని కూడా ...ప్పుకుంటున్నాడు స్పికర్ మీద అవిశ్వాస తీర్మానం


తాజాకాలమ్

అందునా అవినీతి కేసులో తీసుకొచ్చాక- అది వీగిపోతే- అటుతరువాతి కథ ఎట్లా సాగేను?- స్పీకర్‌ను ప్రభుత్వ పక్షం సమర్ధించి- అవిశ్వాసాన్ని కొట్టిపారేయడం ఖాయం కనుక- బలరామ్‌ఝాకడ్‌ను- అవిశ్వాస తీర్మానం ద్వారా తొలగించడం సాధ్యంకాదు అందుకే ఆయన చాలా ధైర్యంగా కావాలంటే పార్లమెంటు రూల్సు మార్చి- నా మీద అవిశ్వాస తీర్మానం పెట్టడానికి అవసరమైన నోటీసు పీరియడ్‌ని అంఫట్ చేసేస్తాను అన్నారు కాని యీ అవుదార్యం వల్ల అసలు ఎలుక దొరకదు కనుక లోక్‌సబలోనే కథ యావత్తూ రావాలి అంటున్నారు ప్రతిపక్ష నాయకులు-

యింతకీ- బలరామ్ ఝాకడ్ మిద గవర్నమెంట్ దర్యాప్తు ప్రారంబమయితే- దర్యాప్తులో నిందితునిగా వుంటున్న వ్యక్తిగా ఆయన లోక్‌సబలో అత్యున్నత సానం మీద కూర్చొనగలగడం బాగుండదు అది శోచ కాదు కనుక చౌదురి బలరామ్‌గారు యిప్పుడు గద్దె దిగిపోతే- వారి మీద నింద నీలాప నిందగా రుజువైతే చాలా హుందాగా మరోసారి ఆయననే సబాపతిగా ఎన్నుకోవచ్చును? ఎమంటారు!

చిట్టచివరికి సబాపతి యీ విషయంపై చర్చకు అనుమతి యివ్వక తప్పలేదు- లోక్‌సభలో ఈ భయానక స్కాండల్ మీద చప్పుళ్ళు ప్రేలుళ్ళు వినవచ్చినా- అవి వెలుత్తరేమి యివ్వకుండా- గవర్నమెంట్ బెంచీల మీద సభ్యుల మంది బలం అడ్డుపడి పోతున్నది- అది మామూలే ఏది ఏమైనా అందరికీ శకునం చెప్పే బల్లి కుడితి కుండలో పడ్డది అన్న చందాన వున్నది లోక్‌సబ సబాపతిగా వున్న వ్యక్తి అవస్థ!

వివియన్‌కి ఏడాది శిక్ష




వివియన్ రిచర్డ్స్‌ని అంతా కింగ్ రిచర్డ్స్ అంటారు కదా! ఈ కింగ్ యిండియాతో ఆడిన ఆఖరి టెస్టు పోటీలో సెంచురీ చేసిన తరువాత కూడా దాహం తీరక పెద పులిలాగ కిరణ్‌మోరే మీదా అంపైర్ మీద గాండ్రించేసరికి- వెస్టిండియన్ క్రౌడ్స్ సీసాలు కొక్కలు విసరడం ప్రారంబించారు అటు తరువాత కింగ్ తన తప్పు తెలుసుకొని నాలిక్కర్చుకుని- క్లైవ్‌లాయిడ్‌తో కలిసి- స్టాండ్సు ముందుకు వెళ్ళి జనాన్ని శాంతపరిచాడు అంతేనా నిజమైన క్యాప్టెన్‌లాగ యీ వ్యవహారాన్ని తనే మానేజర్‌కీ బోర్డుకీ కూడా లిఖితపూర్వకంగా తెలియబరిచాడు!- చాలా ధైర్యం ప్రతాపం రెండూ గలవాడు కింగ్ అన్నారతని ఫ్యాన్స్ వెస్టిండీజ్ క్రికెట్ బోర్డు అతనికి 12 మాసాల సస్పెన్షన్ 200 డాలర్ల జరిమానా విదించింది కింగ్ రిచర్డ్స్ గనుక యిండియా లో వుంటే యిలా జరిగేదంటారా

(11-5-89)

బాల భీముడు

ఒంటరిగా మారుతీ కారును నెట్టే రెండేళ్ల వయస్సుగల నిఖిల్ ఇది మీకు చాలా ఆశ్చర్యంగా వుంది కదూ ! హైదరాబాద్‌కు చెందిన ఈ బాలుని తలితండ్రులు ఓసారి తమ కారు బ్యాటరీ పనిచేయక ఆగిపోయి తోస్తుండగా తానూ తోస్తానని నానా గొడవ చేశాడట దాంతో తోయమని సరదాగా తలిదండ్రుల పర్మిషన్ తీసుకున్న ఈ నిఖిల్ రెండు ఫర్లాంగుల దూరం అతి సునాయాసంగా మారుతీ కారును తోసేశాడట అంతేగాక ఈ బాలుడు ఇంట్లో కిటికీ ఊచలు సైతం మైనంలా వంచిపారేస్తాడట !



ఓసారి తండ్రితో తలపడి తలతో ఒక టిచ్చేసరికి తల్లడిల్లిపోయాడు తండ్రి! ఈ బాల భీముడు బలంలోనేకాదు చదువులో కూడా ఫస్ట్‌క్లాసేనట ! !

- శాంతి

సాహితీ పజిల్

గెల్చుకోండి రు.200/-

గళ్ళ నుడి కట్టు - 11

ఆధారాలు

నిలువు

2 సహనంలో తల్లి అంతటిది
3 తన మాంసంతో డేగ ఆకలి తీర్చాడు
4 కాంభోజీ రాగంలో ఏడ్చిన ప్రబంధ నాయిక
6 ఇది ఉన్న భట్టును శ్రీనాధుడు ఓడించాడు
7 భాగవతంలో ఏనుగును పట్టింది
9 గుర్రం మీద కాలు ఎట్టేది
10 ముసలివాళ్ళకు అమ్మవారి పండుగ అంటే హేళన
13 నూనె తియ్యాలంటే ఇది ఆడాలి
14 ఇంద్రుడి రథసారథి
16 అది తరువాతవాడు భీష్ముడ్ని చంపాడు
17 దీన్ని మోముకు ముందు ఎట్టండి చాలా బాగుటుంది
18 రాత్రికి మరో మాట

అడ్డం

1 గొప్పదన
3 శ్రీశైలంలో ఇది చూస్తే పునర్జన్మ లేదు
5 భీముని భార్య రాక్షసి
8 సిరిపోవటం ఇది మ్రింగిన వెలగపండులా వుటుంది
10 ఒడ్డుకు మరో మాట
11 కోరికగల ఆడది పిశాచం కాదు
12 అంకు ఒక అక్షరం చేరిస్తే అది దుఃఖ కారణం
13 దీ ట్లో నీళ్ళు పోస్తారు
15 మీ వారఫలం చూచుకోవాలంటే ఇది తెలియాలి
17 తామరలున్న కొలను
19 ఇది కోసం పాలు త్రాగట దుర్మారం
20 ఎ హ లా టిదే కాని మరో మృగ

ఆదారాలున్నాయి నుడికట్టు గళ్ళు నింపండి' ఈ కూపన్ కత్తిరించి మీ చిరునామా రాసి పంపండి' ఆల్ కరెక్ట్ సొల్యూషన్ పంపినవారికి రు 200/- లు బహుమతి లభిస్తుంది- ఒకరికన్నా ఎక్కువమంది కరెక్టు ఆన్సర్‌లు పంపితే వారికి బహుమతి మొత్తం పంచడం జరుగుతుంది తుది నిర్ణయం సంపాదకునిదే' - సం

గడువు తేది 1-6-1989

■	1		2	■	3			■
4	■	■	5	6		■	■	7
	■	■	■		■	■	■	
8	9	■	■		■	■	10	
■	11			■	12			■
13		■	■	14	■	■	15	16
	■	■	■		■	■	■	
	■	■	17		18	■	■	
■	19			■	20			■

ఆంధ్రసచిత్రవారపత్రిక

పంపిన ...

పూర్తి చిరునామా

సాహితీ పజిల్

గళ్ళ నుడి.కట్టు -9

బహుమతులు

■	1 ఊ	■	2 ర	3 జ	ని	■	4 కా	■
5 ప	ర్వ	ము	■	ల	■	6 ఏ	క	ము
■	శి	■	7 భ	జ	న	■	ము	■
8 పం	■	9 మం	■	ము	■	10 ఆ	■	11 మా
12 కా	ళి	దా	సు	■	13 వ	రూ	థి	ని
య	■	రం	■	14 కా	■	ద్రి	■	ని
■	15 పా	■	16 కో	దం	డం	■	17 గు	■
18 అ	ణి	మ	■	బి	■	19 సాం	బు	డు
■	ని	■	20 మ	ని	కి	■	రు	■

వందలాది పాఠకులు అమిత ఉత్సాహంతో ఈ పోటీలో పాల్గొన్నారు వారందరికీ మా అభినందనలు" అయితే సరైన జవాబు పది మంది మాత్రం పంపగలిగారు' బహుమతి మొత్తం రు 200/- లను ఈ పదిమందికి సమానంగా పంచగా ఒక్కొక్కరికి రు 20/-లు చొప్పున వచ్చాయి త్వరలో ఈ బహుమతులు నగదు రూపంలో వారికి పంపే ఏర్పాట్లు జరుగుతున్నాయి' ఒకరు ఎన్ని కూపన్‌లైనా పంపవచ్చును కాని తెల్లకాగితం మీద వ్రాసిన కూపన్‌లు చెల్లవు పత్రికలో కూపన్‌నే నింపి పంపాలి - సం

సరైన జవాబులు పంపిన వారి పేర్లు


ఎ సీతారామమ్మ (సాపాడు) ఆర్ రమేష్‌బాబు (వట్టిచెరుకూరు) ఎస్ పి పార్వతీశం (సికింద్రాబాద్) ఎ వెంకటాచార్య (విజయవాడ) వై రుక్మిణి (భీమవరం) బి పద్మామోహన్ (గూటీ) ఎ వెంకటేశ్వరరావు (నందివెలుగు) కె లక్ష్మీనారాయణ (భీమవరం) ఎన్ నాగ భూషణం (వట్టిచెరుకూరు) ఆర్ విద్యాసాగర్ (గుంటూరు)

సరియైన జవాబులు

నిలువు	అడ్డం
1 ఊర్వశి	2 రజని
3 జలజము	5 పర్వము
4 కాకము	6 ఏకము
8 పంకాయ	7 భజన
9 మందారం	12 కాళిదాసు
10 ఆద్రి	13 వరూధిని
11 మానిని	16 కోదండం
14 కాదంబిని	18 అణిమ
15 పాణిని	19 సాంబుడు
17 గుబురు	20 మనికి

సినిమా సినిమా

-జి.వి.జి.



"సాహసమే నా ఊపిరి" లో కృష్ణ, కుయిలీ

పరభాషా చిత్రాలలో విజయశాంతి

"అశ్వత్థామ" ఆధారంగా అట్లూరి పూర్ణచంద్రరావు హిందీలో తాతినేని రామారావు దర్శకత్వంలో నిర్మించే చిత్రంలో విజయశాంతి సరసన వినోద్‌ఖన్నా నాయకుడు. ఇది ఈమెక్క రెండో హిందీ చిత్రం.

ఈమె తొలి మలయాళ చిత్రం షూటింగ్ జులై నుంచి సెప్టెంబర్ వరకు జరుగుతుంది. మమ్ముటి హీరో. ఐ. వి. శశి దర్శకుడు. రాజ్ కోటి సంగీత మిచ్చే మొదటి మలయాళ చిత్రం కూడా ఇదే.

"నా మొగుడు నాకే సొంతం"

'ప్రతి మగువ తన పెనిమిటి తనకే పరిమితం కావాలని; సొంతం కావాలని 'పొససివ్ నేచర్' ఉండడం సహజం. అది స్వార్థం కాదు, న్యాయం కూడాను. ఆల్ రౌండర్ మోహన్‌బాబు సరసన జయసుధ, వాణీ విశ్వనాథ్– ఒకరు ప్రేయసిగా మరొకరు భార్యగా నటించారు. సర రూమర్స్ ప్రచారం చేస్తే, దాని దుష్ప్రభావ తిరి వాళ్ళపైనే ఎలా పడుతుందో చెప్పే చిత్ర కథ. జూ విడుదల" అన్నారు కళాప్రపూర్ణ దా నారాయణరావు. ఈయన స్క్రీన్‌ప్లే, మ ప పాటలు, దర్శకత్వంలో మోహన్‌బాబు నిర్మించిన ప్రసన్న పిక్చర్స్ "నా మొగుడు నాకే సొంతం" చిత్రంలో కోట శ్రీనివాసరావు, గొల పూడి మారుతీరావు, సుధాకర్, చరణ్‌రాజ్, ర రమాప్రభ, జానకి, వరలక్ష్మి, ప్రశాంతి, శ్రీలక్ష్మి, బే దివ్య, ఒక విశిష్టమైన పాత్రలో దాసరి కె. వి. మహదేవన్ సంగీతం, వి. ఎస్. ఆర్. ఛాయ, వినయ్‌కుమార్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ధవ మల్లిక్ సహకార దర్శకత్వం, సూర్యకుమార్ శిల్పం విజయన్ సాహసాలు, ఆత్మారాం కూర్పు తెరవెను హంగులు.

వాణిశ్రీ, జయసుధలు నటిం "స్వాతి చినుకులు"

"మే 7 నుండి ఊటీ, హొగెనకల్‌లో జరిగిన ఔట్‌డోర్ వర్క్‌తో మొత్తం షూటింగ్ ముగిసింది. జూన్ రెండవవారంలో విడుదలకు ప్లాన్ చేస్తున్నాం," అన్నారు టి. ఎల్. కాంతారావు. ఈయన సమర్పణలో ఈయన కొడుకు ప్రతాప్ నిర్మించిన మయూరి పిక్చర్స్ "స్వాతి చినుకులు" చిత్రంలో వాణిశ్రీ, జయసుధ, శరత్‌బాబు, సురేష్, రమ్యకృష్ణ, గొల్లపూడి మారుతీరావు, వేలు, కె. కె. శర్మ, థమ్ ప్రభృత నటవర్గం. సత్యానంద్ మాటలు, ఇళయరాజా సంగీతం, రంగా ఛాయ, తోట శిల్పం, ప్రతాప్ బ్రదర్స్ నిర్వహణ, కోటగిరి గోపాలరావు కూర్పుతో శ్రీ చక్రవర్తి దర్శకుడు.